

శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు

భక్తిశ్రద్ధలతో బక్రీద్

జిల్లా అంతటా ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు



ఒంగోలులో నమాజ్ చేస్తున్న ముస్లింలు

ఒంగోలు (కల్చరల్), జూన్ 17 : బక్రీద్ పండుగను జిల్లావ్యాప్తంగా ముస్లింలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పలు పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లోని మసీదులు, ఈద్గాలలో నమాజ్‌లు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక దువ్వాలు చేశారు. జిల్లాకేంద్రమైన ఒంగోలులోని కొణిజేడు బస్టాండు ఈద్గా వద్ద నిర్వహించిన ప్రార్థనల్లో పెద్దసంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పవిత్రమైన పండుగ బక్రీద్ అన్నారు. అల్లా చూపిన మార్గంలో అందరూ జీవించాలన్నారు. నగరంలోని ఇస్లాంపేట, గంటాపాలెం, మంగమూరు రోడ్డు జంక్షన్, పెద్దమసీదుల్లో కూడా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అనంతరం ముస్లింలు పేదలకు వస్త్రాలు, నగదు దానం చేశారు. ఇక అనేక చోట్ల ఇళ్ల వద్ద పొట్టేళ్లను ఖుర్బానీ చేసి పేదలకు పంచారు.

సమూల మార్పులు!

నాయుడుపాలెం భేటీలో టీడీపీ ఎమ్మెల్యేలు, నేతల నిర్ణయం

కలెక్టర్, ఎస్పీలను మార్చాలని ఎక్కువ మంది అభిప్రాయం

రెవెన్యూ, పోలీసు యంత్రాంగంపై ప్రధాన చర్చ

అవసరమైతే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయం

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

జిల్లా పాలనాయంత్రాంగంలో సమూల మార్పులకు అనుగుణంగా అడుగులు వేయాలని అధికార టీడీపీ శాసనసభ్యులు, ముఖ్య నేతలు నిర్ణయించుకున్నారు. ఆమేరకు ఆదివారం రాత్రి టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో జరిగిన సమావేశంలో తీర్మానించుకున్నారు. ఈసందర్భంగా అనేక అంశాలపై సమాలోచనలు చేసినట్లు సమాచారం. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా జిల్లాకు వచ్చిన స్వామి అభినందన, సత్కార కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం సాయంత్రానికి నేతలంతా ఆయన స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంకు చేరుకున్నారు. సభకు ముందు, సభానంతరం వారంతా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉమ్మడి జిల్లాలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి మినహా మిగిలిన వారంతా పాల్గొన్నారు. వీరిమధ్య ప్రధానంగా పాలనా వ్యవహారాల్లో ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై చర్చ సాగింది. అనంతరం ఆయాశాఖల ముఖ్య అధికారులందరినీ మార్చడం మంచిదన్న అభిప్రాయానికి వారు వచ్చినట్లు తెలిసింది. కలెక్టరు, ఎస్పీల వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. పూర్తిస్థాయిలో కొత్త కలెక్టర్లు, ఎస్పీల నియామకంపైపే చంద్రబాబు మొగ్గు చూపుతున్నందున అదే సరైన నిర్ణయమన్న అభిప్రాయానికి జిల్లా నాయకులు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే చంద్రబాబును కలిసి జిల్లాకు సంబంధించిన బదిలీల వ్యవహారంపై కొన్ని సూచనలు చేయాలన్న అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేశారు.

ఆ జట్టును పక్కనపెట్టడమే బెస్ట్

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒకే సామాజికవర్గానికి చెందిన కొందరు అధికారులు జట్టుగా ఏర్పడి బాలినేని శ్రీనివాసరెడ్డికి తప్పుడు సూచనలు ఇస్తూ టీడీపీ అనుకూలురని లేక కమ్మ సామాజికవర్గీయులని కొందరు అధికారులను మానసికంగా క్షోభకు గురిచేశారు. ఆ బృందం విషయంలో రాజీపడకుండా ముందుకు పోవాలని టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. పాత పరిచయాలతో కొందరు ఎంపీ మాగుంట వద్దకు వెళ్లవచ్చని, అయినా సమస్యను మాగుంట విడమరిచి చెప్పి అలాంటి వారిని దూరంగా పెట్టాలని కొందరు సూచించినట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మరోసారి భేటీ అయి పరిస్థితిని సమీక్షించుకుని అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబును కలుద్దామన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ భేటీలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయ్‌కుమార్, ఏలూరి సాంబశివరావు, కొండయ్య, డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కందుల నారాయణరెడ్డితోపాటు నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఎరిక్షన్‌బాబు, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య, జిల్లా అధ్యక్షుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కిందిస్థాయి పోలీసు అధికారులపై కూడా చర్చ

కిందిస్థాయిలో పోలీసు అధికారుల వ్యవహారశైలిపై కూడా ఎమ్మెల్యేల సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. చివరిగా ఎమ్మెల్యేలు, ఓడిపోయిన అభ్యర్థుల అభిప్రాయాలకు అనుగుణంగా స్థానికంగా ఆయా నియోజకవర్గాల్లోని పోలీసు అధికారులు, సిబ్బంది బదిలీలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. దర్శి నియోజకవర్గంలో దొనకొండ ఎస్ఐతో పాటు తమ ప్రాంతాల్లోని కొందరు ఎస్సైలు, సీఐల ప్రవర్తన చర్చకు వచ్చినట్లు తెలిసింది. వేరే నియోజకవర్గాలకు మారే ఉద్దేశంతో వారంతా ప్రయత్నాలు చేస్తున్నారని, వీలైనంత మేరకు కొందరు పోలీసు, రెవెన్యూ అధికారుల విషయంలో ఒకరికొకరు చర్చించుకుని ముందుకు వెళ్లాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఒంగోలులో వైసీపీతో అంటకాగిన అధికారులు ఎర్రగొండపాలెం వచ్చేందుకు ప్రయత్నించవచ్చని, అలాంటి వారి విషయంలో కూడా రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు మాట్లాడుకుని ముందుకు పోవడం మంచిదన్న ఆలోచన చేసుకున్నట్లు సమాచారం. రెవెన్యూ అధికారుల విషయంపై చర్చ జరిగినప్పుడు కలెక్టర్‌తో పాటు కొందరు ముఖ్య జిల్లా అధికారుల మార్పు అవసరమని అభిప్రాయపడ్డారు. కిందిస్థాయిలో ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి వచ్చే రెవెన్యూ అధికారుల విషయంలోనూ పరస్పరం మాట్లాడుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచనకు వచ్చినట్లు తెలిసింది.



ఎంపీ మాగుంటతో ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, బీఎన్, ఇంటూరి, ఉగ్ర, కొండయ్య, జనార్దన్, కందుల, రియాజ్, ఎరిక్షన్

కలెక్టర్, ఎస్పీల బదిలీకే ఎక్కువ మంది మొగ్గు

ప్రధానంగా కలెక్టరు, ఎస్పీల విషయంలో విస్తృత చర్చ జరిగింది. వారిద్దరినీ మార్చాలన్న అభిప్రాయాన్ని ఎక్కువ మంది వ్యక్తంచేసినట్లు తెలిసింది. కలెక్టర్ జిల్లాకు వచ్చి రెండేళ్లు అయినందున ఎట్టిపరిస్థితుల్లో ఆయన బదిలీ జరుగుతుందని, ఎస్పీ విషయంలోనే మనం జాగ్రత్తలు తీసుకోవాలని ఒక ఎమ్మెల్యే ప్రతిపాదించారు. ఆవెంటనే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు, నాయకులు ఎస్పీ నుంచి మనకు ఎలాంటి సహకారం లభించలేదని, ఆయన్ను మార్చడమే మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎన్నికల సమయంలో ఎంపీ మాగుంట, నాడు ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత మంత్రి స్వామి చేసిన కొన్ని సూచనలకు ఆయన సానుకూలంగానే స్పందించినట్లు తెలిసింది. అయితే చివరికి వచ్చేసరికి వైసీపీ ఎంపీ అభ్యర్థి భాస్కర్‌రెడ్డి ఒత్తిడికి తలొగ్గారని కొందరు ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఆ సందర్భంగా ఆయా నియోజకవర్గాల వారీ చోటుచేసుకున్న కొన్ని సంఘటనలను వివరిస్తూ సమావేశంలో పాల్గొన్న ఎక్కువ మంది ఈ ఎస్పీ బదిలీ అవసరమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అది తెలిసేకాబోలు సోమవారం మధ్యాహ్నం నాయుడుపాలెం వెళ్లి మంత్రి స్వామితో ఎస్పీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా కలిసినప్పటికీ ఎక్కువ సమయం ఆయనతో గడిపి తాను కొనసాగాలన్న ఉద్దేశాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే మంత్రి తనకేమీ అభ్యంతరం లేదని రాష్ట్రస్థాయి నిర్ణయం, జిల్లాలో మిగిలిన ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని సున్నితంగా సమాధానమిచ్చినట్లు సమాచారం.

మరిచిపోను.. మరువలేను..

ప్రజలతోపాటు పార్టీ శ్రేణులనూ విస్మరించం

వైసీపీ బాధితులకు అండగా ఉంటాం

ఒత్తిళ్లకు లొంగేతత్వం నాదికాదు

'ఆంధ్రజ్యోతి'తో మంత్రి స్వామి



ఆంధ్రజ్యోతి, ఒంగోలు

'ఇచ్చిన హామీలను విస్మరించం. ప్రజల పట్ల విధేయతతో మెలుగుతాం. వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తాం. అదేసమయంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో బాధితులుగా మిగిలిన ప్రజలను, పార్టీశ్రేణులను, ఉద్యోగులను కాపాడుకుంటాం' అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. తూర్పునాయుడుపాలెంలోని స్వగృహంలో ఆయన సోమవారం 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ శాఖాపరమైన అంశాలు మినహా పాలనాపరమైన విషయాల్లో తాను కొత్తగా తెలుసుకోవాల్సింది ఏమీ లేదని చెప్పారు. దివ్యాంగులు, వృద్ధులతోపాటు, యావత్ ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను పార్టీ రహితంగా అందిస్తామని స్పష్టం చేశారు. ఈవిషయంలో రాజీ పడేది లేదని తేల్చి చెప్పారు. అదేసమయంలో వైసీపీ ప్రభుత్వ బాధితులకు అండగా నిలుస్తామన్నారు. కులాలు, స్థానిక రాజకీయాలు దృష్టిలో ఉంచుకుని చాలామందికి జగన్ ప్రభుత్వం అన్యాయం చేసిందని గుర్తుచేశారు. అధికారులు, ఉద్యోగుల్లో కొందరిని వేధించడంతోపాటు విధి నిర్వహణకు దూరంగా ఉంచి ఇబ్బందులకు గురిచేశారని చెప్పారు. అలాంటి వారిని ఆదుకోవడం మా ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ఈ విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా లొంగేది లేదన్నారు. జిల్లాలో వెలిగొండతోపాటు, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామన్నారు. తన నియోజకవర్గంలోని సంగమేశ్వర ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తామన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు సమస్యను పరిష్కరిస్తామన్నారు. ట్రిపుల్ ఐటీని సాధిస్తామని చెప్పారు. 'ఒంగోలు కేంద్రంగా ఉన్న ప్రకాశం జిల్లాలోకి ఇటు కందుకూరు, అటు అద్దంకి నియోజకవర్గాలను కలుపుతామని అధినేత చంద్రబాబు హామీ ఇచ్చిన మాట నిజం. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు కూడా ఆయన గతంలో హామీ ఇచ్చారు. ఎన్ని సమస్యలు ఉన్నా అధిగమించి జిల్లాల పునర్విభజన జరిగి తీరుతుంది' అని స్వామి అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వచ్చేనెల 1వ తేదీ నుంచి కొత్త పింఛన్లను పంపిణీ చేస్తామన్నారు. వలంటీర్లు రాజీనామాలు చేసి ఉంటే అక్కడ పెన్షన్లు పంపిణీ చేసేందుకు సచివాలయ ఉద్యోగులను నియమిస్తామని చెప్పారు. పదవులు వచ్చినా, రాకపోయినా నియోజకవర్గ ప్రజలకు, తనకు వెన్నుదన్నుగా నిలిచిన దామచర్ల కుటుంబాన్ని విస్మరించనని ఓ ప్రశ్నకు బదులుగా స్వామి చెప్పారు.

సబ్ సెంటర్‌కు రూ.1000!

ఆడిట్ పేరు చెప్పి అడ్డగోలు వసూలు

వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో కాంట్రాక్టు ఉద్యోగి నిర్వాకం

పట్టించుకోని ఉన్నతాధికారులు



ఒంగోలు (కలెక్టరేట్), జూన్ 17 : జిల్లా వైద్యారోగ్యశాఖకు అవినీతి జబ్బు చేసింది. ఇక్కడ పనిచేసే కొందరు సిబ్బంది అందివచ్చిన ప్రతి అవకాశాన్నీ ఆదాయవనరుగా మార్చుకుంటున్నారు. వసూళ్లపర్వం కొనసాగిస్తున్నారు. ఇప్పటికే అనేక ఆరోపణలు, విచారణలు ఎదుర్కొంటున్న ఆ శాఖలో తాజాగా ఆడిట్ పేరుతో సబ్‌సెంటర్‌ల సిబ్బంది నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. అసలు బాధ్యత చూసే ఉద్యోగి కాకుండా కాంట్రాక్టు ఉద్యోగి అన్నీ తానై ఈ వ్యవహారాన్ని సాగిస్తున్నాడు.

కాంట్రాక్టు ఉద్యోగి ఇష్టారాజ్యం

రికార్డులను సబ్ సెంటర్‌ల నుంచి తెచ్చి ఆడిట్ బృందానికి సమర్పించాల్సి ఉంటుంది. ఆ బాధ్యతను డీఎంహెచ్‌వో కార్యాలయం ఎస్టాబ్లిష్ సెక్షన్‌లోని ఒక ఉద్యోగి చూడాలి. కానీ అందుకు భిన్నంగా మరో విభాగంలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగికి అప్పగించారు. ఆయన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. జిల్లాలో 82 పీహెచ్‌సీలు, యూపీహెచ్‌ల పరిధిలో 638 సబ్ సెంటర్లు ఉన్నాయి. వాటికి సెంటర్‌ను బట్టి రేటు నిర్ణయించి వసూళ్లు ప్రారంభించాడు. ఒక్కో సబ్ సెంటర్ నుంచి కనీసం రూ.వెయ్యికి తగ్గకుండా తీసుకుంటున్నట్లు సమాచారం. తాము ఎలాంటి తప్పులు చేయకపోయినా ఆడిట్ బృందం ఏదో ఒక సాకు చూపి ఇబ్బందులు పెడుతుందన్న భయంతో సదరు ఉద్యోగి అడిగినంత మొత్తాన్ని సబ్‌సెంటర్ల సిబ్బంది ఇచ్చి వెళ్తున్నారు. కొందరు డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే ఆడిట్ బృందానికి భోజనాలు, ఇతరత్రా ఖర్చులుంటాయని చెప్పి సదరు ఉద్యోగి వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా జోక్యం చేసుకుని ఈ వ్యవహారానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.

ఒకేసారి మూడేళ్ల ఆడిట్

వైద్యారోగ్యశాఖలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సబ్ సెంటర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను మంజూరు చేస్తున్నాయి. ఆ సొమ్మును ఎలా ఖర్చుచేశారు? ఎందుకోసం చేశారు? తదితర అంశాలపై ఏటా ఆడిట్ జరుగుతుంది. ఏవైనా అక్రమాలు, లోటుపాట్లు జరిగినట్లు ఆడిట్ బృందం గుర్తిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు నిధులను రికవరీ చేయాల్సి ఉంది. అయితే కరోనా కారణంగా మూడేళ్లుగా ఆడిట్ నిర్వహించలేదు. 2021-22, 2022-2023, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ప్రస్తుతం ఒకేసారి వైద్యశాఖ కార్యాలయంలో ఆడిట్ జరుగుతోంది.

ఇంటర్ విద్యార్థులకు శుభవార్త

నాలుగేళ్ల తర్వాత మళ్లీ ఉచిత పుస్తకాలు

ప్రభుత్వ నిర్ణయం

వచ్చేనెల 15లోపు పంపిణీకి ఆదేశం

ఒంగోలు (విద్య), జూన్ 17 : ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల విద్యార్థులకు శుభవార్త. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న వారికి నాలుగేళ్ల తర్వాత మళ్లీ ఉచితంగా పాఠ్య, నోటు పుస్తకాలు, బ్యాగులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చేనెల 15లోపు పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 2013-14 విద్యా సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ చేపట్టింది. రాష్ట్ర విభజన అనంతరం 2014-15 నుంచి 2018-19 విద్యా సంవత్సరం వరకు టీడీపీ ప్రభుత్వం కూడా దీన్ని కొనసాగించింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తొలి ఏడాది మాత్రమే ఉచిత పుస్తకాలు ఇచ్చి అనంతరం నిలిపివేసింది. ఇటీవల విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు ఇవ్వని విషయం తెలుసుకొని విస్మయం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచే పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించారు.

జిల్లాలో ఆరువేల మందికి లబ్ధి

ప్రభుత్వ నిర్ణయంతో జిల్లాలో ఇంటర్ చదువుతున్న ఆరువేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. విద్యార్థులు పాఠ్యపుస్తకాలు, బ్యాగ్‌లు బయట కొనుగోలు చేయాలంటే సుమారు రెండు వేల వరకూ వెచ్చించాల్సి ఉంటుంది. ఈ ఏడాది నుంచి ఆభారం తగ్గనుంది. జిల్లాల వారీగా ఎవరికి ఎన్ని పుస్తకాలు కావాలో ఇండెంట్ పంపించాలని ఇంటర్ విద్య కార్యదర్శి బోర్డు ఆర్‌ఐవోలను ఆదేశించారు. దీంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఎన్ని పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అవసరమో వెంటనే ఇండెంట్ పంపించాలని ఆర్‌ఐవో విక్టర్ సైమన్ కళాశాలల హెచ్‌ఎంలను కోరారు. అదేవిధంగా జిల్లాలోని హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్‌లో ఎంత మంది చదువుతున్నారు, వారికి ఎన్నిపుస్తకాలు అవసరమో తెలియజేయాలని హైస్కూల్ హెచ్‌ఎంలను వాటిలో ఇంటర్ కోర్సులను మానిటర్ చేస్తున్న ఏపీ సుబ్బారావును ఆదేశించారు. వచ్చేనెల మొదటివారంలోపు ఈ పాఠ్య, నోటు పుస్తకాలు జిల్లాకు సరఫరా అయ్యే అవకాశం ఉంది.

పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే దామచర్ల

టీడీపీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్‌ల వద్ద అన్నదానం

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 17 : పేద ప్రజల ఆకలి తీర్చడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ అన్నారు. త్వరలోనే అన్న క్యాంటీన్‌లను పునఃప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు తీసుకున్న మొదటి రోజు ఐదు హామీల్లో ఒకటైన అన్న క్యాంటీన్‌ల ప్రారంభంపై సంతకం చేయగా, అందుకు హర్షం వ్యక్తం చేస్తూ టీడీపీ నగర నాయకుడు అబ్బూరి వెంకట్రావు, ఆయన స్నేహితుల ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలులోని నాలుగు అన్న క్యాంటీన్‌ల వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జనార్దన్, ఆయన సతీమణి నాగసత్యలత ప్రారంభించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ 2014లో టీడీపీ ప్రభుత్వ హయాంలో అన్న క్యాంటీన్‌లను ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించామన్నారు. వీటిద్వారా రాష్ట్రంలోని వేలాది మంది పేదలు రూ.5కే కడుపు నిండా భోజనం చేశారన్నారు. అయితే ఆతర్వాత ఒక్కచాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన సైకో జగన్‌రెడ్డి పేదల కడుపు కొట్టి అన్యాయంగా వాటిని తొలగించారని ధ్వజమెత్తారు. అయితే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబును ప్రజలు మరోసారి ముఖ్యమంత్రిని చేశారన్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని అన్న క్యాంటీన్‌లు పునఃప్రారంభమవుతాయని చెప్పారు. జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందించాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని కూటమిలోని పార్టీలు భావిస్తున్నాయన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు అబ్బూరి వెంకట్రావు మాట్లాడుతూ నగరంలోని నాలుగు అన్న క్యాంటీన్‌ల వద్ద సుమారు పదివేల మందికి ఉచితంగా బిర్యానీ భోజనం పెట్టినట్లు తెలిపారు. జనార్దన్ స్ఫూర్తితో, ఆయన సేవలో తామూ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దమ్మాలపాటి పాపారావు, ఏదుబాటి కొండయ్య నాయుడు, గోరంట్ల వెంకన్న, కాకర్ల వెంకట సుబ్బారావు, మార్నేని రాఘవ, కాట్రగడ్డ సుబ్బారావు నాయుడు, త్రివేణ్‌బాబు, వాయల మల్లికార్జున్‌తోపాటు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భారీగా హాజరైన ప్రజలు త్వరలో అన్న క్యాంటీన్‌ల పునఃప్రారంభంపై ఆనందం వ్యక్తం చేశారు.



అన్న క్యాంటీన్ వద్ద అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల, పక్కన వెంకట్రావు



రైతులను కలిసి అభినందనలు తెలుపుతున్న ఎంపీ మాగుంట

ఒంగోలు చేరిన అమరావతి రైతుల పాదయాత్ర

- శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 17 : రాజధాని అమరావతి రైతులు చేపట్టిన పాదయాత్ర సోమవారం ఒంగోలు చేరింది. రాజధాని అమరావతి గ్రామమైన వెంకటపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచి తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి మొక్కు తీర్చుకొనేందుకు కాలినడన బయలు దేరారు. ఒంగోలులోని విష్ణుప్రియక న్వెన్షన్ హాలులో విశ్రాంతి తీసుకుంటున్న రైతులను ఒంగోలు లోకసభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి కలిశారు ఈసందర్భంగా పాదయాత్ర చేపట్టిన రైతులకు మాగుంట శుభాకాంక్షలు తెలిపారు. ఈ యాత్రలో అమరావతి రైతులు ఆలపాటి బాలచంద్రరావు, చేరెడ్డి జనార్ధనరావు, ముప్పవరపు వెంకటేశ్వరరావు, వెల్లంకి కృష్ణమోహన్, తల్లం శేఖర్, జొన్నలగడ్డ భాస్కరరావు, పువ్వాడ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 17 : గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబరు 117ను రద్దు చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేసే విధంగా నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీటీఏ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు కోరారు. స్థానిక ఆ సంఘ కార్యాలయంలో సోమవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. 117 జీవో వల్ల పాఠశాల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారినందున ఆ జీవోను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డి. మాల్యాద్రి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ప్రతి మండలంలో బీటీఏ సభ్యత్వం ప్రారంభించి సంఘాన్ని బ లోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పూరి మాధవ, పి. సువర్ణబాబు, పి. జాలరామయ్య, వెలిగొండయ్య, కోటేశ్వరరావు, జి. రంగారావు, కృష్ణమూర్తి, కిషోర్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న శ్రీనివాసరావు

చంద్రబాబు పాలనలో అభివృద్ధి పరుగులు

మద్దిపాడు, జూన్ 17: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పథంలో పయనిస్తోందని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఆయన మద్దిపాడులోని తన బాల్యమిత్రుడు జొన్నపట్ల శ్రీనివాసరావు గృహానికి వచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల వంటివని, వైసీపీ నాయకుల అరాచకాలే టీడీపీ కూటమి గెలుపును సులువు చేశాయన్నారు. వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను భ్రష్టుపట్టించారని అన్నారు. అమరావతి రాజధాని పనులు శరవేగంగా పూర్తవుతాయని, అదేవిధంగా పోలవరం సైతం పూర్తిచేయటమే చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పనిచేస్తారన్నారు. కార్యక్రమంలో వెల్లంపల్లి సర్పంచ్ చిట్టిబోయిన అనిల్ యాదవ్, కడియాల రఘుబాబు, శుద్దపల్లి అనిల్, రెబ్బవరపు ప్రభాకర్, బాలచందర్, ఎండ్రపాటి ఆనందకుమార్, నూనె వెంకటేశ్వర్లు, వేల్పుల నాగరాజు, శుద్దపల్లి నరసింహారావు, కొణిజేటి గురుబాబు, సుభాని, శ్యామ్సన్, షేక్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



బీఎన్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నేతలు

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

● బీఎన్‌ను కలిసిన ఏపీటీఎఫ్ నేతలు

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 17 : విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ సంఘ నాయకులు ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఒంగోలులోని బీఎన్ కార్యాలయంలో కలిసిన వారు జీవో నెం. 117 రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఉన్నత పాఠశాలలో రెండు మధ్యమాల్లో బోధన కొనసాగించాలని, ప్రాథమిక పాఠశాలల విలీన ప్రక్రియ రద్దు చేయాలని కోరారు. ఏపీటీఎఫ్‌కు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం ఇప్పించవలసినదిగా వారు కోరారు. అలాగే తల్లికి వందనం కార్యక్రమాన్ని ప్రభుత్వపాఠశాలలోని విద్యార్థులకు మాత్రమే వర్తింపచేసే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు జనార్దనరెడ్డి, ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.



నిత్యావసర వస్తువులు అందజేస్తున్న దాతలు

దాతృత్వంతో మానవత్వం చాటుకోవాలి

ఒంగోలు(కల్చరల్), జూన్ 17:సమాజంలో ధనవంతులు తమ దాతృత్వంతో పేదలకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకోవాలని నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు అన్నారు. సోమవారం స్థానిక సంతపేట శివం శరణాలయంలో దొంత శ్రీనివాస్ వనజ దంపతుల కుమార్తె వైష్ణవి జన్మదినం సందర్భంగా వారు శరణాలయానికి బియ్యం, కందిపప్పు, నూనె, చింతపండు వంటి నిత్యావసర వస్తువులను అందజేశారు. అనంతరం పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను ఆట్టహాసాలకు దూరంగా అనాథల సేవలో నిర్వహించటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కబాడిపాలెంకు చెందిన కనమోలు శారద వైద్యఖర్చులకు శ్రీనివాస రావు రు.10 వేలు, ఏజే సొల్యూషన్ ప్రియ రూ.5 వేలు అందజేశారు. అదేవిధంగా వంటకాలనీకి చెందిన అంజమ్మ కుమార్తె మందులకు రూ.3 వేలు అందజేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానం జరిగింది. కార్యక్రమంలో శివం ఫౌండేషన్ అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి, కోసూరి శ్రీదేవి, మండవ సుబ్బారావు, చౌదరి, చిక్కాల కిరణ్‌కుమార్, వడ్డెంపూడి సుజాత, కొల్లా మధు, రాయపాటి జగదీష్, సురేష్ పాల్గొన్నారు.

హాస్టళ్లలో అడ్మిషన్లను పెంచాలి

మంత్రి డాక్టర్ స్వామి ఆదేశం

సాంఘిక సంక్షేమ, సచివాలయ, దివ్యాంగుల శాఖల అధికారులతో సమీక్ష



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఈ విద్యా సంవత్సరంలో సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెంపునకు చర్యలు తీసుకోవాలని ఆశాఖ అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ఆదేశించారు. వచ్చే నెల 1న సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ పింఛన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం ఆదివారం రాత్రి స్వగ్రామమైన నాయుడుపాలేనికి చేరుకుని తన నివాసంలో ఉన్న ఆయన్ను సోమవారం పలు శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయా శాఖల కార్యక్రమాలను అడిగి తెలుసుకున్న మంత్రి డాక్టర్ స్వామి.. తన శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష చేశారు. సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మానాయక్, ఒంగోలు, కొండపి ఏఎస్‌డబ్ల్యూవోలు లింగయ్య, దానయ్య, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల పర్యవేక్షణాధికారి ఉషారాణి, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడీ అర్చన, ఆ శాఖల అధికారులు పలువురు పాల్గొన్నారు. తొలుత జిల్లాలో పదో తరగతి లోపు 61, మరో 20 కాలేజీ హాస్టళ్లు సాంఘిక సంక్షేమశాఖలో ఉండగా గత ఏడాది సుమారు 5,700 మంది విద్యార్థులు ఉన్నట్లు డీడీ లక్ష్మానాయక్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయా హాస్టళ్లలో సౌకర్యాలు, ఇతర అంశాలను వివరించారు. వాటిపై మంత్రి డాక్టర్ స్వామి స్పందిస్తూ.. పేద విద్యార్థులకు విద్యను అందించే సంక్షేమ హాస్టళ్లలో ఎక్కువ మంది విద్యార్థులు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలు, కనీస సౌకర్యాల మెరుగు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అద్దె భవనాల్లో సమస్యలు అధికంగా ఉంటున్న దృష్ట్యా భవన యజమానులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సచివాలయ వ్యవస్థపై నోడల్ అధికారి ఉషారాణి మంత్రికి వివరించారు. వచ్చేనెల 1నుంచి పింఛన్ మొత్తాన్ని ప్రభుత్వం రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచుతున్నదని మంత్రి ఆ సందర్భంగా తెలిపారు. జూలై 1న బకాయిలు రూ.3వేలు కలిపి ఒక్కొక్కరికి రూ.7వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. సచివాలయ సిబ్బందికి బాధ్యతలు అప్పగించి, విధుల్లో ఉన్న వలంటీర్లను సమన్వయం చేసుకొని ఆ మొత్తాలను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇచ్చేలా ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. అలాగే దివ్యాంగుల శాఖ పరిధిలోని అంశాలను ఆ శాఖ ఏడీ అర్చనను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.



మంత్రి స్వామిని సత్కరిస్తున్న దివ్యాంగులు

మంత్రిని కలిసిన ఎస్పీ సుమిత్

మంత్రి డాక్టర్ స్వామిని ఆయన నివాసంలో సోమవారం ఉదయం ఎస్పీ గరుడ సుమిత్ సునీల్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ఎన్నికల అనంతర పరిస్థితులు, ఇతర అంశాలపై వారి మధ్య చర్చ సాగినట్లు తెలిసింది. తన దృష్టికి ఆయా ప్రాం తాల నుంచి వచ్చిన పలు అంశాలను ఎస్పీకి ఈ సందర్భంగా మంత్రి స్వామి చెప్పి తగు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.

మంత్రి రాకతో తూర్పునాయుడుపాలెంలో సందడే సందడి

టంగుటూరు : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తన స్వగ్రామం మండలంలోని తూర్పునాయుడుపాలెం రాకతో సందడి వాతావరణం నెలకొంది. మంత్రి ఆదివారం రాత్రే తూర్పునాయుడుపాలెం చేరుకున్నారు. సోమవారం అంతా ఆయన గ్రామంలోనే ఉండడంతో తూర్పునాయుడుపాలెంలో వచ్చిపోయే వాహనాలతో రద్దీ ఏర్పడింది. జిల్లా అధికారులు మొదలు ఒంగోలులోని వివిధ కార్యాలయాల అధికారులు, మండల అధికారులు మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకించి మంత్రిగా తన శాఖల పరిధిలోఉన్న గ్రామ సచివాలయ అధికారులు, వలంటీర్లు మంత్రిని కలసి సమస్యలు వివరించారు. తొలి నుంచి అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుస్తున్న మంత్రి రాజకీయాల్లోనూ అంబేడ్కర్ వారసత్వాన్ని కొనసాగించాలని దళిత ప్రజలు కోరుతున్నారు. తొలినాళ్లలో ఆయన కష్టపడి ఎంబీబీఎస్ పూర్తి చేశారు. వైద్యవృత్తిలోనూ రాణించారు. ఇప్పుడు మంత్రి బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.

పింఛన్ పెంపుపై దివ్యాంగుల హర్షం

స్వామిని కలిసి కృతజ్ఞతలు

సింగరాయకొండ : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగుల పింఛన్‌ను పెంచినందుకు వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీం ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులు టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో సాంఘిక సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం, సచివాలయ, గ్రామ వలంటీర్ల వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. దివ్యాంగులకు రూ.3వేల నుంచి రూ.6వేలకు, వందశాతం అంగవైకల్యం ఉన్న వారికి రూ.5వేలు నుంచి రూ.15వేలు పెంచడంపై మంత్రి డాక్టర్ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మంత్రి స్వామి

కొండపి, జూన్ 17 : రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్యలు సోమవారం రాత్రి మండలంలోని గుర్రప్పడియ గ్రామంలో గ్రామ టీడీపీ నాయకులు ఇచ్చిన ఆత్మీయ విందులో పాల్గొన్నారు. గ్రామ టీడీపీ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ మారెడ్డి సుబ్బారెడ్డి ఇంటి వద్ద జరిగిన ఆత్మీయ సమావేశం సందర్భంగా వారు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గత టీడీపీ హయాంలో నాయకుడు సుబ్బారెడ్డి గ్రామంలో అభివృద్ధి పనులు చేయగా, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నేతలు ఆ పనుల తాలూకు డబ్బులు మొత్తం వాడేసుకుని ఇబ్బంది పెట్టిన విషయాన్ని గ్రామస్థులు గుర్తుచేశారు. సుబ్బారెడ్డి ఆర్థికంగా ఇబ్బందులు పడినా గత ఐదేళ్ల పార్టీకోసం కష్టించి పనిచేశారని తెలిపారు. దీనికి మంత్రి స్వామి, సత్య మాట్లాడుతూ ఈ విషయం తమకు తెలుసునని, వైసీపీ నాయకుల నుంచి వడ్డీతో సహా డబ్బులు చట్టబద్ధంగా రాబడతామని వారు హామీనిచ్చారు. గ్రామంలో పెండింగ్ సమస్యలను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారెడ్డి అబ్బిరెడ్డి పాల్గొన్నారు.

బక్రీద్ ప్రార్థనల్లో ఎమ్మెల్యే బీఎన్



ఎమ్మెల్యే బీఎన్ నివాసంలో శుభాకాంక్షలు తెలుపుతున్న సంతనూతలపాడు ముస్లిం సోదరులు

సంతనూతలపాడు, జూన్ 17: ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ సోమవారం బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని పీర్లమాన్యంలో ముస్లింలు ఏర్పాటుచేసిన బక్రీద్ వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేశారు. తొలుత ఎమ్మెల్యేకు పీర్లమాన్యం ముస్లింనాయకులు పూలతో ఘనస్వాగతం పలికారు. ముస్లింసోదరులు నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీర్లమాన్యం అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కందుకూరిబాబు, టీడీపీ, జనసేన నాయకులు వివరం గోవిందు, వాసేపల్లి వెంకటేశ్వరరెడ్డి, కాలేషా, అమానుల్లా, మన్సూర్, పి.శ్రీనివాసరావు, కే.వాసు, శ్రీను, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. సంతనూతలపాడుకు చెందిన పలువురు ముస్లింనాయకులు ఒంగోలులోని ఎమ్మెల్యే బీఎన్ నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. సంతనూతలపాడులో మైనంపాడు డొంకవద్ద నున్న ఈద్గా ప్రాంగణంలో ముస్లింసోదరులు ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: సోమవారం మండల పరిధిలోని ఉప్పుగుండూరు, మద్దిరాలపాడు, అమ్మనబ్రోలు, బి.నిడమానూరు, నాగులుప్పలపాడుతో పాటు వివిధ గ్రామాలలోని మసీదులు, ఈద్గాలు ముస్తాబయ్యాయి. ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.ఈద్గాల వద్ద సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మద్దిపాడులో..

మద్దిపాడు మండలంలో సోమవారం బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇమాంలు బక్రీద్ పర్వదినం విశిష్టతను వివరించారు. అదేవిధంగా ఇనమనమెళ్లూరు, రాచవారిపాలెం, వెల్లంపల్లి గ్రామాల్లో సైతం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నేతల పోరాటాలు ఆదర్శనీయం

మద్దిపాడు, జూన్ 17: ఎద్దు సుబ్బారావు, నల్లూరి అంజయ్యల పోరాటాలు కమ్యూనిస్టులకు ఆదర్శనీయమని సీపీఐ రాష్ట్ర నాయకులు ఆర్.వెంకయ్య అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక అంజయ్యనగర్‌లో ఎద్దు సుబ్బారావు, నల్లూరి అంజయ్యల వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి అంజయ్య నగర్ కమ్యూనిస్టు పార్టీకి ఎంతో అండగా నిలిచిందన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కమ్యూనిస్టులు ఎంతగానో పోరాడారని అందులో ఎద్దు సుబ్బారావు, నల్లూరి అంజయ్యల పాత్ర గణనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జుల ఈశ్వరయ్య, చిడిపోటు వెంకటేశ్వర్లు, కైలా అనంతలక్ష్మి, మద్దులూరు అంజయ్య, నల్లూరి మధుసూదన్ రావు, పావులూరి అంజయ్య, ఎద్దు అజయ్‌కుమార్, నెరజర్ల శ్రీనివాస రావు, అంగలకుర్తి వెంకట రావు, తొట్టెంపూడి వెంకట శేషయ్య, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి స్వామి , సత్యను కలిసిన ఎస్ఎన్‌పాడు నేతలు

సంతనూతలపాడు, జూన్ 17: టంగుటూరు మండలం నాయుడుపాలెంలో సాంఘికసంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని, ఒంగోలు లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యను సోమవారం టీడీపీ మండల అధ్యక్షుడు మద్దినేనిహరిబాబు, రాష్ట్ర పార్టీ సెక్రటరి అడకాస్వాములు, నాయకులు ఆర్.సురేష్ కలిశారు. పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

బ్రెయిన్ ట్యూమర్ చిన్నారికి ఆర్థిక సహాయం

ఒంగోలు(కల్చరల్), జూన్ 17: బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి వైద్య చికిత్స కోసం సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ సోమవారం రూ.66 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానిక కర్నూల్ రోడ్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా పెద్దమట్లపూడి గ్రామానికి చెందిన ఎన్‌వీ బాలకృష్ణ కుమార్తె జాహ్నవి బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో పోరాడుతున్నదని ఆమె వైద్య ఖర్చుల కోసం ఇప్పటికే తండ్రి లక్షల రూపాయలు ఖర్చు చేశాడన్నారు. ఈ పరిస్థితులలో తమ ట్రస్ట్‌ను ఆశ్రయించగా ప్రవాస భారతీయులు శ్రీకాంత్ చౌదరి, మండవ గీత, మిత్రులు కలిసి రూ.66 వేలు సమకూర్చారని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షహనాజ్, సెక్రటరీ సర్దార్ బాష, కోసూరి శ్రీదేవి, జనసేవ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ అదుపుతప్పి యువకుడికి గాయాలు

మద్దిపాడు, జూన్ 17:గుండ్లాపల్లి పరిశ్రమల కేంద్రం వద్ద సోమవారం మోటార్ సైకిల్ అదుపుతప్పిన ఘటనలో యువకునికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు బి.నిడమానూరు నుంచి గ్రోత్ సెంటర్‌కు వెళ్తుండగా ఎదురుగా మరో మోటార్ సైకిల్ అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ సంఘటనలో అద్దంకికి చెందిన ఆర్.మల్లిఖార్జున్ రెడ్డికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మేదరమెట్ల తరలించారు.

హోటల్ వెనుక గుర్తు తెలియని వ్యక్తి మృతి

మద్దిపాడు, జూన్ 17:గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన సోమవారం రాత్రి ఆరాధ్య హోటల్ వెనకవైపు చోటుచేసుకుంది. మద్దిపాడు ఎస్సై కథనం మేరకు సుమారు 55 సంవత్సరాలు వయసు కలిగి గళ్ల లుంగీ ధరించిన వ్యక్తి పక్కన క్రిమిసంహారక మందు బాటిల్ ఉంది. ఆయన మధ్య వేలు ఉంగరానికి పీఎస్ఆర్ అని ఉంది. ఆత్మహత్య లేక హత్యా అని పోలీసులు విచారణ చేస్తున్నారు. మద్దిపాడు ఎస్సై వెలగా మహేష్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తి

ఎయిడెడ్ టీచర్లను సర్దుబాటు చేయాలి

ఒంగోలు(విద్య), జూన్ 17 : జిల్లాలో పిల్లలు లేని 30 ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 104 మంది టీచర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లోకి సర్దుబాటు చేయాలని ఏపీ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే వెంకట్రావు, సీహెచ్ ప్రభాకర్‌రెడ్డి సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ఈ పాఠశాలలు, టీచర్ల వివరాలను పాఠశాల డైరెక్టర్ కార్యాలయానికి పంపి వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరారు.





ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు (ఇన్‌సెట్లో) చంద్రప్రభ వాహనంపై విహరిస్తున్న లక్ష్మీనరసింహుడు

శాస్త్రోక్తంగా ధ్వజారోహణ

● చంద్రప్రభ వాహనంపై లక్ష్మీనరసింహుడు

సింగరాయకొండ, జూన్ 17 : దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం రాత్రి ఆగమశాస్త్రం ప్రకారం అర్చకులు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయంలో తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నుంచి పుట్టమట్టిని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చి యాగశాలలో ఉంచిన ప్రత్యేకమైన 12 పాత్రలలో నింపారు. వాటిలో నవధాన్యాలు పోసి పూజలు నిర్వహించారు. సోమవారం ఆలయంలోని మూలవిరాట్ వరాహ లక్ష్మీనరసింహస్వామికి, అమ్మవార్లు శ్రీదేవి, భూదేవి, యోగనంద లక్ష్మీనరసింహస్వామి, స్వయంభు వరాహ లక్ష్మీనరసింహస్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సకలదేవతలకు బ్రహ్మోత్సవాలకు గరుత్మంతుడి ద్వారా ఆహ్వానం పలికేందుకు స్వామి ఎదురుగా ఉన్న ధ్వజస్తంభంపై గరుడపటాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వామివారికి నివేదించిన గరుడ ప్రసాదాన్ని సంతానంలేని మహిళలు స్వీకరించి 9రోజులపాటు నియమనిష్టలతో ఉండి మరలా ధ్వజావరోహణ రోజు తీసుకుంటే సంతానప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీంతో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని గరుడ ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం స్వామిని మోతకాపులు గ్రామోత్సవానికి తీసుకెళ్లారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రికి ప్రత్యేకంగా అలంకృతుడైన లక్ష్మీనరసింహుడు చంద్రప్రభ వాహనంపై విహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ పార్తి మాధవరావు, ఈవో పి. కృష్ణవేణి, ప్రధాన అర్చకుడు ఉదయగిరి వెంకటశేషాలక్ష్మీనరసింహాచార్యులు, యాజ్ఞికం ఉదయగిరివెంకట సుదర్శనాచార్యులు, ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం స్వామివారు సూర్యప్రభవాహనం, రాత్రికి హంసవాహనంపై విహరించనున్నారు.



పుస్తకాలను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల వితరణ

ఒంగోలు(కల్చరల్), జూన్ 17:శ్రీ అభయసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు వంటి సామగ్రి పంపిణీ జరిగింది. ఫౌండేషన్ 26వ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమం చేపట్టినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాలి మాధవరావు తెలిపారు. ఎస్‌కెఆర్ బధిరుల ఆశ్రమ పాఠశాలలో చేపట్టిన ఈ కార్యక్రమానికి మెప్మా అధికారి ఆలూరి చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొనగా టెలికం అధికారి సీతాపతిరావు, ఆర్టీసీ అధికారి పరాంకుశం శ్రీనివాస మూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు రెడ్డిలు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం అవుతున్న సమయంలో బధిర విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేయటం అభినందనీయమని అన్నారు. ముందుగా నిర్వాహకులు మద్దాలి మాధవరావు తనయుడు పవన్ కుమార్‌కు వారు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ మాధవరావు మాట్లాడుతూ త్వరలో తమ సంస్థ ఖర్చుతో విద్యార్థులకు బస్సు పాసులు ఇప్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.సుబ్బారెడ్డి, లక్ష్మణబాబు, పద్మావతి, సుశీల, పావని, బాలగంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కోటి లేఖల ఉద్యమానికి సంఘీభావం

నాగులుప్పలపాడు, జూన్ 17 : కేంద్ర ప్రభుత్వం ప్రతి రైలులో ఐదు జనరల్ బోగీలు ఏర్పాటు చేయాలని చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమానికి మద్దతుగా ఉప్పుగుండూరు రోజ్ స్టడీ సర్కిల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి తమ సంఘీభావం తెలియజేశారు. ఈ ఉద్యమానికి మద్దతుగా సోమవారం ఉప్పుగుండూరులో సామాజిక సేవాకార్యకర్త తెలగతోటి శామ్యూల్ విద్యార్థులతో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ప్రజలందరూ కోటి లేఖల ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.



నివాళులు అర్పిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి

కమలాకరరెడ్డికి ఘననివాళి

చీమకుర్తి,జూన్17: సినీనటుడు బూచేపల్లి కమలాకరరెడ్డి జయంతిని పురస్కరించుకొని సోమవారం చీమకుర్తి పట్టణంలో ఘననివాళులు అర్పించారు.పట్టణ శివారులోని కమలాకరరెడ్డి ఘాట్ వద్ద జరిగిన కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి కుటుంబసభ్యులు, అభిమానులుతో కలిసి పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు.

తాగునీటికి అవస్థలు

మద్దిపాడు, జూన్ 17: పైపులైను దెబ్బతిన్నా పట్టించుకోకపోవడంతో మద్దిపాడు, ఏడుగుండ్లపాడు గ్రామాల్లో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో గత పదిరోజులుగా మంచినీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయితీ పాలకులు ట్యాంకర్లతో అరకొరా నీరు సరఫరా చేస్తున్నా చాలక చాలా కుటుంబాబు ట్యాంకర్ నీటిని రూ.600 నుంచి 700 వెచ్చించి కొనుగోలు చేయాల్సివస్తుంది. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి నూతన పైపులైన్లు వేసి మంచినీటి అవస్థలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

నత్తనడకన శింగరకొండ ఆలయ పునర్నిర్మాణ పనులు

- ఈ ఏడాదికి పూర్తవుతాయని అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రకటన


శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న పనులు

అద్దంకి, జూన్ 17 : శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పునఃనిర్మాణ ప నులు నత్తనడకన సాగుతున్నాయి. 2022 సం వత్సరం జూన్ 4లో శంకు స్థాపన జరగగా ఏ డాది క్రితం పనులు ప్రారంభిం చారు. సుమారు 7 కోట్ల రూపాయల అంచనాతో దేవా లయం పునఃనిర్మాణ పనులు జరుగుతున్నాయి. తిరు మల తిరుపతి దేవస్థానం నుంచి 2కోట్ల రూపాయలు, మరో 2కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయి. దాతల నుంచి మరో 2 కోట్ల రూపా యలు సేకరిస్తున్నారు. మరో కోటి రూపాయలను టీ టీడీ నుంచి మంజూరుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయి.

శంకుస్థాపన సమయంలో ఏడాది కాలం లో ప నులు పూర్తవుతాయని ప్రజాప్రతినిధు లు, అధికారు లు చెప్పినా పనులు ప్రారంభించడానికే ఏడాది సమ యం పట్టింది. ప్రసన్నాంజనేయస్వామి స్వయంభూ కావడంతో విగ్రహం అలానే ఉంచి దేవాలయం పునః నిర్మాణ పనులు చేస్తున్నారు. బాలాలయంలో ప్రత్యే కంగా విగ్రహం ప్రతిష్ఠించి భక్తుల దర్శనం, నిత్య పూ జలు జరుగుతున్నాయి. ఏడాది క్రితం పనులు ప్రారం భించినప్పటికీ వేగవంతం కాకపోవడంతో మరింత ఆలస్యం అవుతున్నాయి. దీనికి తోడు బిల్లుల చె ల్లింపులో కూడా జాప్యం చోటుచేసుకోవడంతో పనులు ఎక్కడివి అక్కడే అన్నట్లు కదలడం లేదు. ఈ నేప థ్యంలో కొద్దిరోజుల పాటు పనులు కూడా కొంత మేర నిలిపి వేసి మరలా వారం రోజుల నుంచి ప్రారంభించి నట్లు తెలుస్తుంది. గత ఏప్రిల్ నాటికి దేవాలయం పనులు పూర్తి చేయించాలని అధికారులు హడావుడి చేసినప్పటికీ మరింత ఆలస్యం అయ్యే పరిస్థితులు కని పిస్తున్నాయి. మరో మూడు, నాలుగు నెలల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. పనులు ఆలస్యం కావడం పట్ల భక్తులు ఒకింత నిరుత్సాహానికి గురవు తున్నారు.

ఇకనైనా గాడిలో పడేనా..?

శింగరకొండ దేవస్థానంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గత రెండు సంవత్సరాలుగా కొంత మంది సిబ్బంది వ్యవహార తీరు పై తీవ్ర విమర్శలు వస్తు న్నాయి. దేవాలయం బాధ్యతలు గాలికి వదిలి వైసీపీ నేతల సేవలో తరించడం, తామే వైసీపీ నాయకుల వలే వ్యవహరించడం కూడా విమర్శలకు తావిస్తుంది. అదే సమయంలో కొంతమంది సిబ్బంది తమ విధులు మరిచి ఇతర సిబ్బంది, పూజారులపై పెత్తనం చెలా యించే విధంగా వ్యవహరించడం కూడా విమర్శలకు తావిస్తుంది. భక్తులతో వ్యవహరించే తీరు పై కూడా పలు సార్లు పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఇటీవల ఓ పూజారి పట్ల సదరు ఓవరాక్షన్ సిబ్బంది ఒకరు వ్యవహరించిన తీరు కూడా పలు విమర్శలకు తావిస్తుంది. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి రా వడంతో గతంలో ఓవరాక్షన్ చేసిన సిబ్బంది వ్యవహారంపై పలువురు టీడీపీ నేతలు ఇటీవ ల మంత్రి రవికుమార్ దృష్టి కి కూడా తీసుకు పోయినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం పునఃనిర్మాణ పనులు వేగవంతం చేయటం, ఓవరాక్షన్ సిబ్బందిని గాడిలో పె ట్టేలా రవికుమార్ ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

మంత్రి గొట్టిపాటికి ఘనస్వాగతం

అధిక సంఖ్యలో తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి

పంగులూరు, జూన్ 17 : విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మంత్రి పదవిని చేపట్టి తొలిసారిగా ముప్పవ రంలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకు న్న గొట్టిపాటిని కలిసేందుకు పంగులూరు, కొరి శపాడు మండలాలకు చెందిన టీడీపీ నాయ కులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొం ది. వారంతా మంత్రికి పూలమాలలు వేసి బొకేలు అందచేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. తనను కలసి అభినందించిన నేతలతో పాటు కార్యకర్తలను పేరు పేరునా పలకరించిన రవికుమార్ తన గెలుపునకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పలువురు మహిళలు, యువకులు గొట్టిపాటితో సెల్ఫీ దిగేందుకు పోటీ పడ్డారు. కొందరు నేత లు, కార్యకర్తలు తమ సమస్యలు వివరించారు. కార్యక్రమంలో పంగులూరు, కొరిశపాడు మం డల పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్, జయంత్ బాబు, నాయకులు కేవీ సుబ్బారావు, బాలిన రామసుబ్బారావు, కుక్కపల్లి ఏడుకొండలు, చిం తల సహదేవుడు, గుర్రం ఆదిశేఖర్, చెన్నుపాటి హరిబాబు, కారసాల బాబు, శింగమనేని వా సు, మేదరమెట్ల శ్రీనివాసరావు, బొరెడ్డి ఓబుల్ రెడ్డి, అల్లంనేని స్వామి, పెంట్యాల రామలింగ స్వామి, నార్నె సుబ్బారావు, గరిమిడి జగన్మోహ న్, వీరాంజనేయులు, బొప్పూడి నాగేశ్వరరావు, వరపర్ల సుబ్బారావు, ఉన్నం రవి, రాధాకృష్ణ, తాటి సుబ్బారావు, శింగరకొండ, జె.కె.సి., కో మటి ప్రసాద్, నాగిరెడ్డి, ఆదిరెడ్డి. జక్రయ్య, అ మృతపూడి ఏసోబు, మేడ సుబ్బారావు, గొట్టి పాటి కాజా, గురుబాబు పాల్గొన్నారు.

చినపోలిరెడ్డి ఎత్తిపోతలను సత్వరమే పూర్తి చేయాలి

మంత్రికి రైతు సంఘాల వినతి

కొరిశపాడు మండలంలో అసంపూర్తిగా ఉన్న ఎర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథ కాన్ని సత్వరమే పూర్తి చేసి సాగు, తాగు నీటి అవసరాలను తీర్చాలని పలు రైతు సంఘాల ప్రతినిధులు మంత్రి గొట్టిపాటికి విజ్ఞప్తి చేశా రు. సోమవారం రైతు సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి వినతిపత్రం అందచేశారు. 2008లో పునాది పడ్డ ఈ ఎత్తిపోతల నేటికీ అ సంపూర్తిగా ఉందని తెలిపారు. ఇది పూర్త యితే మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో 20వేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. ఇప్పటికే ఈ పథకంపై 70 శాతం నిధులు వె చ్చించారని, నేటికీ పూర్తికాలేదన్నారు. దీనిపై మంత్రి గొట్టిపాటి స్పందిస్తూ కొరిశపాడు మండలంలో తొలి ప్రాధాన్యతగా గుర్తించి ఎత్తి పోతలను పూర్తి చేయడం జరుగుతుందని రైతు సంఘ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో కొరిశపాడు మండల రైతు సమ న్వయ కమిటీ అధ్యక్షులు నాతాని హనుమంత రావు, రైతు సంఘ నాయకులు మోంద్రు ఆంజ నేయులు, సుబ్బారావు, రవి, సుధాకర్, కోటేశ్వర రావు పాల్గొన్నారు.

మంత్రి స్వామికి అభినందనలు

ఒంగోలు (కలెక్టరేట్), జూన్ 17 : రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయాల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారి స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెం చేరుకొన్న డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామిని ఏపీయూడబ్ల్యూజే నాయకులు సోమవారం కలిసి అభినందించారు. ఆయన్ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.


మంత్రి స్వామిని శాలువతో సత్కరిస్తున్న ఐవీ సుబ్బారావు, ఇతర జర్నలిస్టులు


తీరంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు (ఇన్‌సెట్‌లో) కార్తీక్ (ఫైల్)

పాండురంగాపురంలో విద్యార్థి మృతదేహం

వాడరేవు(చీరాలటౌన్), జూన్ 17 : బాపట్ల సమీపంలోని పాండురంగాపురం స ముద్ర తీరంలో సోమవారం మధ్యాహ్నానికి క్రోసూరి కార్తీక్ (20) మృతదేహం ఒడ్డుకు చేరింది. వివరాల్లోకి వెళితే.. నూజివీడుకు చెందిన క్రోసూరి కార్తీక్ బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. దీంతో మరో పది మంది మిత్రులతో కలిసి గత ఆది వారం వాడరేవు సముద్ర తీరంలో మునిగేందుకు వచ్చాడు. కొద్ది నిముషాల్లోనే అలల తాకిడికి కార్తీక్, మిత్రుడు కేదారేశ్వరరావు గల్లంతయ్యారు. అదృష్టవశాత్తు కేదార్ ఒడ్డుకు చేరగా కార్తీక్ మాత్రం గల్లంతయ్యాడు. ఈక్రమంలో కేసు నమోదుచేసిన ఈపూరుపాలెం ఎస్‌ఐ శివకుమార్ సిబ్బంది, మెరైన్ పోలీసుల సహకారంతో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే అలల తాకిడికి పాండురంగాపురం లోతట్టు సముద్రం కావడంతో మృతదేహం సోమవారం మధ్యాహ్నానికి ఒడ్డుకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు చీరాల ఏరియా వైద్యశాలలో పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆదివారం ఉదయం చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న కేదార్ ఆరోగ్యం నిలకడగా ఉండడంతో డిశ్చార్జ్ అయ్యాడు.

పర్యాటకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

ఈపూరుపాలెం ఎస్‌ఐ శివకుమార్

సముద్ర తీరంలో స్నానాలకు వచ్చే యువత, పర్యాటకులు జాగ్రత్తలు పటించా లని, లేకుంటే చర్యలు తప్పవని ఈపూరుపాలెం ఎస్‌ఐ శివకుమార్ హెచ్చరించారు. గడిచిన వారంలో సముద్ర తీరంలో ముగ్గురు యువకులు కెరటాల తాకిడికి ప్రా ణాలు విడిచారు. దీంతో సోమవారం సముద్ర తీరంలో సిబ్బందితో గస్తీ నిర్వహిం చారు. సిబ్బందికి ప్రమాదాల నియంత్రణపై చేపట్టవలసిన జాగ్రత్తలు సూచించారు. పర్యాటకులతో సమస్యలను వివరించారు. విలాసాలకు పోయి ప్రాణాలు చేజార్చుకో వద్దని వివరించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి


మాట్లాడుతున్న మార్పు సంస్థ నిర్వాహకుడు గ్రెగోరి

చీరాల, జూన్ 17 : విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని మార్పు సంస్థ నిర్వాహకుడు మార్పు గ్రెగోరి అన్నారు. మండల పరిధిలోని వాడరేవు పంచా యతీ సునామీ కాలనీలో సుమారు 100 మంది విద్యార్థులకు మార్పు సంస్థ ద్వారా సోమవారం నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రెగోరి మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఆవశ్యకత, పరిసరాలు. పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు సంబం ధించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సంస్థ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్ర మాలు వివరించారు. కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ లాజర్, రిటైర్డ్ ప్రిన్సిపల్ మార్పు విన్సెంట్‌పాల్, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు చేగూడి సురేష్, భాస్కర్, ప్రకాష్, జోషి, పి.నాగేశ్వరరావు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాపు, బలిజ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుడిగా పార్థసారథి



చినగంజాం, జూన్ 17 : మండలంలోని సోపిరాల గ్రామా నికి చెందిన పర్వతరెడ్డి పార్థసారథి కాపు, బలిజ సంక్షేమ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. పాలకొ ల్లులో జరిగిన సంఘ ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానం ద్వారా పార్థసారిథిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. బాపట్ల జిల్లా అధ్య క్షుడు తరణి గోపాలకృష్ణ పార్థసారిథికి సోమవారం నియా మకపత్రాన్ని అందజేశారు. సంఘం సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాపు, బలిజ సంక్షే మానికి తన శక్తి వంచన మేరకు కృషి చేస్తానని తెలిపారు. కాపు, బలిజ సంక్షేమ సేవ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితులైన పార్థసారథికి టీడీపీ నాయకులు చెరుకూరి రాఘవయ్య, రాయని ఆత్మారావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాస రావు, బెల్లంకొండ రమేష్‌బాబు, పల్లపోలు శ్రీనివాసరావు, బడుగు సామ్యేలు, గుండ్రెడ్డి నరసింహారావు, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

హోదా ఇచ్చారు.. అభివృద్ధి మరిచారు..!

- పేరుకే నగర పంచాయతీగా దర్శి
- నాలుగేళ్లుగా మంజూరుకాని పోస్టులు
- డిప్యుటేషన్లతో అరకొరగా విధులు
- ముందుకు సాగని పనులు



దర్శి నగర పంచాయతీ కార్యాలయం

దర్శి, జూన్ 17: దర్శి నగర పంచాయతీ ఏర్పాటై నాలుగేళ్లు దాటినప్పటికీ పోస్టులు మంజూరుకాలేదు. హో దా ఇచ్చారే కానీ గత వైసీపీ పాలకులు అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. దీంతో అప్పటినుంచి డిప్యుటేషన్లపై వచ్చి న అధికారులు అరకొరగా విధులు నిర్వహిస్తున్నారు. నగ ర పంచాయతీ ఏర్పాటై నాలుగు సంవత్సరాల ఆరు నెలల గడుస్తున్నా ప్రధానమైన కమిషనర్ పోస్టు, డీఈ, ఏఈలు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, టౌన్ ప్లా నింగ్ ఆఫీసర్ పోస్టులు కూడా మంజూరు కాలేదు. వీరం తా ఇతర ప్రాంతాల నుంచి డిప్యుటేషన్లపై విధులు నిర్వ హిస్తున్నారు. అందులో కొంతమంది వారం రోజులు అక్క డ, వారం రోజులు ఇక్కడ విధులు నిర్వహి స్తున్నారు. కొత్త పోస్టులు మంజూరు కాకపోవటం, సిబ్బం ది ని యామకం జరగకపోవటంతో పాలన కుంటుపడు తుం ది. అభివృద్ధి పనుల అమల్లో జాప్యం జరుగుతుంది. దీం తో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ పాలకుల నిర్లక్ష్యంతో నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ అ యినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు విమర్శిస్తున్నారు.

పన్నుల పోటు తప్ప ఉపయోగం లేదు..

దర్శి నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ అయినందున ప్ర జలకు పన్నుపోటు తప్పా ఎలాంటి ప్రయోజనం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గతంలో మేజర్ పంచాయతీగా ఉన్న సమయం కంటే ప్రస్తుతం 15శాతం అధనంగా ఇంటి పన్నులు వసూళ్లు చేస్తున్నారు. గృహాల నిర్మాణం, వ్యాపార సంస్థల నిర్మాణాలకు గ తంలో కంటే అదనంగా టాక్స్ చెల్లించాల్సి వస్తుంది. ఏడా దిలోపు చెల్లించకుంటే రెండు రూపాయల వడ్డీతో పన్నులు వ సూళ్లు చేస్తున్నారు. దర్శి పట్ట ణంలో ఎలాంటి అభివృద్ధి జరగక పోగా పన్నుల భారం మిగిలింద ని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం రాకతో ఆశలు..

టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో దర్శి నగర పంచాయతీకి మంచి రోజులు వస్తాయని భావిస్తున్నారు. దర్శిలో టీడీపీకి చెందిన పాలకవర్గం అధి కారంలో ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా వైసీపీ అ ధికారంలో ఉండటంతో పాలకవర్గానికి సహకరించలేదు. అభివృద్ధి పనుల అమలు విషయంలో కూడా ఎన్నో మెలి కలు పెట్టి ఇబ్బంది పెట్టారు. ప్రస్తుతం కూటమి ప్రభు త్వం అధికారంలోకి రావటంతో పాటు ఎంతో అనుభవం ఉన్న పి.నారాయణ పురపాలకశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టటంతో త్వరలో పోస్టులు మంజూరవుతాయని, సిబ్బంది నియామకం జరుగుతుందని పాలక వర్గం ధీ మా వ్యక్తం చేస్తుంది. దర్శి నగర పంచాయతీ ఆదాయం నాలుగుకోట్ల రూపాయలకు పైగా ఉన్నందున మున్సిపా లిటీగా అప్‌గ్రేడ్‌కు ప్రయత్నిస్తామని నగర పం చాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తెలిపారు. త్వరలో పోస్టులు మంజూరు చేయించి అభివృద్ధి పనులను వేగవంతంగా చేయిస్తామన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసిన వైసీపీ

- టీడీపీ హయాంలో ఏర్పాటైన నోడల్‌స్టోర్ మూసివేత
- మహిళా మార్టు ఏర్పాటంటూ ఒక్కొక్కరి నుంచి రూ.200 వసూలు
- నేటికీ ఏర్పాటుచేయని వైనం


మూతపడిన నోడల్ స్టోర్

దొనకొండ, జూన్ 17: గ్రామాల్లో పొదుపు గ్రూపుల మహిళలు స్వయంశక్తితో ఉపాధి అవ కాశాలను పెం పొందించుకోవాలనే లక్ష్యంతో నాడు టీడీపీ ప్రభుత్వం దొనకొండలో ఏర్పాటు చేసిన నోడల్ స్టోర్‌ను గత వైసీపీ ప్రభుత్వం మూసివేసింది. తద్వారా పొదుపు మహిళల ఆర్థి కాభివృద్ధిని దెబ్బతీసింది. వైసీపీ ప్రభుత్వం మహిళా మార్టు ఏర్పాటు అంటూ ఒక్కో మహిళ వద్ద రూ.200 వసూళ్లు చేశారేగానీ మహిళా మార్టు ఏర్పాటును విస్మరించారని పలువురు ఆరోపిస్తున్నారు. ఫలితంగా, గ్రా మాల్లోని పొదుపు మహిళలు వారు ఏర్పాటు చేసుకున్న దుకాణాలకు వస్తువుల కొనుగోలుకు దూరప్రాంతాలకు వెళ్లి తెచ్చుకుంటూ ఇబ్బం దులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు పొదుపు మహిళలకు తక్కువ ధరలకు నాణ్య మైన ని త్యావసర వస్తువులు అందించాలనే లక్ష్యంతో 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.18 లక్షలతో ఏర్పాటు చేసిన నోడల్‌స్టోర్‌ను దొనకొండలో ప్రారంభించారు.

వెలుగు శాఖ సిబ్బంది గ్రామాల్లో మహిళ లను ఈ స్టోర్ పట్ల చైతన్యపర్చటంతో అనేక గ్రామాల్లోని మహిళలకు ఆదాయ వనరుగా మారి లక్షల రూపాయల టర్నోవర్‌తో దిగ్విజ యంగా నడుస్తుంది. ఈ స్టోర్‌లో ఐటీసీ, హిందుస్థాన్, గోద్రెజ్ తదితర ప్రముఖ కంపె నీల నుంచి నాణ్యమైన వస్తువులను తెప్పించి ఎమ్మార్పీ కన్నా తక్కువ ధరలకే విక్రయాలు జరుపుతున్నారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలోని అ ధికసంఖ్యలో పొదుపు మహిళలు నోడల్ స్టోర్‌లో సభ్యులుగా చేరి వస్తువులు కొనుగోలు చేసుకొని వారివారి గ్రామాల్లో దుకాణాలు ఏర్పాటుచేసుకొని జీవ నోపాధి పెంపొందించు కుంటున్నారు. అటువంటి నోడల్ స్టోర్ ను వైసీపీ ప్రభుత్వం తీసేసి మహిళా మార్టును ఏర్పా టుచేస్తా మంటూ 2023 జనవరిలో నోడల్ స్టోర్‌ను మూ సేశారు. మహిళామార్టు ఏర్పాటుకు మహిళల భాగ స్వామ్యం పేరుతో ఒక్కో పొదుపు మహిళ వద్ద సభ్య త్వంగా రూ.200 వసూలుచేశారు. మండ లంలో మొత్తం 1081 పొదుపు గ్రూపులు ఉండగా, దాదాపు అధికసం ఖ్యలో గ్రూపులకు చెందిన మహిళల నుంచి వసూళ్లు చేసినట్లుగా సమాచారం. అయితే, ఉన్న నోడల్‌స్టోర్‌ను మూసేశారే గాని నేటికీ మహిళామార్టు ఏర్పాటు చేయకపోగా రూ.200 ప్రకారం మహిళల వద్ద వసూ ళ్లు చేసిన నగ దును ఏంచేశారనేది చర్చ నీయాంశంగా మారింది. ఫలితంగా పొ దుపు మహిళలు వారి ఆర్థికాభివృద్ధి ని మిత్తం ఏర్పాటుచేసు కున్న దుకాణాలకు నాణ్యమైన, తక్కువ ధరతో వస్తువులను కొనుగోలు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం అధికా రంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి నిమిత్తం అప్పట్లో దొన కొండలో ఏర్పాటుచేసిన నోడల్‌స్టోర్‌ను తిరిగి ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి


పాఠశాలను ప్రారంభిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దొనకొండ, జూన్ 17: గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని టీడీపీ దర్శి నియోజకవర్గ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. సోమవారం దొనకొండలోని మెయిన్ రోడ్డులో మాడిశెట్టి సురేష్ ప్రభుత్వ అనుమతులతో నూతనంగా ఏర్పాటుచేసిన పాఠశాలను ఆమె ప్రారంభించారు. అనంతరం దర్శి నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు కార్యాలయంలో పార్టీ పరిస్థితులు, ఎన్నికల సందర్భంగా మండలంలో జరిగిన తీరుతెన్నులను చర్చించారు. ఈసందర్భంగా పలువురు టీడీపీ నాయకులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత్‌సాగర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, మోడి వెంకటేశ్వర్లు, కామేపల్లి చెంచయ్య, వల్లపునేని వెంకటస్వామి, పత్తి వెంకటేశ్వర్లు, వడ్లమూడి చెన్నయ్య, కొత్తం రఘు నాదరెడ్డి, దుగ్గెంపూడి చెంచయ్య, శృంగారపు నాగసుబ్బారెడ్డి, మన్నెం గాలెయ్య, కొమ్మతోటి సుబ్బారావు, విప్పర్ల లక్ష్మీరావు, అంకాల మల్లి, షేక్ తోహీద్, తోటా వెంకటేశ్వర్లు, పోతిపోగు చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీనివాసయాదవ్ నియామకం పట్ల హర్షం

దర్శి, జూన్ 17: టీడీపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసయాదవ్ నియమితులు కావటం పట్ల ఆపార్టీ నియోజకవర్గ నాయకురాలు గొట్టిపాటి లక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక అని చెప్పారు. ఎన్టీఆర్ బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెట్టి రాజకీయంగా వారి ఎదుగుదలకు ఎంతో కృషి చేశా రన్నారు. సీఎం చంద్రబాబు బీసీలకు ఎన్నో ఉన్నత పదవులు ఇచ్చారన్నారు. గతంలో అచ్చెనాయుడు రాష్ట్ర అధ్య క్షుడిగా పనిచేయగా, ప్రస్తుతం బీసీ వర్గానికి చెందిన శ్రీనివాసయాదవ్‌కు ఆ పదవి కట్టబెట్టి వారికి సముచిత స్థా నం కల్పించారని ఆమె పేర్కొన్నారు. శ్రీనివాసయాదవ్ పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆకాంక్షించారు.



గిద్దలూరు, కంభం, తర్లుపాడులో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భక్తిశ్రద్ధలతో బక్రీద్

ఈద్గాల వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 17: మార్కాపురం పట్టణం, మండలంలో సోమవారం బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. త్యాగానికి ప్రతీకైన బక్రీద్ సందర్భంగా ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి మసీద్‌లు, ఈద్గాల వద్దకు చేరుకున్నారు. ఉదయం 7 గంటలకు ఆయా మసీదులలో, 9 గంటలకు కంభం రోడ్డులోని ఈద్గా, నాగులవరం, తర్లుపాడు రోడ్లలోని ఈద్గాలలో ఈద్ నమాజ్ నిర్వహించారు. ఇమామ్‌లు ఖుద్బా చదివి ఈద్ నమాజ్ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక దువ్వాలు చేశారు. ముస్లింలు పేదలకు దానధర్మాలు చేశారు. టీడీపీ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి ఈద్గాల వద్దకు చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వేములకోట, గజ్జలకొండ, రాయవరం తదితర గ్రామాలలో కూడా బక్రీద్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.

● త్రిపురాంతకం : మండలంలోని పలు గ్రామాల్లో బక్రీద్ పండుగను ముస్లింలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుండి మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఈద్గా వద్దకు తరలివెళ్లి మహమ్మద్ ప్రవక్త సందేశాలను చదివి వినిపించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దానధర్మాలు నిర్వహించారు. త్రిపురాంతకం తోపాటు మేడపి, దూపాడు, వెల్లంపల్లి గ్రామాల్లో ముస్లింలు బక్రీద్‌ను జరుపుకున్నారు.

● పెద్ద దోర్నాల : మండలంలోని ముస్లింలు బక్రీద్ పర్వదిన వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ముస్లింలు అందరూ ఐక్యంగా ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పేదలకు దానధర్మాలు చేశారు.

● ఎర్రగొండపాలెం : బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. బక్రీద్ సందర్భంగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటలకు జామా మసీదు వద్ద ఉన్న ఈద్గా మైదానంలో పట్టణంలోని ముస్లింలు అందరు అక్కడకు చేరుకొని ప్రత్యేక నమాజ్, దువా చేశారు. మండలంలోని గ్రామాల్లో ఉన్న ముస్లింలు, నూరుబాయిలు ఈద్గా వద్దకు వచ్చి నమాజ్ చేశారు. కుటుంబ సభ్యులు, బంధువులతో కలసి పండుగను నిర్వహించుకున్నారు. ఈద్గా మైదానం వద్ద ముస్లింలు ఒకరికి ఒకరు ఆప్యాతలతో ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. నమాజ్ అనంతరం జామా మసీదు మౌలానా హిదయతుల్లా ప్రత్యేక నమాజ్ చేసి, దేశంలో సంవృద్ధిగా వర్షాలు కురిసి గ్రామాలు పాడిపంటలతో గ్రామాలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు. పట్టణంలోని అన్ని మసీదుల మౌలానాలు, ముస్లింలు పాల్గొన్నారు.

● తర్లుపాడు : త్యాగానికి ప్రతీకగా బక్రీద్ వేడుకలను ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. తర్లుపాడు, తుమ్మలచెరువు గ్రామాల్లో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తర్లుపాడులో అబ్దుల్ రెహమాన్ ప్రత్యేక నమాజ్ కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

● గిద్దలూరు : మండలంలో బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించు కున్నారు. స్థానిక మసీదులలో నమాజ్ చేసుకున్న అనంతరం ఈద్గాల వద్దకు వెళ్లి అక్కడ సామూహిక ప్రార్థనలలో పాల్గొన్నారు. బక్రీద్ పర్వదినం త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుందని, మతగురువు షేక్ మహమ్మద్ ఉస్మాన్‌హఫీజ్ అన్నారు. ప్రతి ఒక్కరూ అల్లాపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం గడపాలని సూచించారు. పట్టణంలోని నంద్యాల రోడ్డులో, కొంగలవీడు రోడ్లలో ఉన్న ఈద్గాల వద్ద ముస్లింలు సామూహిక ప్రార్థనలలో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ముస్లింలు బకీద్ర్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకొని ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

● కంభం : బక్రీద్ పర్వదినాన్ని కంభం, అర్ధవీడు మండలాల ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా భావించే బకీద్ర్ పండుగ రోజు ఈద్ ముబారక్ చెప్పుకుంటూ ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కంభం, అర్ధవీడు మండలాల్లోని ఈద్గా మైదానాల్లో ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలను ఉద్దేశించి మతగురువులు మాట్లాడుతూ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం, త్యాగం, సహనం, పరోపకారం అలవరచుకోవాలన్నారు.



త్రిపురాంతకం, దోర్నాల, మార్కాపురంలో ముస్లింల ప్రార్థనలు

అవీ..ఇవీ..

ఎంపీ మాగుంటకు ఘన స్వాగతం



పట్టణంలో సాగుతున్న విజయోత్సవ ర్యాలీ

మార్కాపురం, జూన్ 17: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి మార్కాపురం తెలుగుదేశం పార్టీ శ్రేణులు సోమవారం ఘన స్వాగతం పలికాయి. ఎంపీగా గెలిచిన తర్వాత మొట్టమొదటి సారిగా మార్కాపురం రావడంతో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు స్వాగత ఏర్పాట్లు చేశారు. తొలుత మండలంలోని రాయవరం గ్రామం వద్ద ఏఎంసీ మాజీ చైర్మన్‌లు డీవీ కృష్ణారెడ్డి, కాకర్ల శ్రీనివాసులు కార్యకర్తలతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీస్థాయిలో బాణసంచా కాల్చి స్వాగతం పలికారు. అక్కడి నుంచి జవహర్‌నగర్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యాలయంలో జరిగిన విజయోత్సవ సంబరాల్లో భాగంగా కేకులు కత్తిరించారు. అంతేకాక ఎంపీ మాగుంటను దుశ్శాలువాలు, పూలమాలలతో ముంచెత్తారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి తనయుడు విఘ్నేష్‌రెడ్డి, వెన్నా పోలిరెడ్డి, పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఇబ్రహీం, హుసేన్‌ఖాన్, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మౌలాలి, కొప్పుల శ్రీనివాసులు, జవ్వాజి రామాంజులరెడ్డి, గొలమారి నాసర్‌రెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ధ్వజారోహణ

● చంద్రప్రభ వాహనంపై లక్ష్మీనరసింహుడు



ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

సింగరాయకొండ, జూన్ 17 : దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాత సింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం రాత్రి ఆగమ శాస్త్రం ప్రకారం అర్చకులు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయంలో తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నుంచి పుట్టమట్టిని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చి యాగశాలలో ఉంచిన ప్రత్యేకమైన 12 పాత్రలలో నింపారు. వాటిలో నవధాన్యాలు పోసి పూజలు నిర్వహించారు. సోమవారం ఆలయంలోని మూలవిరాట్ వరాహ లక్ష్మీ నరసింహస్వామికి, అమ్మవార్లు శ్రీదేవి, భూదేవి, యోగనంద లక్ష్మీనరసింహ స్వామి, స్వయంభు వరాహ లక్ష్మీనరసింహస్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సకలదేవతలకు బ్రహ్మోత్సవాలకు గరుత్మంతుడి ద్వారా ఆహ్వానం పలికేందుకు స్వామి ఎదురుగా ఉన్న ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వామివారికి నివేదించిన గరుడ ప్రసాదాన్ని సంతానంలేని మహిళలు స్వీకరించి 9రోజులపాటు నియమనిష్టలతో ఉండి మరలా ధ్వజావరోహణ రోజు తీసుకుంటే సంతానప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీంతో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని గరుడ ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం స్వామిని మోతకాపులు గ్రామోత్సవానికి తీసుకెళ్లారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రికి ప్రత్యేకంగా అలంకృతుడైన లక్ష్మీ నరసింహుడు చంద్రప్రభ వాహనంపై విహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయచూర్మన్ పార్తి మాధవరావు, ఈవో పి. కృష్ణవేణి, ప్రధాన అర్చకుడు ఉదయగిరి వెంకటశేషాలక్ష్మీనరసింహాచార్యులు, యాజ్ఞికం ఉదయగిరివెంకట సుదర్శనాచార్యులు, ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం స్వామివారు సూర్యప్రభవాహనం, రాత్రికి హంసవాహనంపై విహరించనున్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

● బీఎన్‌ను కలిసిన ఏపీటీఎఫ్ నేతలు

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 17 : విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ సంఘ నాయకులు ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఒంగోలులోని బీఎన్ కార్యాలయంలో కలిసిన వారు జీవో నెం. 117 రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఉన్నత పాఠశాలలో రెండు మధ్యమాల్లో బోధన కొనసాగించాలని, ప్రాథమిక పాఠశాలల విలీన ప్రక్రియ రద్దు చేయాలని కోరారు. ఏపీటీఎఫ్‌కు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం ఇప్పించవలసినదిగా వారు కోరారు. అలాగే తల్లికి వందనం కార్యక్రమాన్ని ప్రభుత్వపాఠశాలలోని విద్యార్థులకు మాత్రమే వర్తింపచేసే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు జనార్దనరెడ్డి, ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

వన్యప్రాణులతో పర్యావరణ పరిరక్షణ

● మార్కాపురం డీఎఫ్‌వో విఘ్నేష్ అప్పావ్



అధికారులు వదిలిన దుప్పులు

పెద్దదోర్నాల, జూన్ 17: పర్యావరణ పరిరక్షణకు హేతువులు ఈ వన్యప్రాణులని, వాటిని కాపాడుకుందామని మార్కాపురం డీఎఫ్‌వో విఘ్నేష్ అప్పావ్ అన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణులైన కణుతులు (సాంబార్లు), చారల దుప్పులను అటవీ శాఖాధికారులు సోమవారం వదిలిపెట్టారు. దోర్నాల రేంజి పరిధిలోని తెట్టెగుండంలో 15 చారల దుప్పులు, నెక్కంటి రేంజి పరిధిలోని ఆరపెంట ప్రాంతంలో 6 కణుతులు, కొర్రప్రోలు రేంజిలోని పెద్దపెంట ప్రాంతంలో 6 కణుతులు, నంద్యాల జిల్లా పచ్చర్ల అటవీ ప్రాంతంలో 6 కణుతులు వదిలి పెట్టారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ కాకినాడ వద్ద నాగార్జున ఫెర్టిలైజర్స్ జూపార్కులో పెంచుతున్న ఈ వన్యప్రాణులను యాజమాన్యం సహకారంతో అడవి ప్రాంతంలో వదిలి పెట్టినట్లు తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతం దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత పొందిందని, ఆ సంపదను సంరక్షించుకోవాలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ముఖ్యంగా అటవీ శాఖపై ఉందన్నారు. వన్యప్రాణులను వివిధ ప్రాంతాలలో వదలడం వల్ల అడవిలో సమతుల్యత నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రేంజి అధికారులు విశ్వేశ్వరరావు, ఆరిఫ్‌ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టళ్లలో అడ్మిషన్లను పెంచాలి

మంత్రి డాక్టర్ స్వామి ఆదేశం

వివిధ శాఖల అధికారులతో సమీక్ష



అధికారులతో మాట్లాడుతున్న స్వామి

ఒంగోలు, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఈ విద్యా సంవత్సరంలో సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెంపునకు చర్యలు తీసుకోవాలని ఆశాఖ అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ఆదేశించారు. వచ్చే నెల 1న సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ పించన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం ఆదివారం రాత్రి స్వగ్రామమైన నాయుడుపాలేనికి చేరుకుని తన నివాసంలో ఉన్న ఆయన్ను సోమవారం పలు శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయా శాఖల కార్యక్రమాలను అడిగి తెలుసుకున్న మంత్రి డాక్టర్ స్వామి.. తన శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష చేశారు. సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మానాయక్, ఒంగోలు, కొండపి ఏఎస్‌డబ్ల్యూవోలు లింగయ్య, దానయ్య, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల పర్యవేక్షణాధికారి ఉషారాణి, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడీ అర్చన, ఆ శాఖల అధికారులు పలువురు పాల్గొన్నారు. తొలుత జిల్లాలో పదో తరగతి లోపు 61, మరో 20 కాలేజీ హాస్టళ్లు సాంఘిక సంక్షేమశాఖలో ఉండగా గత ఏడాది సుమారు 5,700 మంది విద్యార్థులు ఉన్నట్లు డీడీ లక్ష్మానాయక్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయా హాస్టళ్లలో సౌకర్యాలు, ఇతర అంశాలను వివరించారు. వాటిపై మంత్రి డాక్టర్ స్వామి స్పందిస్తూ.. పేద విద్యార్థులకు విద్యను అందించే సంక్షేమ హాస్టళ్లలో ఎక్కువ మంది విద్యార్థులు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలు, కనీస సౌకర్యాల మెరుగు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అద్దె భవనాల్లో సమస్యలు అధికంగా ఉంటున్న దృష్ట్యా భవన యజమానులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సచివాలయ వ్యవస్థపై నోడల్ అధికారి ఉషారాణి మంత్రికి వివరించారు. వచ్చేనెల 1నుంచి పింఛన్ మొత్తాన్ని ప్రభుత్వం రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచుతున్నదని మంత్రి ఆ సందర్భంగా తెలిపారు. జూలై 1న బకాయిలు రూ.3వేలు కలిపి ఒక్కొక్కరికి రూ.7వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. సచివాలయ సిబ్బందికి బాధ్యతలు అప్పగించి, విధుల్లో ఉన్న వలంటీర్లను సమన్వయం చేసుకొని ఆ మొత్తాలను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇచ్చేలా ప్రణాళిక రూపొందించాని మంత్రి ఆదేశించారు. అలాగే దివ్యాంగుల శాఖ పరిధిలోని అంశాలను ఆ శాఖ ఏడీ అర్చనను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.

విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 17 : గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబరు 117ను రద్దు చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేసే విధంగా నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీటీఏ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు కోరారు. స్థానిక ఆ సంఘ కార్యాలయంలో సోమవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. 117 జీవో వల్ల పాఠశాల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారినందున ఆ జీవోను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టెటి రమేష్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డి. మాల్యాద్రి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ప్రతి మండలంలో బీటీఏ సభ్యత్వం ప్రారంభించి సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పూరి మాధవ, పి. సువర్ణబాబు, పి. జాలరామయ్య, వెలిగొండయ్య, కోటేశ్వరరావు, జి. రంగారావు, కృష్ణమూర్తి, కిషోర్ ఉన్నారు.

మార్కాపురం జిల్లా ఏర్పాటు లాంఛనమే..!

పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులరెడ్డి

మార్కాపురం, జూన్ 17: పశ్చిమ ప్రకాశ ప్రజల ప్రధాన కోర్కైన మార్కాపురం జిల్లా ఏర్పాటు లాంఛనమే అని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఎంపీగా గెలిచిన తర్వాత తొలిసారిగా సోమ వారం ఆయన మార్కాపురం వచ్చారు. ఈ సంద ర్భంగా స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. మార్కాపురం జిల్లా తప్పక ఏర్పాటు చేస్తానని సార్వత్రిక ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలుమార్లు హామీ ఇచ్చారన్నారు. హామీని తప్పక నెరవేరుస్తారని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతానికి వరప్రదాయిని అయిన వెలుగొండ ప్రాజెక్టులో కీలకమైన హెడ్ రెగ్యులేటర్ ప్రాంతం నంద్యాల జిల్లాలో ఉందని అన్నారు. ఆ ప్రాంతాన్ని నూతనంగా ఏర్పాటు చేసే మార్కాపురం జిల్లాలో కలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తాను కోరతానని తెలిపారు. అంతకు ముందు స్థానిక సమస్యలపై ప్రజలతో మాట్లాడారు.

అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారు

గత ప్రభుత్వ అరాచక పాలనకు విసిగి వేసారిన రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడి ఇంటికి పంపా రని ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. నాటి ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించాడని అన్నారు. ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో దోచుకోవడం దాచుకోవడం మినహా అభివృద్ధి లేదన్నారు. వ్యవస్థలన్నీ నాశనమయ్యాయని విమర్శించారు. రాష్ట్రం దుస్థితి గురించి సొంత పార్టీ నేతలు ఎవరైనా చెప్పినా ఆ నియంతకు వినిపించలేదన్నారు. 2014లో ఏర్పాటైన నవ్యాంధ్రప్రదేశ్ జగన్ పాలన వలన మరో 20 ఏళ్లు అభివృద్ధిలో వెనక్కు పోయిందన్నారు. రాష్ట్రా న్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకురావాలంటే ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని భావించే ప్రజలు 2024 ఎన్నికల్లో చారిత్రక విజయాన్ని అందించారన్నారు. అన్ని వర్గాలు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి మద్దతి చ్చాయని అన్నారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ప్రజలు జగన్‌కు సరైన బుద్ధి చెప్పారన్నారు. ఇక రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తుందని అన్నారు. ఇప్పటికే ఐదు ప్రధానమైన హామీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకాలు చేశారన్నారు. అంతేకాక త్వరలోనే ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కూడా ఆయన అమలు చేస్తారని అన్నారు. పార్లమెంటు పరిధిలో తనను ఆదరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అంతేకాక టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఓడిన దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల అభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. విలేకరుల సమావేశంలో టీడీపీ నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ మౌలాలి ఉన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న మాగుంట శ్రీనివాసులరెడ్డి

పొగాకు బ్యారన్ అద్దె ధరలు రెట్టింపు

తర్లుపాడు, జూన్ 17: ఈ ఏడాది పొగాకు పంట వేసిన రైతులకు కొంతమేర లాభాలు రావడంతో పొగాకు బ్యారన్ అద్దె ధరలు రెట్టింపు అయ్యాయి. మార్కాపురం డివిజన్ ప్రాంతంలో సుమారు 450 బ్యారన్‌లున్నాయి. గతేడాది రూ. లక్షలకు రైతులు ఆ బ్యారన్లను కౌలుకు తీసుకున్నారు. కానీ ఈ ఏడాది రూ.1.50 లక్షల నుంచి రూ.2లక్షలు బ్యారన్ అద్దె పలుకుతోంది. పొగాకు వేసేందుకు భూమి కౌలు ధరలు కూడా రెట్టింపు పలుకుతున్నాయి. గతేడాది ఎకరాకు రూ.8 వేలు కౌలు ఇస్తుండగా ఈ ఏడాది రూ.10500 పలుకుతోంది. పొగాకు, భూములు, కౌలు పెంచుతుండడంతో పొగాకు సాగు చేసే రైతులకు ఈ ఏడాది నష్టాలు వచ్చే ప్రమాదం ఉందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. పొగాకు బోర్డు అధికారులు పొగాకు పంట సాగును తగ్గించాలని చెబుతున్నప్పటికీ రైతులు ఇష్టానుసారంగా ధరలు పెంచుతూ పొగాకు పంటను ఎక్కువ సాగు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. గతంలో పొగాకు వేయని రైతులు కూడా ఈ ఏడాది పొగాకు వేసేందుకు సన్నద్ధమవుతున్నారు. బర్లీ పొగాకును సాగుచేసేందుకు రైతులు భూములను సిద్ధం చేసుకుంటున్నారు. పెంచిన ధరల వలన పొగాకు రైతులకు మేలు జరుగుతుందో లేదోనని రైతుల్లో చర్చ నడుస్తోంది.



పొగాకు బ్యారెన్‌లు

నత్తనడకన శింగరకొండ ఆలయ పునర్‌నిర్మాణ పనులు

» ఈ ఏడాదికి పూర్తవుతాయని అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రకటన

అద్దంకి, జూన్ 17 : శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పునఃనిర్మాణ ప నులు నత్తనడకన సాగుతున్నాయి. 2022 సం వత్సరం జూన్ 4లో శంకుస్థాపన జరగగా ఏ డాది క్రితం పనులు ప్రారంభించారు. సుమారు 7 కోట్ల రూపాయల అంచనాతో దేవాలయం పునఃనిర్మాణ పనులు జరుగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి 2కోట్ల రూపాయలు, మరో 2కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయి. దాతల నుంచి మరో 2 కోట్ల రూపాయలు సేకరిస్తున్నారు. మరో కోటి రూపాయలను టీటీడీ నుంచి మంజూరుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శంకుస్థాపన సమయంలో ఏడాది కాలం లో ప నులు పూర్తవుతాయని ప్రజాప్రతినిధు లు, అధికారులు చెప్పినా పనులు ప్రారంభించడానికే ఏడాది సమయం పట్టింది. ప్రసన్నాంజనేయస్వామి స్వయంభూ కావడంతో విగ్రహం అలానే ఉంచి దేవాలయం పునఃనిర్మాణ పనులు చేస్తున్నారు. బాలాలయంలో ప్రత్యేకంగా విగ్రహం ప్రతిష్ఠించి భక్తుల దర్శనం, నిత్య పూజలు జరుగుతున్నాయి. ఏడాది క్రితం పనులు ప్రారంభించినప్పటికీ వేగవంతం కాకపోవడంతో మరింత ఆలస్యం అవుతున్నాయి. దీనికి తోడు బిల్లుల చెల్లింపులో కూడా జాప్యం చోటుచేసుకోవడంతో పనులు ఎక్కడివి అక్కడే అన్నట్లు కదలడం లేదు. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల పాటు పనులు కూడా కొంత మేర నిలిపి వేసి మరలా వారం రోజుల నుంచి ప్రారంభించినట్లు తెలుస్తుంది. గత ఏప్రిల్ నాటికి దేవాలయం పనులు పూర్తి చేయించాలని అధికారులు హడావుడి చేసినప్పటికీ మరింత ఆలస్యం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరో మూడు, నాలుగు నెలల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. పనులు ఆలస్యం కావడం పట్ల భక్తులు ఒకింత నిరుత్సాహానికి గురవుతున్నారు.



శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న పనులు

సిబ్బంది వ్యవహార శైలిపై విమర్శలు

ఇకనైనా గాడిలో పడేనా..?

శింగరకొండ దేవస్థానంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గత రెండు సంవత్సరాలుగా కొంత మంది సిబ్బంది వ్యవహార తీరు పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దేవాలయం బాధ్యతలు గాలికి వదిలి వైసీపీ నేతల సేవలో తరించడం, తామే వైసీపీ నాయకుల వలే వ్యవహరించడం కూడా విమర్శలకు తావిస్తుంది. అదే సమయంలో కొంతమంది సిబ్బంది తమ విధులు మరిచి ఇతర సిబ్బంది, పూజారులపై పెత్తనం చెలాయించే విధంగా వ్యవహరించడం కూడా విమర్శలకు తావిస్తుంది. భక్తులతో వ్యవహరించే తీరు పై కూడా పలు సార్లు పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఇటీవల ఓ పూజారి పట్ల సదరు ఓవరాక్షన్ సిబ్బంది ఒకరు వ్యవహరించిన తీరు కూడా పలు విమర్శలకు తావిస్తుంది. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రా వడంతో గతంలో ఓవరాక్షన్ చేసిన సిబ్బంది వ్యవహారంపై పలువురు టీడీపీ నేతలు ఇటీవ ల మంత్రి రవికుమార్ దృష్టి కి కూడా తీసుకు పోయినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం పునఃనిర్మాణ పనులు వేగవంతం చేయటం, ఓవరాక్షన్ సిబ్బందిని గాడిలో పె ట్టేలా రవికుమార్ ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

ఒంగోలు చేరిన అమరావతి రైతుల పాదయాత్ర

- శుభాకాంక్షలు తెలిపిన ఒంగోలు ఎంపీ మాగుంట



సంఘీభావం తెలుపుతున్న మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 17 : రాజధాని అమరావతి రైతులు చేపట్టిన పాదయాత్ర సోమవారం ఒంగోలు చేరింది. రాజధాని అమరావతి గ్రామమైన వెంకటపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచి తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి మొక్కు తీర్చుకొనేందుకు కాలినడన బయలు దేరారు. ఒంగోలులోని విష్ణుప్రియకన్వెన్షన్ హాలులో విశ్రాంతి తీసుకుంటున్న రైతులను ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి కలిశారు ఈసందర్భంగా పాదయాత్ర చేపట్టిన రైతులకు మాగుంట శుభాకాంక్షలు తెలిపారు. ఈ యాత్రలో అమరావతి రైతులు ఆలపాటి బాలచంద్రరావు, చేరెడ్డి జనార్ధనరావు, ముప్పవరపు వెంకటేశ్వరరావు, వెల్లంకి కృష్ణమోహన్, తల్లం శేఖర్, జొన్నలగడ్డ భాస్కరరావు, పువ్వాడ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కోటి లేఖల ఉద్యమానికి సంఘీభావం

నాగులుప్పలపాడు, జూన్ 17 : కేంద్ర ప్రభుత్వం ప్రతి రైలులో ఐదు జనరల్ బోగీలు ఏర్పాటు చేయాలని చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమానికి మద్దతుగా ఉప్పుగుండూరు రోజ్ స్టడీ సర్కిల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి తమ సంఘీభావం తెలియజేశారు. ఈ ఉద్యమానికి మద్దతుగా సోమవారం ఉప్పుగుండూరులో సామాజిక సేవాకార్యకర్త తెలగతోటి శామ్యూల్ విద్యార్థులతో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ప్రజలందరూ కోటి లేఖల ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.



మోడల్‌స్కూల్ మార్గాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

మోడల్ స్కూలు రోడ్డుకు మోక్షం

» ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ఆదేశం

కనిగిరి, జూన్ 17: మోడల్‌స్కూల్‌కు తారు రోడ్డు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అధికా రులను ఆదేశించారు. పట్టణ సమీపంలో ఉన్న మోడల్ స్కూల్‌కు వెళ్ళే రోడ్డును సోమవారం ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు లే కుండా తాత్కాలికంగా గ్రావెల్, మెటల్‌రోడ్డు నిర్మాణ పనులను యుద్ధప్రా తిపదికన చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో అధికారులు మరింత చొరవ చూపి మోడల్‌స్కూల్‌కు వెళ్లేందుకు రోడ్డును వేయించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సర్వశిక్షాఅభియాన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

అనంతరం పాతశంఖవరం రోడ్డును పరిశీలించారు. రోడ్డుపై ఉన్న దు మ్ము, దూళితో నానా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే తారు రోడ్డు నిర్మాణపనులు చేయించేందుకు చర్యలు చేపడతున్నానని, కొద్దిరోజులు ఓర్చుకోవాలని గ్రామస్థులకు చెప్పారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ఎస్‌ఎంసీ చైర్మన్ బాలచెన్నయ్య, ఆర్‌అండ్‌బీ ఏఈ ఫిరోజ్, టీడీపీ కార్యానిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఫిరోజ్, తమ్మినేని సురేంద్ర, సిద్ధాంతి బా రాయిమాం, షేక్ అహ్మద్, ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామస్వామి కల్యాణం

పామూరు, జూన్ 17: మండలంలోని చిలంకూరులో సోమవారం శ్రీసీతారామచంద్రస్వామి వార్ల కల్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. స్వామివార్లకు అర్చన, మంగళహారతి, శాంతి కల్యాణం నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. సాయంత్రం ఉత్సవ విగ్రహా లను గ్రామోత్సవం నిర్వహించారు. మంగళవారం స్వామివారికి అర్చన, మంగ ళహారతి, వసంతోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన నిర్వాహకులు తెలిపారు.

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



చెత్తసంపద కేంద్రంలో తొట్లను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

పామూరు, జూన్ 17: మండలంలోని పడమటకట్టకిందపల్లి గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రభుత్వ భవనాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ప్రభుత్వ భవనాలను నష్టపరిచిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. చెత్త సంపద కేంద్రంలోని తొట్లను, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఫ్లోరిన్, విద్యుత్ పరికరాలను ధ్వంసం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి టీడీపీ గెలవడంతో జీర్ణించుకోలేని కొంత మంది ఈ చర్యకు ఒడిగట్టి ఉంటారని గ్రామస్థులు తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేస్తామని సచివాలయ కార్యదర్శి జాని తెలిపారు.

గుంతలమయమైన ఆర్‌అండ్‌బీ రోడ్డు

» తూర్పుగంగవరం - తాళ్లూరు మార్గంలో ప్రయాణికుల పాట్లు



తూర్పుగంగవరం- తాళ్లూరు రోడ్డులో పడిన గుంతలు

తాళ్లూరు, జూన్ 17 : మండలంలోని తూర్పుగంగవరం-తాళ్లూరు ఆర్‌అండ్‌బీ రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ మార్గంలో ప్రయాణికుల బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయి. గత 8 ఏళ్లుగా ఈప్రాంత ప్రజలు రహదారికి మరమ్మతులు జరుగుతాయని ఎదురుచూస్తున్నారు. ఎవరూ పట్టించుకున్న ధాఖలాలు లేవు. తూర్పుగంగవరం నుండి మాధవరం వరకు పూర్తిస్థాయిలో గుంతలు ఏర్పడ్డాయి. మాధవరం నుంచి తాళ్లూరు వరకు అక్కడక్కడ గుంతలు ఏర్పడి ప్రయాణికులు రాక పోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో ద్విచక్రవాహనదారులు ఆగుంతల్లో వాహనాలను నడపటం కష్టతరంగా ఉందని వాపోతున్నారు. వాహనాలు పంచర్లు కావటం, గుంతల్లో జారిపడటం వంటి సంఘటనలు జరగడం పరిపాటిగా మారింది.

తాళ్లూరు నుంచి తూర్పుగంగవరంవరకు మినహా మిగిలిన అన్ని రోడ్లు గత టీడీపీ పాలనలో డబుల్ రోడ్లుగా రూపొందాయి. తూర్పుగంగవరం వరకు గల ఆరు కిలోమీటర్ల రోడ్డు గురించి పట్టించుకోక పోవటం, కొన్ని ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోపోవటంతో ఆమార్గంలోని రహదారి అంతా గుంతలమయంగా మారి ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది. గత వైసీపీ ప్రభుత్వం చివరి దశలో రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. పనుల నిర్వహణకు టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు చేపడితే నిధులు రావన్న భయంతో గుత్తేదారుడు పనులు చేపట్టలేదు. ఈ రహదారి వాహనాల రాకపోకలతో రోజురోజుకు దెబ్బతిని పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించినందున గత ఐదేళ్లపాటు ఈ మార్గంలో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చినందున ఈప్రాంత ప్రజల కష్టాలను గుర్తించి తూర్పుగంగవరం-తాళ్లూరు ఆర్‌అండ్‌బి రోడ్డుకు మరమ్మతులు జరిపించి ప్రయాణికులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తారని ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి రోడ్డుకు మరమ్మతులు జరపాలని మండల ప్రజలు కోరుతుతున్నారు.

ఎంపీటీఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి

అద్దంకి, జూన్ 17: డీఎస్సీ ద్వారా 25 సంవత్సరాల క్రితం ఎంపికై ఏడాదిన్నర క్రితం నియామకాలు పొందిన డీఎస్సీ 1998 ఎంపీటీఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని కోరుతూ మంత్రి రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం కాంట్రాక్ట్ పద్ధతిలో ఏడాదికి 11 నెలల జీతం మాత్రం ఇస్తున్నారని, పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలుగా ఉండడంతో ఎక్కువ మంది ఉద్యోగం వచ్చిన కొద్ది సంవత్సరాలకే పదవీ విరమణ చేస్తున్నారని వివరించారు. రెగ్యులర్ చేసేందుకు ఆలస్యం అయ్యే పరిస్థితులలో ఒక రోజు వదిలి 12 నెలల జీతం ఇవ్వాలని, విరమణ వయస్సు రెగ్యులర్ ఉద్యోగుల వలే 62 సంవత్సరాలకు పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించడంతో పాటు, విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకుపోయి న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి రవికుమార్ ఎంపీటీఎస్ ఉపాధ్యాయుల సమస్యలను విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి రవికుమార్‌ను కలిసిన వారిలో డీఎస్సీ 1998 ఎంపీటీఎస్ ఉపాధ్యాయులు కరి ఉమామహేశ్వరరావు, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

హోదా ఇచ్చారు.. అభివృద్ధి మరిచారు..!

» పేరుకే నగర పంచాయతీగా దర్శి
» నాలుగేళ్లుగా మంజూరుకాని పోస్టులు
» డిప్యుటేషన్లతో అరకొరగా విధులు
» ముందుకు సాగని పనులు



దర్శి నగర పంచాయతీ కార్యాలయం

దర్శి, జూన్ 17: దర్శి నగర పంచాయతీ ఏర్పాటై నాలుగేళ్లు దాటినప్పటికీ పోస్టులు మంజూరుకాలేదు. హోదా ఇచ్చారే కానీ గత వైసీపీ పాలకులు అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. దీంతో అప్పటినుంచి డిప్యుటేషన్లపై వచ్చిన అధికారులు అరకొరగా విధులు నిర్వహిస్తున్నారు. నగర పంచాయతీ ఏర్పాటై నాలుగు సంవత్సరాల ఆరు నెలల గడుస్తున్నా ప్రధానమైన కమిషనర్ పోస్టు, డీఈ, ఏఈలు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులు కూడా మంజూరు కాలేదు. వీరంతా ఇతర ప్రాంతాల నుంచి డిప్యుటేషన్లపై విధులు నిర్వహిస్తున్నారు. అందులో కొంతమంది వారం రోజులు అక్కడ, వారం రోజులు ఇక్కడ విధులు నిర్వహి స్తున్నారు. కొత్త పోస్టులు మంజూరు కాకపోవటం, సిబ్బం ది నియామకం జరగకపోవటంతో పాలన కుంటుపడు తుంది. అభివృద్ధి పనుల అమల్లో జాప్యం జరుగుతుంది. దీంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ పాలకుల నిర్లక్ష్యంతో నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు విమర్శిస్తున్నారు.

పన్నుల పోటు తప్ప ఉపయోగం లేదు..

దర్శి నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ అయినందున ప్రజలకు పన్నుపోటు తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గతంలో మేజర్ పంచాయతీగా ఉన్న సమయం కంటే ప్రస్తుతం 15శాతం అదనంగా ఇంటి పన్నులు వసూళ్లు చేస్తున్నారు. గృహాల నిర్మాణం, వ్యాపార సంస్థల నిర్మాణాలకు గ తంలో కంటే అదనంగా టాక్స్ చెల్లించాల్సి వస్తుంది. ఏదాదిలోపు చెల్లించకుంటే రెండు రూపాయల వడ్డీతో పన్నులు వసూళ్లు చేస్తున్నారు. దర్శి పట్టణంలో ఎలాంటి అభివృద్ధి జరగక పోగా పన్నుల భారం మిగిలిందని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం రాకతో ఆశలు..

టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో దర్శి నగర పంచాయతీకి మంచి రోజులు వస్తాయని భావిస్తున్నారు. దర్శిలో టీడీపీకి చెందిన పాలకవర్గం అధికారంలో ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా వైసీపీ అధికారంలో ఉండటంతో పాలకవర్గానికి సహకరించలేదు. అభివృద్ధి పనుల అమలు విషయంలో కూడా ఎన్నో మెలికలు పెట్టి ఇబ్బంది పెట్టారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో పాటు ఎంతో అనుభవం ఉన్న పి.నారాయణ పురపాలకశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టటంతో త్వరలో పోస్టులు మంజూరవుతాయని, సిబ్బంది నియామకం జరుగుతుందని పాలక వర్గం ధీమా వ్యక్తం చేస్తుంది. దర్శి నగర పంచాయతీ ఆదాయం నాలుగుకోట్ల రూపాయలకు పైగా ఉన్నందున మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్‌కు ప్రయత్నిస్తామని నగర పం చాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తెలిపారు. త్వరలో పోస్టులు మంజూరు చేయించి అభివృద్ధి పనులను వేగవంతంగా చేయిస్తామన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసిన వైసీపీ

» టీడీపీ హయాంలో ఏర్పాటైన నోడల్‌స్టోర్ మూసివేత
» మహిళా మార్టు ఏర్పాటంటూ ఒక్కొక్కరి నుంచి రూ.200 వసూలు
» నేటికీ ఏర్పాటుచేయని వైనం



మూతపడిన నోడల్ స్టోర్

దొనకొండ, జూన్ 17: గ్రామాల్లో పొదుపు గ్రూపుల మహిళలు స్వయంశక్తితో ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలనే లక్ష్యంతో నాడు టీడీపీ ప్రభుత్వం దొనకొండలో ఏర్పాటు చేసిన నోడల్ స్టోర్‌ను గత వైసీపీ ప్రభుత్వం మూసివేసింది. తద్వారా పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసింది. వైసీపీ ప్రభుత్వం మహిళా మార్టు ఏర్పాటు అంటూ ఒక్కో మహిళ వద్ద రూ.200 వసూళ్లు చేశారేగానీ మహిళా మార్టు ఏర్పాటును విస్మరించారని పలువురు ఆరోపిస్తున్నారు. ఫలితంగా, గ్రామాల్లోని పొదుపు మహిళలు వారు ఏర్పాటు చేసుకున్న దుకాణాలకు వస్తువుల కొనుగోలుకు దూరప్రాంతాలకు వెళ్లి తెచ్చుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు పొదుపు మహిళలకు తక్కువ ధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందించాలనే లక్ష్యంతో 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.18 లక్షలతో ఏర్పాటు చేసిన నోడల్‌స్టోర్‌ను దొనకొండలో ప్రారంభించారు.

వెలుగు శాఖ సిబ్బంది గ్రామాల్లో మహిళలను ఈ స్టోర్ పట్ల చైతన్యపర్చటంతో అనేక గ్రామాల్లోని మహిళలకు ఆదాయ వనరుగా మారి లక్షల రూపాయల టర్నోవర్‌తో దిగ్విజయంగా నడుస్తుంది. ఈ స్టోర్‌లో ఐటీసీ, హిందుస్తాన్, గోద్రెజ్ తదితర ప్రముఖ కంపెనీల నుంచి నాణ్యమైన వస్తువులను తెప్పించి ఎమ్మార్పీ కన్నా తక్కువ ధరలకే విక్రయాలు జరుపుతున్నారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలోని అధికసంఖ్యలో పొదుపు మహిళలు నోడల్ స్టోర్‌లో సభ్యులుగా చేరి వస్తువులు కొనుగోలు చేసుకొని వారివారి గ్రామాల్లో దుకాణాలు ఏర్పాటుచేసుకొని జీవనోపాధి పెంపొందించుకుంటున్నారు. అటువంటి నోడల్ స్టోర్‌ను వైసీపీ ప్రభుత్వం తీసేసి మహిళా మార్టును ఏర్పాటుచేస్తామంటూ 2023 జనవరిలో నోడల్ స్టోర్‌ను మూసేశారు. మహిళామార్టు ఏర్పాటుకు మహిళల భాగస్వామ్యం పేరుతో ఒక్కో పొదుపు మహిళ వద్ద సభ్యత్వంగా రూ.200 వసూలుచేశారు. మండలంలో మొత్తం 1081 పొదుపు గ్రూపులు ఉండగా, దాదాపు అధికసంఖ్యలో గ్రూపులకు చెందిన మహిళల నుంచి వసూళ్లు చేసినట్లుగా సమాచారం. అయితే, ఉన్న నోడల్‌స్టోర్‌ను మూసేశారే గాని నేటికీ మహిళామార్టు ఏర్పాటు చేయకపోగా రూ.200 ప్రకారం మహిళల వద్ద వసూళ్ల చేసిన నగదును ఏంచేశారనేది చర్చనీయాంశంగా మారింది. ఫలితంగా పొదుపు మహిళలు వారి ఆర్థికాభివృద్ధి నిమిత్తం ఏర్పాటుచేసుకున్న దుకాణాలకు నాణ్యమైన, తక్కువ ధరతో వస్తువులను కొనుగోలు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి నిమిత్తం అప్పట్లో దొనకొండలో ఏర్పాటుచేసిన నోడల్ స్టోర్‌ను తిరిగి ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

టీడీపీ ప్రభుత్వంలో దిగ్విజయంగా కొనసాగింది



- ఎఫ్రాయిమ్, నోడల్ స్టోర్ మేనేజర్

టీడీపీ ప్రభుత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధి నిమిత్తం ప్రభుత్వ పెట్టుబడితో దొనకొండలో ఏర్పాటుచేసిన నోడల్‌స్టోర్ మంచి టర్నోవర్‌తో అప్పట్లో దిగ్విజయంగా నడిచింది. వైసీపీ ప్రభుత్వం తగినంత ప్రోత్సాహం ఇవ్వకపోగా మహిళల పెట్టుబడితో మహిళామార్టు ఏర్పాటు చేస్తామని చెప్పి ఉన్న స్టోర్‌ను మూసివేశారు. మహిళామార్టు ఏర్పాటును ఏడాదిన్నరగా పట్టించుకోలేదు. దీంతో గ్రామాల్లో దుకాణాలు నిర్వహించుకుంటున్న మహిళలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వస్తువులు తెచ్చుకునేందుకు తీవ్రఇబ్బందులు పడుతున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

» డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



పాఠశాలను ప్రారంభిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దొనకొండ, జూన్ 17: గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని టీడీపీ దర్శి నియోజకవర్గ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. సోమవారం దొనకొండలోని మెయిన్ రోడ్డులో మాడిశెట్టి సురేష్ ప్రభుత్వ అనుమతులతో నూతనంగా ఏర్పాటుచేసిన పాఠశాలను ఆమె ప్రారంభించారు. అనంతరం దర్శి నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు కార్యాలయంలో పార్టీ పరిస్థితులు, ఎన్నికల సందర్భంగా మండలంలో జరిగిన తీరుతెన్నులను చర్చించారు. ఈసందర్భంగా పలువురు టీడీపీ నాయకులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత్‌సాగర్‌ను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, మోడి వెంకటేశ్వర్లు, కామేపల్లి చెంచయ్య, వల్లపునేని వెంకటస్వామి, పత్తి వెంకటేశ్వర్లు, వడ్లమూడి చెన్నయ్య, కొత్తం రఘు నాదరెడ్డి, దుగ్గెంపూడి చెంచయ్య, శృంగారపు నాగసుబ్బారెడ్డి, మన్నెం గాలెయ్య, కొమ్మతోటి సుబ్బారావు, విప్పర్ల లక్ష్మీరావు, అంకాల మల్లి, షేక్ తోహీద్, తోటా వెంకటేశ్వర్లు, పోతిపోగు చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, జూన్ 17: ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతిక అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా సోమవారం ముస్లింలతో కలసి ఈద్గాలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఇస్లాం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రోషన్‌సందాని, జంషీర్, గుడిపాటి ఖాదర్, ఫిరోజ్, అహ్మద్, నజిముద్దీన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



కనిగిరి: ఈద్గాలో ముస్లింతో కలసి నమాజ్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

పామూరులో..

పామూరు, జూన్ 17: బక్రిద్ (ఈదుల్ జుహ)పండుగ వేడుకలను సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఉదయాన్నే నూతన దుస్తులు ధరించి స్థానిక సీఎస్‌పురం రోడ్డు వద్ద గల ఈద్గా మైదానానికి చేరుకొని ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొంటూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. తదనంతరం స్థానిక శ్మశానవాటిక దగ్గర పూర్వీకుల సమాధుల వద్ద ప్రత్యేక దువా జరిపించారు.



పామూరు: ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

దొనకొండలో.. దొనకొండ, జూన్ 17 : మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ పర్వదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఈద్గా వద్దకు చేరుకొని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

తాళ్లూరులో.. తాళ్లూరు, జూన్ 17: మండలంలోని పలుగ్రామాల్లో బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. రమణాలవాపాలెం, రజానగరం, మల్కాపురం, రామభద్రాపురం, తూర్పుగంగవరం, నాగంబొట్లపాలెం, బొద్దికూరపాడు, లక్కవరం గ్రామాల్లో బక్రీద్ పండుగ నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

కనిగిరిలో ఆగని అక్రమాలు

» వాగులు ఆక్రమించి నిర్మాణాలు
» అక్రమ వెంచర్లకు చెరువు మట్టి తరలింపు
» పట్టనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు



కంభం రోడ్డులోని అక్రమ వెంచరులో పోసిన కనిగిరి చెరువు మట్టి



చెక్‌పోస్టు వద్ద వాగును ఆక్రమించి ఏర్పాటుచేసిన పిల్లర్లు

కనిగిరి, జూన్ 17: ప్రభుత్వం మారినా కనిగిరిలో అక్రమాలు ఆగడంలేదు. కనిగిరి చెరువు నుంచి మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. వాగులు, శ్మశాన స్థలాలనూ ఆక్రమించి నిర్మాణ పనులు సాగిస్తున్నారు. గతంలో వాటిని అడ్డుకున్న అధికారులు నేడు పట్టించుకోకుండా వ్యవహరించటంపై అధికారుల తీరుపై పలు అనుమానాలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

వైసీపీ ప్రభుత్వ హయాంలో కనిగిరి నియోజకవర్గంలో ఆపార్టీ నేతలు అక్రమాలు, ఆక్రమణలకు తెగబడ్డారు. అక్రమ వెంచర్లు వేసి కోట్లాది రూపాయలు దండుకున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయినా అక్రమార్కులు తమ దందాను కొనసాగిస్తున్నారు. అక్రమ వెంచరుకు కనిగిరి పెద్ద చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలించి మెరక వేస్తున్నా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పట్టనట్టుగా వ్యవహరిస్తుండటంపై విమర్శలు వెల్లువత్తుతున్నాయి.

అలాగే, పట్టణ సమీపంలోని చెక్‌పోస్టు వద్ద ఉన్న కనిగిరి - పొదిలి మార్గంలో చప్టా వద్ద వాగును ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. వాగు వెంబడి ఉన్న శ్మశాన స్థలాన్నీ ఆక్రమించి రేకుల షెడ్లులు వేసి నిర్మాణాలు సాగిస్తున్నారు. గతంలో ఇదేవిధంగా ఆక్రమణకు పాల్పడితే మున్సిపల్ కమిషనర్ ఆయా నిర్మాణాలు, కట్టడాలను నిలిపివేశారు. అయినా వాగును ఆక్రమించి నిర్మాణాలు సాగిస్తున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీనివాసయాదవ్ నియామకం పట్ల హర్షం

దర్శి, జూన్ 17: టీడీపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసయాదవ్ నియమితులు కావటం పట్ల ఆపార్టీ నియోజకవర్గ నాయకురాలు గొట్టిపాటి లక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక అని చెప్పారు. ఎన్టీఆర్ బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెట్టి రాజకీయంగా వారి ఎదుగుదలకు ఎంతో కృషి చేశారన్నారు. సీఎం చంద్రబాబు బీసీలకు ఎన్నో ఉన్నత పదవులు ఇచ్చారన్నారు. గతంలో అచ్చెన్నాయుడు రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేయగా, ప్రస్తుతం బీసీ వర్గానికి చెందిన శ్రీనివాసయాదవ్‌కు ఆ పదవి కట్టబెట్టి వారికి సముచిత స్థానం కల్పించారని ఆమె పేర్కొన్నారు. శ్రీనివాసయాదవ్ పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆకాంక్షించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
మంగళవారం 18 జూన్ 2024






పట్టిసీమ నుంచి విడుదలవుతున్న నీరు (పాత చిత్రం)

కృష్ణా డెల్టాలో ఖరీఫ్ సాగుకోసం రైతులు దుక్కులు మొదలు పెట్టేశారు. నారుమళ్లుకూడా పోసే తరుణం వచ్చేసింది. కానీ కృష్ణా జలాశయాల్లో నీరు మాత్రం అడుగంటింది. గత ఖరీఫ్ సీజన్‌లోనూ నీటి లభ్యత ఇంతకంటే కాస్తంత మెరుగ్గా ఉన్నా సకాలంలో నీరందలేదు. దీంతో సాగు కూడా ఆలస్యం అయింది. అప్పుడు పట్టిసీమ అందుబాటులో ఉన్నా గత ప్రభుత్వం పంతం పట్టి దీనిని సద్వినియోగం చేసుకునేందుకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. అయితే చంద్రబాబు సర్కారు తాజాగా కొలువుతీరటం, ఖరీఫ్‌కు ముందే ప్రభుత్వం అధికారంలోకి రావటంతో కృష్ణా డెల్టా రైతుల్లో ఆశలు చిగురించాయి. జలాశయాల్లో నీరు లేకున్నా, గోదావరి జలాలను మళ్లించుకుని పంట పండించుకోవచ్చనే ధైర్యంతో రైతులున్నారు.

- కృష్ణా డెల్టాకు పట్టిసీమే దిక్కు
- చంద్రబాబు రాకతో మళ్లీ పునరుజ్జీవం!
- అవసరం ఉన్నా గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం
- ఎగువ జలాశయాలు ఖాళీ... ఈ ఖరీఫ్‌కు నీరందే పరిస్థితి లేదు
- యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేస్తే జలకళే
- కాల్వల అత్యవసర మరమ్మతులూ వేగవంతం చెయ్యాలి

చిగురాశలు



కృష్ణా పశ్చిమ డెల్టాలో ఖరీఫ్ సాగుకోసం దుక్కులు దున్ని సిద్ధం చేసిన భూములు

తెనాలి, జూన్ 17(ఆంధ్రజ్యోతి): గతంలో కృష్ణా జలాలు అడుగంటిన సమయంలో, గోదావరి నది నుంచి వృథాగా పోతున్న లక్షల క్యూసెక్కుల నీటిపై చంద్రబాబు దృష్టి పెట్టారు. ఆ నీటిని కృష్ణా డెల్టాకు మళ్లిస్తే నీటి కరవు తీరుతుందన్న ఆలోచనతో అప్పట్లో చంద్రబాబు పట్టిసీమను తీసుకొచ్చారు. గోదావరి నది నుంచి కాల్వల ద్వారా ప్రకాశం బ్యారేజికి నీటిని తీసుకొచ్చి వాటిని డెల్టా భూములకు సాగు, తాగునీటి కోసం ఉపయోగించారు. అయితే జగన్ సర్కారు వచ్చాక చంద్రబాబు తీసుకొచ్చిన పట్టిసీమ కావటంతో దానిని ఉపయోగించటానికి ససేమిరా అంటూ కాల్వలను పట్టించుకోవటం మానేశారు. అత్యవసర పరిస్థితుల్లో కేవలం రెండు, మూడు పర్యాయాలు మాత్రమే అతి తక్కువ నీటిని తీసుకున్నాం అనిపించారు. ఈ ఐదేళ్లు అసలు పట్టిసీమను పట్టించుకోకపోవటంతో కాల్వలన్నీ అధ్వాన స్థితికి వచ్చాయి. అయితే ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా పీఠమెక్కటంతో డెల్టా రైతుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.



తెనాలి- చందోలు మధ్య పచ్చిరొట్ట విత్తనాలు చల్లుతున్న రైతులు

జగన్ సర్కారు నిర్లక్ష్యంతో గత ఖరీఫ్ ఆలస్యం

కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల పరిధిలో 5.71 లక్షల ఎకరాల్లో ఏటా వరి సాగవుతుంది. ఖరీఫ్‌లో వరి సాగు చేస్తే, రబీలో మొక్కజొన్న, మినుము, జొన్న పంటలు సాగుచేయటం ఆనవాయితీ. అయితే ఈ ఐదేళ్లలో ఒక సంవత్సరం మినహా మిగిలిన ఖరీఫ్ సీజన్‌లలో సకాలంలో సాగునీరు అందిన పరిస్థితి లేదు. గత ఖరీఫ్ సీజన్‌లో సాగునీటి ఆలస్యం కారణంగా సాగులో జాప్యం ఏర్ప డిం ది. కాల్వల చివరి భూముల్లో అయితే మరింత ఆలస్యం కావటం, కొన్నిచోట్లయితే నాటు వేయటానికి సాహసించలేని పరిస్థితులూ వచ్చాయి. సాధారణంగా ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో నారుమళ్లు పోయటం, జూలైలో నాట్లు వేయటం కృష్ణా పశ్చిమ డెల్టాలో ఆనవాయితీ. పట్టిసీమ లేకముందు సాగునీటికి కటకట ఏర్పడిన తరుణంలో మాత్రమే సాగు జూలై దాటిపోయేది. అయితే పట్టిసీమ వచ్చాక కృష్ణా జలాశయాల్లో నీరు లేకపోయినా, చంద్రబాబు ప్రభుత్వ కాలంలో గోదావరి నది నుంచి నీటిని పట్టిసీమ ద్వారా మళ్లించి మరీ సాగు సకాలంలో జరిగేలా చూడగలిగారు.

జలాశయాలు.. ఆవిరి

అటు పులిచింతలలోనూ ఉన్న కొద్దిపాటి నీటిని తాగునీటికోసం, ఇతర అవసరాలకోసం వదిలేయటంతో మొత్తం అడుగంటింది. 2023 జులై నాటికి శ్రీశైలం జలాశయంలో కేవలం 33 టీఎంసీల నీరే నిల్వ ఉంది. ఆ తర్వాత పెద్దగా నీరు ఎగువ నుంచి వచ్చిచేరిన పరిస్థితి లేదు. 2022 జూలై సమయంలో ఎగువ నుంచి వరద రావటంతో 101 టీఎంసీలు నీరు శ్రీశైలం చేరితే, గతేడాది అదికాస్తా ఆవిరైపోయింది. ఇటు నాగార్జున సాగర్, పులిచింతలలోనూ నీరు నిండుకుంది. పులిచింతలలో పూర్తి నీటినిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు ఉంటే, 2023 సంవత్సరంలో కేవలం 16 టీఎంసీల నీరే మిగిలింది. దీనిలోనూ తెలంగాణలోని క్యాచ్‌మెంట్ ఏరియాలో కురిసిన వర్షాలకు అదనంగా 5 టీఎంసీలు వచ్చి చేరింది. దీంతో తాగునీటి కష్టాలు తీరాయి. ఇప్పుడు పూర్తిగా అడుగుకు నీరు చేరటంతో దిక్కుతోచని పరిస్థితి. పులిచింతల నుంచి చుక్కనీటిని కూడా తీసుకోలేని దయనీయ పరిస్థితి. దీనినిబట్టి చూస్తే ఎగువ జలాశయాలు నిండి, తర్వాత దిగువకు నీరు వస్తేకానీ ధైర్యంగా ఖరీఫ్ సాగు చేపట్టలేని పరిస్థితి. అయితే నిన్నటి వరకు రైతుల్లో ఇదే ఆందోళన. అయితే చంద్రబాబు వచ్చాక పట్టిసీమ ఆదుకుంటుందన్న నమ్మకం రైతుల్లో పెరిగింది.

యుద్ధప్రాతిపదికన పట్టిసీమను బాగుచేస్తేనే...

ప్రస్తుతం కృష్ణా బేసిన్‌లోని ఎగువ జలాశయాల్లో ఉన్న నీటి మట్టాలను దృష్టిలో పెట్టుకుంటే, ఇప్పుడున్న ఒకే ఒక కీలక ఆధారం పట్టిసీమే. దీని కాల్వలను, మోటార్‌లను సరిచేసుకోగలిగితేనే నీరందే పరిస్థితి ఉంది. అయితే దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిపెడితేనే ఈ ఖరీఫ్ కష్టాలు తీరే పరిస్థితి. కృష్ణా నదిలో నీటి వరద కంటే, గోదావరిలో ఏటా వృథాగా పోతున్న వరదనీరే ఎక్కువ కావటం, వాటిని సద్వినియోగం చేసుకునేందుకు 2016లో పట్టిసీమను అప్పటి సీఎం చంద్రబాబు ప్రారంభించటంతో కృష్ణా డెల్టాకు ఊపిరి పోసినట్టయింది. అయితే 2016లో 56 టీఎంసీలు, 2017లో 71 టీఎంసీలు, మిగిలిన సీజన్‌లలో 80 టీఎంసీల వరకు నీటిని తీసుకుని డెల్టాసాగును గట్టెక్కించారు. అయితే వైసీపీ సర్కారు అధికారంలోకి ఇచ్చాక ఈ ఐదేళ్లలో కేవలం 2023లో మాత్రమే పట్టిసీమను ఉపయోగించారు. అప్పట్లో కేవలం 17 టీఎంసీల నీటినే రెండు దఫాలుగా తీసుకున్నారు. మిగిలిన సీజన్‌లలో గోదావరి జలాలను అందించింది లేదు. గత ఏడాది భారీగా నీటి కరవు ఏర్పడటంతో డెల్టాలో రైతులు ఖరీఫ్, రబీ కోసం భూగర్భ జలాలను విచ్చలవిడిగా వాడేశారు. పట్టిసీమ సీజన్ సమయానికి ఏ ఆటంకం లేకుండా ఎంతవరకు ఉపయోగ పడుతుందనే విషయాన్ని నీటి పారుదల శాఖ పరిశీలించటంతోపాటు, మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన చేయగలిగితేనే ఈ సీజన్‌కు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంది. సాగుకూడా ఆలస్యం కాకుండా గట్టెక్కే పరిస్థితి ఉంది. కొంత ఆలస్యం అయినా ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు పడితే జలాశయాలు నిండే పరిస్థితి ఉంది. నాట్లు వేసే సమయానికి కానీ, పైరు ఎదుగుతున్న తరుణంలో కానీ కృష్ణా నది నీరు అందినా ఈ ఖరీఫ్ గట్టెక్కినట్టే.

పాడుబెట్టారు..



నీటిలో మునిగిపోయిన సెక్రటేరియట్ భవనాల పునాదులు

నీటిపాలైన నూతన భవనాల పునాదులు

రాజధాని నిర్మాణంలో అత్యంత కీలకమైన సెక్రటేరియట్ జంట భవనాలకు వేసిన పునాదులు పనికి వస్తాయా లేదా అన్నది ఇప్పుడు సమాధానం వెతుక్కోవాల్సిన ప్రశ్నగా మారింది. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో 72 రెండు గంటలపాటు, అంటే మూడు రోజులపాటు నిర్విరామంగా ఆ భవనాలకు పునాదులు వేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించారు. అంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భవనాల పునాదులు గత ఐదేళ్లుగా నీళ్లలోనే నానిపోతున్నాయి. ఇప్పుడు ఆ పునాదులు ఎంత వరకూ పటిష్టంగా వుంటాయన్నది తేలాల్సి వుంది. ఆకాశ హర్మ్యాలుగా వున్న ఆ భవనాలను నిర్మించడానికి ఆ పునాదులు అసలు పనికి వస్తాయా లేదా అన్నది కూడా తెలియాల్సి వుంది. దానిపై ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. ఆ పునాదులు పనికిరాకుండా పోతే వందల కోట్ల భారం పెరిగినట్లే చెప్పుకోవాలి. దాంతోపాటు అమరావతిలో కీలక రహదారులు, వంతెనల కోసం నిర్మించిన పునాదులు కూడా ఐదేళ్లుగా నీళ్లలో నానిపోతున్నాయి. వాటి పరి స్థితి ఏమిటన్నది తెలియాల్సి వుంది. ఇదిలా వుండగా అమరావతిలోని ప్రభుత్వ భవనాలు మధ్యలోనే నిలిచిపోయాయి. వాటి నిర్మాణంలో వినియోగించిన ఇనుము చాలా వరకూ దొంగల పాలైంది. మిగిలినది ఏదైనా వుందంటే అది తుప్పు పట్టిపోయింది. వాట న్నింటినీ పునరుద్ధరించడం మరింత భారం కాబోతోంది. మొత్తంగా వైసీపీ నిర్వాకం కారణంగా కొన్ని వేల కోట్ల రూపాయల భారం ప్రభుత్వంపై పడుతోంది. ఆ భారం మొత్తం రాష్ట్ర ప్రజలే మోయాల్సి వస్తుంది.

- గత ప్రభుత్వ నిర్వాకంతో కొండంత నిర్మాణ భారం
- జంగిల్ క్లియరెన్స్‌కే వందల కోట్లు వెచ్చించాల్సిన పరిస్థితి
- దెబ్బతిన్న రహదారులు, కుంగిపోయిన రోడ్లు
- శిథిల భవనాల పునరుద్ధరణకూ తప్పని అధిక వ్యయం
- నీళ్లలో సెక్రటేరియట్ భవన పునాదులు, వంతెనలు
- పనికివస్తాయా లేదా అన్నదాన్ని బట్టి మారనున్న అంచనాలు

గుంటూరు, జూన్ 17(ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం అనుకున్న విధంగా జరిగివుంటే నేడు అద్భుత నగరంగా ఆవిష్కృతమై వుండేది. కానీ గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం, నిర్లక్ష్యం ఫలితంగా అమరావతి నిర్మాణం దారుణంగా దెబ్బతింది. 2015 నుంచి 2019 వరకూ జరిగిన నిర్మాణాలు, అమ రావతి అభివృద్ధి అదేవిధంగా కొనసాగి వుంటే అయ్యే ఖర్చు కంటే ఇప్పుడు మరింత ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2019 తరువాత నిర్మాణాలను కొనసాగించివున్నా, కనీసం నవనగరం అడవిగా మారిపోకుండా, భవనాలు శిథిలమైపోకుండా సంరక్షణ చర్యలు చేపట్టి వున్నా నిర్మాణ వ్యయం అంతలా పెరిగేది కాదన్నది నిర్మాణ నిపుణులు చెబుతున్న మాట! కానీ వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నవనగర నిర్మాణం నేడు మరింత భారంగా మారింది. ఆ భారమంతా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పైనే పడనుంది.



సీడ్ యాక్సిస్ రోడ్డు నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డు దుస్థితి

జంగిల్ క్లియరెన్సుకే వందల కోట్ల వ్యయం

దాదాపు 29 గ్రామాల్లో నిర్మితమవుతున్న అమరావతి మొత్తం నేడు అడవిలా మారిపోయింది. ఐదేళ్లుగా ఎలాంటి కార్యకలాపాలు లేకపోవడంతో కంపచెట్లు మొలిచాయి. దాదాపు 20, 30 అడుగుల ఎత్తున్న కంపచెట్లతో ఆ ప్రాంతమంతా చిట్టడవిని తలపిస్తోంది. రోడ్లు మొదలు, ప్రభుత్వ భవనాలు, రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ వాణిజ్య, నివాస ప్లాట్లు మొత్తం చిల్ల కంపలతో నిండిపోయాయి. మంత్రులు, న్యాయమూర్తుల భవనాల చుట్టూ పదడుగుల ఎత్తులో జమ్ము, రెల్లు గడ్డి పెరిగిపోయింది. ఏకంగా భవనాలపైనే మొక్కలు పెరుగుతున్నాయి. వందల కొద్దీ పొక్లెయినర్లు నెలల తరబడి పనిచేస్తే తప్ప ఈ కంపను తొలగించలేరు. కంపను తొలగించడం, దాన్ని తర లించడం అనేది అత్యంత వ్యయప్రయాసగా మారబో తోందని అధికారవర్గాలు చెబుతున్నాయి.

ఘోరంగా దెబ్బతిన్న రహదారులు

రాజధానిలో ప్రతి ప్రాంతాన్ని, ప్రతి కార్యాలయాన్ని కలుపుతూ సీడ్ యాక్సిస్ రోడ్డుతో పాటు డజన్ల కొద్దీ అంతర్గత రహదారులు వున్నాయి. గత ఐదేళ్లుగా ప్రభుత్వ కార్యకలాపాలు లేకపోవడంతో ఆ రోడ్లపై వాహనాలు తిరిగిన దాఖలాలు లేవు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధాని నిర్మాణ పనులు వేగం పుంజుకోవడంతో వాహనాల రాకపోకలు మొదలయ్యాయి. గత ఐదేళ్లుగా రోడ్ల నిర్వహణ లేకపోవడంతో రోడ్లన్నీ అంతర్గతంగా దెబ్బతినిపోయాయి. చాలా చోట్ల కోతలకు గురయ్యాయి. సీడ్ యాక్సిస్ రోడ్డు చివరి భాగాలు కుంగిపోయి విరిగి పడిపోతున్నాయి. భూకంప సమయంలో చీలిపోయినట్లుగా అంతర్గత రహదారులు చీలిపోయి, నెర్రెలిచ్చి అత్యంత ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. ఇప్పుడు ఆ రోడ్లన్నీ పునాదుల దగ్గర నుంచి మళ్లీ నిర్మాణం చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా గతంలో రోడ్ల నిర్మాణం కోసం ఖర్చు చేసిన మొత్తం వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బూడిదలో పోసిన పన్నీరుగా మారిపోయింది. చాలా చోట్ల రోడ్లు తవ్వుకుని గులకరాయి, కంకరను కూడా కొల్లగొట్టుకుపోయిన పరిస్థితులు కళ్ల ముందే వున్నాయి. అది కూడా మరింత భారం.

అనగానికి ఘనస్వాగతం

- మంత్రిగా నియోజకవర్గంలోకి తొలి అడుగు



రేపల్లె, జూన్ 17: హ్యాట్రిక్ సాధించి ఎమ్మెల్యేగా గుర్తింపు పొంది రెవెన్యూ శాఖా మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనగాని సత్యప్రసాద్ సోమవారం తొలిసారిగా నియోజకవర్గంలోకి అడుగు పెట్టారు. ఆయనకు టీడీపీ శ్రేణులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కృష్ణాజిల్లా నుంచి పెనుమూడి వచ్చిన అనగానికి టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. బీజేపీ, జనసేన నాయకులు అనగానికి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్



బాపట్ల పట్టణంలోని ఇస్లాంపేట ఈద్గా వద్ద బక్రీద్ ప్రార్ధనలు చేస్తున్న ముస్లిం సోదరులు

జిల్లా అంతటా బక్రీదు పర్వదినాన్ని సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేలాది మంది ముస్లింలు ప్రార్థనలకు హాజరయ్యారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు బక్రీదు పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

కోతలు లేకుండా విద్యుత్ సరఫరా

- త్వరలో సమీక్ష
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, జూన్ 17 : కోతలు లేకుండా కరెంటు సరఫరాకు చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంత్రిని సోమవారం చిలకలూరిపేటలో ఆయన ఇంటి వద్ద విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో కొద్దిసేపు రవికుమార్ సమావేశమయ్యారు. ఆయనకు విద్యుత్ ఉత్పత్తి, డిమాండ్ గురించి ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్‌రావు వివరించారు. త్వరలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి రవికుమార్ ఉన్నతాధికారులకు తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ జయ భారతరావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ వనజ, ఫైనాన్స్ డైరెక్టర్ బ్రహ్మానందరెడ్డి, పలు జిల్లాల ఎస్ఈలు, ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, రిటైర్డ్ డైరెక్టర్ అంజయ్య, రిటైర్డ్ సీఈ వెంకటేశ్వర్లు, ఏపీఎస్ఈబీ ఇంజనీర్స్ అసోసియేషన్, ఏపీఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు, అద్దంకి డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



మంత్రి గొట్టిపాటితో చర్చిస్తున్న ఏపీసీపీడీసీఎల్ చైర్మన్ సంతోష్‌రావు



మంత్రికి వినతిపత్రం ఇచ్చిన ఎంపీటీఎస్ ఉపాధ్యాయులు

ఎంపీటీఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి

అద్దంకి, జూన్ 17 : డీఎస్సీ ద్వారా 25 సంవత్సరాల క్రితం ఎంపికై ఏడాదిన్నర క్రితం నియామకాలు పొందిన డీఎస్సీ 1998 ఎంపీటీఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని కోరుతూ మంత్రి రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం కాంట్రాక్ట్ పద్ధతిలో ఏడాదికి 11 నెలల జీతం మాత్రం ఇస్తున్నారని, పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలుగా ఉండడంతో ఎక్కువ మంది ఉద్యోగం వచ్చిన కొద్ది సంవత్సరాలకే పదవీ విరమణ చేస్తున్నారని వివరించారు. రెగ్యులర్ చేసేందుకు ఆలస్యం అయ్యే పరిస్థితులలో ఒక రోజు వదిలి 12 నెలల జీతం ఇవ్వాలని, విరమణ వయస్సు రెగ్యులర్ ఉద్యోగుల వలే 62 సంవత్సరాలకు పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించడంతో పాటు, విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకుపోయి న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి రవికుమార్ ఎంపీటీఎస్ ఉపాధ్యాయుల సమస్యలను విద్యా శాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి రవికుమార్‌ను కలిసిన వారిలో డీఎస్సీ 1998 ఎంపీటీఎస్ ఉపాధ్యాయులు కరి ఉమామహేశ్వరరావు, బాచిన పూర్ణచంద్రరావు, మాదాల శ్రీనివాసరావు ఉన్నారు.

మంత్రిని కలిసిన పలుగ్రామాల శ్రేణులు, అధికారులు

అద్దంకి, జూన్ 17 : అద్దంకి నియోజకవర్గం లోని పలు గ్రామాల టీడీపీ శ్రేణులు సోమవారం చిలకలూరిపేటలో మంత్రి రవికుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు రవికుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే బాపట్ల జిల్లా అధ్యక్షుడు చెన్నుపాటి రాంబాబు, ప్రధానకార్యదర్శి గొర్ల శ్రీనివాసరావు, ఐజేయూ కౌన్సిల్ మెంబర్ ఘట్టమనేని సురేష్, దుర్గా ప్రసాద్, కృష్ణారెడ్డి తదితరులు మంత్రి రవికుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, శింగరకొండ ఈవో సుభద్ర, పూజారులు మంత్రిని కలిశారు. పూజారులు ఆయననను ఆశీర్వదించారు.

నూతలపాడులో ఘర్షణ.. కేసు నమోదు

నూతలపాడు(పర్చూరు), జూన్ 17: మద్యం మత్తులో నెలకొన్న కొద్దిపాటి వివాదం ఘర్షణకు దారితీసింది. దీంతో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇరు వర్గీయులు దాడులకు దిగారు. దీంతో పలువురికి గాయాలయ్యాయి. పర్చూరు మం డలం నూతలపాడు ముస్లిం కాలనీలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో గాయాలైన పలువురు వ్యక్తులు చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. దీనికి సంబంధించి ఇరు వర్గాలకు చెందిన ఆరుగురుపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.రమేష్ తెలిపారు. గ్రామంలో ఎలాంటి వివాదాలు చోటుచేసుకోకుండా పర్చూరు పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

ఇంటర్ విద్యార్థులకు శుభవార్త

» నాలుగేళ్ల తర్వాత మళ్లీ ఉచిత పుస్తకాలు

ఒంగోలు (విద్య), జూన్ 17 : ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల విద్యార్థులకు శుభవార్త. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న వారికి నాలుగేళ్ల తర్వాత మళ్లీ ఉచితంగా పాఠ్య, నోటు పుస్తకాలు, బ్యాగులు ఇవ్వాలని చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చేనెల 15లోపు పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 2013-14 విద్యా సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీని చేపట్టింది. రాష్ట్ర విభజన అనంతరం 2014-15 నుంచి 2018-19 విద్యా సంవత్సరం వరకు టీడీపీ ప్రభుత్వం కూడా దీన్ని కొనసాగించింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తొలి ఏడాది మాత్రమే ఉచిత పుస్తకాలు ఇచ్చి అనంతరం నిలిపివేసింది. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులు ఉచితంగా పుస్తకాలు ఇవ్వని విషయం తెలుసుకొని విస్మయం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచే పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించారు.

జిల్లాలో ఆరువేల మందికి లబ్ధి

ప్రభుత్వ నిర్ణయంతో జిల్లాలో ఇంటర్ చదువుతున్న ఆరువేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. విద్యార్థులు పాఠ్యపుస్తకాలు, బ్యాగ్‌లు బయట కొనుగోలు చేయాలంటే సుమారు రెండు వేల వరకూ వెచ్చించాల్సి ఉంటుంది. ఈ ఏడాది నుంచి ఆభారం తగ్గనుంది. జిల్లాల వారీగా ఎవరికి ఎన్ని పుస్తకాలు కావాలో ఇండెంట్ పంపించాలని ఇంటర్ విద్య కార్యదర్శి బోర్డు ఆర్ఐవోలను ఆదేశించారు. దీంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఎన్ని పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అవసరమో వెంటనే ఇండెంట్ పంపించాలని ఆర్ఐవో విక్టర్ సైమన్ కళాశాలల హెచ్ఎంలను కోరారు. అదేవిధంగా జిల్లాలోని హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్‌లో ఎంత మంది చదువుతున్నారు, వారికి ఎన్నిపుస్తకాలు అవసరమో తెలియజేయాలని హైస్కూల్ హెచ్ఎంలను వాటిలో ఇంటర్ కోర్సులను మానిటర్ చేస్తున్న ఏపీ సుబ్బారావును ఆదేశించారు. వచ్చేనెల మొదటివారంలోపు ఈ పాఠ్య నోటు పుస్తకాలు జిల్లాకు సరఫరా అయ్యే అవకాశం ఉంది.

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

» విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి

పంగులూరు, జూన్ 17: ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎలాంటి అభివృద్ధికి నోచుకో లేదని విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ముప్పవరం పార్టీ కార్యాలయానికి మంత్రి హోదాలో సోమవారం తొలిసారి వ చ్చిన మంత్రిని పార్టీ నేతలు, కార్యకర్తలు, విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గొట్టిపాటి విలేకరు లతో మాట్లాడుతూ గుండ్లకమ్మ జలాశయంలో కొ ట్టుకుపోయిన గేట్లు నిర్మించకుండా లక్షలాది ఎకరాల కు సాగునీరు, పలు ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందకుండా చేశారన్నారు. గుండ్లకమ్మ గేట్లు కొట్టుకు పోయి జలాశయంలో నీరునిల్వలేక రెండు వేల మం ది జాలర్ల కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధినపడ్డారన్నారు. జిల్లాలోని వెలిగొండ, యర్రం పోలిరెడ్డి, భవనాసి రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ట్రూఅప్, సర్‌చార్జీ, ఫిక్స్‌డ్ చార్జీల పేరిట గత ప్రభుత్వం తొమ్మిదిసార్లు సామాన్యుడిపై మోయలేని భారాలు మోపి విద్యుత్ రంగాన్ని నాశ నం చేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రైతులు విద్యుత్ కోసం సబ్ స్టేషన్లు ముట్టడించి రోడ్లపై ధ ర్నాలు చేశారని, ఇప్పుడు ఆ పరిస్థితి తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. ముఖ్యమంత్రి తనపై న మ్మకంతో విద్యుత్ శాఖను అప్పగించారని, ఆనమ్మ కంతో మంచి సేవలందిస్తామని గొట్టిపాటి తెలిపారు.

హాస్టళ్లలో అడ్మిషన్లను పెంచాలి

ఒంగోలు, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఈ విద్యా సంవత్సరంలో సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెంపునకు చర్యలు తీసుకోవాలని ఆశాఖ అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ఆదేశించారు. వచ్చే నెల 1న సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ పింఛన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి స్వగ్రామం టంగుటూరు మండలం నాయుడుపాలెంలో సోమవారం పలు శాఖల అధికారులు ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయా శాఖల కార్యక్రమాలను అడిగి తెలుసుకున్న మంత్రి డాక్టర్ స్వామి.. తన శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష చేశారు. సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మానాయక్, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల పర్యవేక్షణాధికారి ఉషారాణి, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడీ అర్చన, ఆ శాఖల అధికారులు పలువురు పాల్గొన్నారు. తొలుత జిల్లాలో పదో తరగతి లోపు 61, మరో 20 కాలేజీ హాస్టళ్లు సాంఘిక సంక్షేమశాఖలో ఉండగా గత ఏడాది సుమారు 5,700 మంది విద్యార్థులు ఉన్నట్లు డీడీ లక్ష్మానాయక్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయా హాస్టళ్లలో సౌకర్యాలు, ఇతర అంశాలను వివరించారు. వాటిపై మంత్రి డాక్టర్ స్వామి స్పందిస్తూ.. పేద విద్యార్థులకు విద్యను అందించే సంక్షేమ హాస్టళ్లలో ఎక్కువ మంది విద్యార్థులు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలు, కనీస సౌకర్యాల మెరుగు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అద్దె భవనాల్లో సమస్యలు అధికంగా ఉంటున్న దృష్ట్యా భవన యజమానులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

సమూల మార్పులు!

» నాయుడుపాలెం భేటీలో టీడీపీ ఎమ్మెల్యేలు, నేతల నిర్ణయం
» కలెక్టర్, ఎస్పీలను మార్చాలని ఎక్కువ మంది అభిప్రాయం
» రెవెన్యూ, పోలీసు యంత్రాంగంపై ప్రధాన చర్చ
» అవసరమైతే సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయం



ఎంపీ మాగుంటతో ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, బీఎన్, ఇంటూరి, ఉగ్ర, కొండయ్య, జనార్దన్, కందుల, రియాజ్, ఎరిక్షన్‌బాబు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

జిల్లా పాలనాయంత్రాంగంలో సమూల మార్పులకు అనుగుణంగా అడుగులు వేయాలని అధికార టీడీపీ శాసనసభ్యులు, ముఖ్య నేతలు నిర్ణయించుకున్నారు. ఆ మేరకు ఆదివారం రాత్రి టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో జరిగిన సమావేశంలో తీర్మానించుకున్నారు. ఈసందర్భంగా అనేక అంశాలపై సమాలోచనలు చేసినట్లు సమాచారం. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా జిల్లాకు వచ్చిన స్వామి అభినందన, సత్కార కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం సాయంత్రానికి నేతలంతా ఆయన స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంకు చేరుకున్నారు. సభకు ముందు, సభానంతరం వారంతా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉమ్మడి జిల్లాలో విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవి మినహా మిగిలిన వారంతా పాల్గొన్నారు. వీరిమధ్య ప్రధానంగా పాలనా వ్యవహారాల్లో ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై చర్చ సాగింది. అనంతరం ఆయాశాఖల ముఖ్య అధికారులందరినీ మార్చడం మంచిదన్న అభిప్రాయానికి వారు వచ్చినట్లు తెలిసింది. కలెక్టరు, ఎస్పీల వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. పూర్తిస్థాయిలో కొత్త కలెక్టర్లు, ఎస్పీల నియామకంవైపే చంద్రబాబు మొగ్గు చూపుతున్నందున అదే సరైన నిర్ణయమన్న అభిప్రాయానికి జిల్లా నాయకులు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే చంద్రబాబును కలిసి జిల్లాకు సంబంధించిన బదిలీల వ్యవహారంపై కొన్ని సూచనలు చేయాలన్న అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేశారు.

కిందిస్థాయి పోలీసు అధికారులపై చర్చ

కిందిస్థాయిలో పోలీసు అధికారుల వ్యవహారశైలిపై కూడా ఎమ్మెల్యేల సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. చివరిగా ఎమ్మెల్యేలు, ఓడిపోయిన అభ్యర్థుల అభిప్రాయాలకు అనుగుణంగా స్థానికంగా ఆయా నియోజకవర్గాల్లోని పోలీసు అధికారులు, సిబ్బంది బదిలీలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. దర్శి నియోజకవర్గంలో దొనకొండ ఎస్ఐతోపాటు తమ ప్రాంతాల్లోని కొందరు ఎస్సైలు, సీఐల ప్రవర్తన చర్చకు వచ్చినట్లు తెలిసింది. వేరే నియోజకవర్గాలకు మారే ఉద్దేశంతో వారంతా ప్రయత్నాలు చేస్తున్నారని, వీలైనంత మేరకు కొందరు పోలీసు, రెవెన్యూ అధికారుల విషయంలో ఒకరికొకరు చర్చించుకుని ముందుకు వెళ్లాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఒంగోలులో వైసీపీతో అంటకాగిన అధికారులు ఎర్రగొండపాలెం వచ్చేందుకు ప్రయత్నించవచ్చని, అలాంటి వారి విషయంలో కూడా రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు మాట్లాడుకుని ముందుకు పోవడం మంచిదన్న ఆలోచన చేసుకున్నట్లు సమాచారం. రెవెన్యూ అధికారుల విషయంపై చర్చ జరిగినప్పుడు కలెక్టర్‌తో పాటు కొందరు ముఖ్య జిల్లా అధికారుల మార్పు అవసరమని అభిప్రాయపడ్డారు. కింది స్థాయిలో ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి వచ్చే రెవెన్యూ అధికారుల విషయంలోనూ పరస్పరం మాట్లాడుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచనకు వచ్చినట్లు తెలిసింది.

ఆ జట్టును పక్కనపెట్టడమే బెస్ట్

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒకే సామాజికవర్గానికి చెందిన కొందరు అధికారులు జట్టుగా ఏర్పడి బాలినేని శ్రీనివాసరెడ్డికి తప్పుడు సూచనలు ఇస్తూ టీడీపీ అనుకూలురని లేక కమ్మ సామాజికవర్గీయులని కొందరు అధికారులను మానసికంగా క్షోభకు గురిచేశారు. ఆ బృందం విషయంలో రాజీపడకుండా ముందుకు పోవాలని టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. పాత పరిచయాలతో కొందరు ఎంపీ మాగుంట వద్దకు వెళ్లవచ్చని, అయినా సమస్యను మాగుంట విడమరిచి చెప్పి అలాంటి వారిని దూరంగా పెట్టాలని కొందరు సూచించినట్లు సమాచారం.

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మరోసారి భేటీ అయి పరిస్థితిని సమీక్షించుకుని అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబును కలుద్దామన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ భేటీలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయ్‌కుమార్, ఏలూరి సాంబశివరావు, డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కందుల నారాయణరెడ్డితోపాటు నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఎరిక్షన్‌బాబు, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య, జిల్లా అధ్యక్షుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, ఎస్పీల బదిలీకే ఎక్కువమంది మొగ్గు

ప్రధానంగా కలెక్టరు, ఎస్పీల విషయంలో విషయంలో విస్తృత చర్చ జరిగింది. వారిద్దరినీ మార్చాలన్న అభిప్రాయాన్ని ఎక్కువ మంది వ్యక్తంచేసినట్లు తెలిసింది. కలెక్టర్ జిల్లాకు వచ్చి రెండేళ్లు అయినందున ఎట్టి పరిస్థితుల్లో ఆయన బదిలీ జరుగుతుందని, ఎస్పీ విషయంలోనే మనం జాగ్రత్తలు తీసుకోవాలని ఒక ఎమ్మెల్యే ప్రతిపాదించారు. ఆవెంటనే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు, నాయకులు ఎస్పీ నుంచి మనకు ఎలాంటి సహకారం లభించలేదని, ఆయన్ను మార్చడమే మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది.

ఎన్నికల సమయంలో ఎంపీ మాగుంట, నాడు ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత మంత్రి స్వామి చేసిన కొన్ని సూచనలకు ఆయన సానుకూలంగానే స్పందించినట్లు తెలిసింది. అయితే చివరికి వచ్చేసరికి వైసీపీ ఎంపీ అభ్యర్థి భాస్కర్‌రెడ్డి ఒత్తిడికి తలొగ్గారని కొందరు ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఆ సందర్భంగా ఆయా నియోజకవర్గాల వారీ చోటుచేసుకున్న కొన్ని సంఘటనలను వివరిస్తూ సమావేశంలో పాల్గొన్న ఎక్కువ మంది ఈ ఎస్పీ బదిలీ అవసరమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అది తెలిసేకాబోలు సోమవారం మధ్యాహ్నం నాయుడుపాలెం వెళ్లి మంత్రి స్వామితో ఎస్పీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా కలిసినప్పటికీ ఎక్కువ సమయం ఆయనతో గడిపి తాను కొనసాగాలన్న ఉద్దేశాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే మంత్రి తనకేమీ అభ్యంతరం లేదని రాష్ట్రస్థాయి నిర్ణయం, జిల్లాలో మిగిలిన ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని సున్నితంగా సమాధానమిచ్చినట్లు సమాచారం.

మరిచిపోను.. మరువలేను..

» ప్రజలతోపాటు పార్టీశ్రేణులను విస్మరించం
» వైసీపీ బాధితులకు అండగా ఉంటాం
» ఒత్తిళ్లకు లొంగేతత్వం నాదికాదు
» 'ఆంధ్రజ్యోతి'తో మంత్రి స్వామి



ఆంధ్రజ్యోతి, ఒంగోలు

'ఇచ్చిన హామీలను విస్మరించం. ప్రజలపట్ల విధేయతతో మెలుగుతాం. వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తాం. అదేసమయంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో బాధితులుగా మిగిలిన ప్రజలను, పార్టీశ్రేణులను, ఉద్యోగులను కాపాడుకుంటాం' అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. తూర్పునాయుడుపాలెంలోని స్వగృహంలో ఆయన సోమవారం 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ శాఖాపరమైన అంశాలు మినహా పాలనాపరమైన విషయాల్లో తాను కొత్తగా తెలుసుకోవాల్సింది ఏమీ లేదని చెప్పారు. దివ్యాంగులు, వృద్ధులతోపాటు, యావత్ ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను పార్టీ రహితంగా అందిస్తామని స్పష్టం చేశారు. ఈవిషయంలో రాజీ పడేది లేదని తేల్చి చెప్పారు. అదేసమయంలో వైసీపీ ప్రభుత్వ బాధితులకు అండగా నిలుస్తామన్నారు.

కులాలు, స్థానిక రాజకీయాలు దృష్టిలో ఉంచుకుని చాలామందికి జగన్ ప్రభుత్వం అన్యా యం చేసిందని గుర్తు చేశారు. అధికారులు, ఉద్యోగుల్లో కొందరిని వేధించడంతోపాటు విధి నిర్వహణకు దూరంగా ఉంచి ఇబ్బందులకు గురిచేశారని చెప్పారు. అలాంటి వారిని ఆదుకోవడం మా ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. జిల్లాలో వెలిగొండతోపాటు, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామన్నారు. తన నియోజకవర్గంలోని సంగమేశ్వర ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తామన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు సమస్యను పరిష్కరిస్తామన్నారు. ట్రిపుల్ ఐటీని సాధిస్తామని చెప్పారు. 'ఒంగోలు కేంద్రంగా ఉన్న ప్రకాశం జిల్లాలోకి ఇటు కందుకూరు, అటు అద్దంకి నియోజకవర్గాలను కలుపుతామని అధినేత చంద్రబాబు హామీ ఇచ్చిన మాట నిజం. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు కూడా ఆయన గతంలో హామీ ఇచ్చారు. ఎన్ని సమస్యలు ఉన్నా అధిగమించి జిల్లాల పునర్విభజన జరిగి తీరుతుంది' అని స్వామి అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వచ్చేనెల 1వ తేదీ నుంచి కొత్త పింఛన్లను పంపిణీ చేస్తామన్నారు. వలంటీర్లు రాజీనామాలు చేసి ఉంటే అక్కడ పెన్షన్లు పంపిణీ చేసేందుకు సచివాలయ ఉద్యోగులను నియమిస్తామని చెప్పారు. పదవులు వచ్చినా, రాకపోయినా నియోజకవర్గ ప్రజలకు, తనకు వెన్నుదన్నుగా నిలిచిన దామచర్ల కుటుంబాన్ని విస్మరించనని ఓ ప్రశ్నకు బదులుగా స్వామి చెప్పారు.

శాస్త్రోక్తంగా ధ్వజారోహణ

● చంద్రప్రభ వాహనంపై లక్ష్మీనరసింహుడు

సింగరాయకొండ, జూన్ 17 : దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం రాత్రి ఆగమశాస్త్రం ప్రకారం అర్చకులు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయంలో తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నుంచి పుట్టమట్టిని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చి యాగశాలలో ఉంచిన ప్రత్యేకమైన 12 పాత్రలలో నింపారు. వాటిలో నవధాన్యాలు పోసి పూజలు నిర్వహించారు. సోమవారం ఆలయంలోని మూలవిరాట్ వరాహ లక్ష్మీనరసింహస్వామికి, అమ్మవార్లు శ్రీదేవి, భూదేవి, యోగనంద లక్ష్మీనరసింహస్వామి, స్వయంభు వరాహ లక్ష్మీనరసింహస్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సకలదేవతలకు బ్రహ్మోత్సవాలకు గరుత్మంతుడి ద్వారా ఆహ్వానం పలికేందుకు స్వామి ఎదురుగా ఉన్న ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వామివారికి నివేదించిన గరుడ ప్రసాదాన్ని సంతానంలేని మహిళలు స్వీకరించి 9రోజులపాటు నియమనిష్టలతో ఉండి మరలా ధ్వజావరోహణ రోజు తీసుకుంటే సంతానప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీంతో మహిళలు పాల్గొని గరుడ ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం స్వామిని మోతకాపులు గ్రామోత్సవానికి తీసుకెళ్లారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రికి ప్రత్యేకంగా అలంకృతుడైన లక్ష్మీనరసింహుడు చంద్రప్రభ వాహనంపై విహరించారు. కార్యక్రమంలో ఆలయచూర్మన్ పార్థి మాధవరావు, ఈవో పి. కృష్ణవేణి, ప్రధాన అర్చకుడు ఉదయగిరి వెంకటశేషాలక్ష్మీనరసింహాచార్యులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

» ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్
» టీడీపీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్‌ల వద్ద అన్నదానం



అన్న క్యాంటీన్ వద్ద అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే జనార్దన్

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 17 : పేద ప్రజల ఆకలి తీర్చడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ అన్నారు. త్వరలోనే అన్న క్యాంటీన్‌లను పునఃప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు తీసుకున్న మొదటి రోజు ఐదు హామీల్లో ఒకటైన అన్న క్యాంటీన్‌ల ప్రారంభంపై సంతకం చేయగా, అందుకు హర్షం వ్యక్తం చేస్తూ టీడీపీ నగర నాయకుడు అబ్బూరి వెంకట్రావు, ఆయన స్నేహితుల ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలులోని నాలుగు అన్న క్యాంటీన్‌ల వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జనార్దన్, ఆయన సతీమణి నాగసత్యలత ప్రారంభించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ 2014లో టీడీపీ ప్రభుత్వ హయాంలో అన్న క్యాంటీన్‌లను ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించామన్నారు. వీటిద్వారా రాష్ట్రంలోని వేలాది మంది పేదలు రూ.5కే కడుపు నిండా భోజనం చేశారన్నారు. అయితే ఆతర్వాత ఒక్కచాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన సైకో జగన్‌రెడ్డి పేదల కడుపు కొట్టి అన్యాయంగా వాటిని తొలగించారని ధ్వజమెత్తారు. అయితే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబును ప్రజలు మరోసారి ముఖ్యమంత్రిని చేశారన్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని అన్న క్యాంటీన్‌లు పునఃప్రారంభమవుతాయని చెప్పారు. జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందించాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని కూటమిలోని పార్టీలు భావిస్తున్నాయన్నారు. కార్యక్రమ ని ర్వాహకుడు అబ్బూరి వెంకట్రావు మాట్లాడుతూ నగరంలోని నాలుగు అన్న క్యాంటీన్‌ల వద్ద సుమారు పదివేల మందికి ఉచితంగా బిర్యానీ భోజనం పెట్టినట్లు తెలిపారు. జనార్దన్ స్ఫూర్తితో, ఆయన సేవలో తామూ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దమ్మాలపాటి పాపారావు, ఏడుబాటి కొండయ్య నాయుడు, గోరంట్ల వెంకన్న, కాకర్ల వెంకట సుబ్బారావు, మార్నేని రాఘవ, కాట్రగడ్డ సుబ్బారావు నాయుడు, త్రివేణ్‌బాబు, వాయల మల్లికార్జున్‌తోపాటు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భారీగా హాజరైన ప్రజలు త్వరలో అన్న క్యాంటీన్‌ల పునఃప్రారంభంపై ఆనందం వ్యక్తం చేశారు.

సబ్ సెంటర్‌కు రూ.వెయ్యి!

» ఆడిట్ పేరుతో అడ్డగోలు వసూలు
» వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో కాంట్రాక్టు ఉద్యోగి నిర్వాకం
» పట్టించుకోని ఉన్నతాధికారులు



ఒంగోలు (కలెక్టరేట్), జూన్ 17 : జిల్లా వైద్యారోగ్యశాఖకు అవినీతి జబ్బు చేసింది. ఇక్కడ పనిచేసే కొందరు సిబ్బంది అందివచ్చిన ప్రతి అవకాశాన్నీ ఆదాయవనరుగా మార్చుకుంటున్నారు. వసూళ్లపర్వం కొనసాగిస్తున్నారు. ఇప్పటికే అనేక ఆరోపణలు, విచారణలు ఎదుర్కొంటున్న ఆశాఖలో తాజాగా ఆడిట్ పేరుతో సబ్‌సెంటర్‌ల సిబ్బంది నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. అసలు బాధ్యత చూసే ఉద్యోగి కాకుండా కాంట్రాక్టు ఉద్యోగి అన్నీ తానై ఈ వ్యవహారాన్ని సాగిస్తున్నాడు.

కాంట్రాక్టు ఉద్యోగి ఇష్టారాజ్యం

రికార్డులను సబ్‌సెంటర్‌ల నుంచి తెచ్చి ఆడిట్ బృందానికి సమర్పించాల్సి ఉంటుంది. ఆ బాధ్యతను డీఎంహెచ్‌వో కార్యాలయం ఎస్టాబ్లిష్ సెక్షన్‌లోని ఒక ఉద్యోగి చూడాలి. కానీ అందుకు భిన్నంగా మరో విభాగంలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగికి అప్పగించారు. ఆయన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. జిల్లాలో 82 పీహెచ్‌సీలు, యూపీహెచ్‌ల పరిధిలో 638 సబ్ సెంటర్లు ఉన్నాయి. వాటికి సెంటర్‌ను బట్టి రేటు నిర్ణయించి వసూళ్లు ప్రారంభించాడు. ఒక్కో సబ్ సెంటర్ నుంచి కనీసం రూ.వెయ్యికి తగ్గకుండా తీసుకుంటున్నట్లు సమాచారం. తాము ఎలాంటి తప్పులు చేయకపోయినా ఆడిట్ బృందం ఏదో ఒక సాకు చూపి ఇబ్బందులు పెడుతుందన్న భయంతో సదరు ఉద్యోగి అడిగినంత మొత్తాన్ని సబ్‌సెంటర్ల సిబ్బంది ఇచ్చి వెళ్తున్నారు. కొందరు డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే ఆడిట్ బృందానికి భోజనాలు, ఇతరత్రా ఖర్చులుంటాయని చెప్పి సదరు ఉద్యోగి వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా జోక్యం చేసుకుని ఈ వ్యవహారానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.

ఒకేసారి మూడేళ్ల ఆడిట్

వైద్యారోగ్యశాఖలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సబ్ సెంటర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను మంజూరు చేస్తున్నాయి. ఆ సొమ్మును ఎలా ఖర్చుచేశారు? ఎందుకోసం చేశారు? తదితర అంశాలపై ఏటా ఆడిట్ జరుగుతుంది. ఏవైనా అక్రమాలు, లోటుపాట్లు జరిగినట్లు ఆడిట్ బృందం గుర్తిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు నిధులను రికవరీ చేయాల్సి ఉంది. అయితే కరోనా కారణంగా మూడేళ్లుగా ఆడిట్ నిర్వహించలేదు. 2021-22, 2022-2023, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ప్రస్తుతం ఒకేసారి వైద్యశాఖ కార్యాలయంలో ఆడిట్ జరుగుతోంది.

వైభవంగా మల్లేశ్వరస్వామి ఆలయ వార్షిక వేడుకలు



బల్లికురవ, జూన్ 17 : మండలంలోని అంబడిపూడి గ్రామంలో ఉన్న గంగా పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి ఆలయ వార్షిక వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చక స్వామి పేటేటి లక్ష్మయ్య పర్యవేక్షణలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణ వేడుకలను నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వార్షిక వేడుక సందర్భంగా దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు.

బహిరంగ వేలం వాయిదా

చీరాలటౌన్, జూన్ 17 : చీరాల పురపాలక పరిధిలోని నెహ్రూ కూరగాయల మార్కెట్, తోపుడు మరియు పేరాల కూరగాయల మార్కెట్‌లకు సంబంధించి నిర్వహించ వలసిన బహిరంగ వేలము పరిపాలన సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక వాయిదా వేసినట్లు మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి తెలిపారు. తదుపరి వివరాలను త్వరలో అధికారికంగా వెల్లడించనున్నట్లు కమిషనర్ చెప్పారు.

నత్తనడకన శింగరకొండ ఆలయ పునర్నిర్మాణ పనులు

- ఈ ఏడాదికి పూర్తవుతాయని అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రకటన
- ఎక్కడివక్కడే



శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న పనులు

అద్దంకి, జూన్ 17 : శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పునఃనిర్మాణ ప నులు నత్తనడకన సాగుతున్నాయి. 2022 సం వత్సరం జూన్ 4లో శంకు స్థాపన జరగగా ఏ డాది క్రితం పనులు ప్రారంభించారు. సుమారు 7 కోట్ల రూపాయల అంచనాతో దేవాలయం పునఃనిర్మాణ పనులు జరుగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి 2కోట్ల రూపాయలు, మరో 2కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయి. దాతల నుంచి మరో 2 కోట్ల రూపాయలు సేకరిస్తున్నారు. మరో కోటి రూపాయలను టీటీడీ నుంచి మంజూరుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శంకుస్థాపన సమయంలో ఏడాది కాలం లో పనులు పూర్తవుతాయని ప్రజాప్రతినిధు లు, అధికారులు చెప్పినా పనులు ప్రారంభించడానికే ఏడాది సమయం పట్టింది. ప్రసన్నాంజనేయస్వామి స్వయంభూ కావడంతో విగ్రహం అలానే ఉంచి దేవాలయం పునఃనిర్మాణ పనులు చేస్తున్నారు. బాలాలయంలో ప్రత్యేకంగా విగ్రహం ప్రతిష్ఠించి భక్తుల దర్శనం, నిత్య పూజలు జరుగుతున్నాయి. ఏడాది క్రితం పనులు ప్రారంభించినప్పటికీ వేగవంతం కాకపోవడంతో మరింత ఆలస్యం అవుతున్నాయి. దీనికి తోడు బిల్లుల చెల్లింపులో కూడా జాప్యం చోటుచేసుకోవడంతో పనులు ఎక్కడివి అక్కడే అన్నట్లు కదలడం లేదు. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల పాటు పనులు కూడా కొంత మేర నిలిపి వేసి మరలా వారం రోజుల నుంచి ప్రారంభించినట్లు తెలుస్తుంది. గత ఏప్రిల్ నాటికి దేవాలయం పనులు పూర్తి చేయించాలని అధికారులు హడావుడి చేసినప్పటికీ మరింత ఆలస్యం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరో మూడు, నాలుగు నెలల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. పనులు ఆలస్యం కావడం పట్ల భక్తులు ఒకింత నిరుత్సాహానికి గురవుతున్నారు.

సిబ్బంది వ్యవహార తీరుపై విమర్శలు

ఇకనైనా గాడిలో పడేనా..?

శింగరకొండ దేవస్థానంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గత రెండు సంవత్సరాలుగా కొంత మంది సిబ్బంది వ్యవహార తీరు పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దేవాలయం బాధ్యతలు గాలికి వదిలి వైసీపీ నేతల సేవలో తరించడం, తామే వైసీపీ నాయకుల వలే వ్యవహరించడం కూడా విమర్శలకు తావిస్తుంది. అదే సమయంలో కొంతమంది సిబ్బంది తమ విధులు మరిచి ఇతర సిబ్బంది, పూజారులపై పెత్తనం చెలాయించే విధంగా వ్యవహరించడం కూడా విమర్శలకు తావిస్తుంది. భక్తులతో వ్యవహరించే తీరు పై కూడా పలు సార్లు పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఇటీవల ఓ పూజారి పట్ల సదరు ఓవరాక్షన్ సిబ్బంది ఒకరు వ్యవహరించిన తీరు కూడా పలు విమర్శలకు తావిస్తుంది. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రా వడంతో గతంలో ఓవరాక్షన్ చేసిన సిబ్బంది వ్యవహారంపై పలువురు టీడీపీ నేతలు ఇటీవ ల మంత్రి రవికుమార్ దృష్టి కి కూడా తీసుకు పోయినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం పునఃనిర్మాణ పనులు వేగవంతం చేయటం, ఓవరాక్షన్ సిబ్బందిని గాడిలో పె ట్టేలా రవికుమార్ ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు భక్తులు కోరుతున్నారు.



శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్తున్న ఉప్పుమాగులూరు శ్రేణులు

శ్రీశైలానికి పాదయాత్ర

మొక్కులు తీర్చుకుంటున్న టీడీపీ నేతలు

బల్లికురవ, జూన్ 17 : టీడీపీ కూటమి అఖండ విజయం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు, మంత్రిగా గొట్టిపాటి రవికుమార్‌కు అవకాశం రావడంతో ఉప్పుమాగులూరు గ్రామ నేత దేవినేని నరేంద్ర శ్రీశైలం మల్లన్నకు మొక్కు తీర్చుకున్నారు. సోమవారం ఉప్పుమాగులూరు గ్రామ నుంచి టీడీపీ నేత దేవినేని నరేంద్ర తన అనుచరులతో కలిసి శ్రీశైలానికి పాదయాత్రగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవంపై ఉన్న నమ్మకం ఫలించిందని అందుకే తాము పాదయాత్రగా వెళ్లి మొక్కులు చెల్లించుకొంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో నేతలు అమరనేని కాశీవిశ్వనాథం, చిట్టిపోతు నరేం ద్ర, అమరనేని వినోద్, దేవినేని వేణుగోపాల్ పాల్గొన్నారు.

భవిత కేంద్రాలను వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న ఎంఈవో-2 సుధాకరరావు

అద్దంకిటౌన్, మే 17 : ప్రత్యేక అవసరాల చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని, అందిస్తున్న సేవలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఎంఈవోలు డీ గంగాధరరావు, బీ సుధాకరరావు తెలిపారు. సోమవారం పట్టణంలోని సత్రంబడి ఆవరణంలో ఉన్న భవిత విద్యావనరుల కేంద్రంలో హెచ్‌ఎం ఇట్టా రామారావు అధ్యక్షతన నేను బడికి పోతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ వైకల్యం గల విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించి, ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో కేంద్రాలను నిర్వహిస్తుందన్నారు. ప్రతి శనివారం కేంద్రాలకు రాని చిన్నాలకు ఇంటి వద్దనే విద్యను అందిస్తారన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీనివాసమూర్తి, కేవీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జె.బాబూరావు, ఐఈఆర్‌టీలు కొంగల శ్రీనివాస్, యోనా, సీఆర్పీ గురవయ్య పాల్గొన్నారు.

యుద్ధ కళల్లో నైపుణ్యం అవసరం

ఎమ్మెల్యే కొండయ్య



ప్రతిభావంతులను అభినందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూన్ 17 : విద్యార్థులకు విద్యతో పాటు, యుద్ధ కళలలోను నైపుణ్యం అవసరమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ఈ నెల 28,29,30 తేదీలలో ఒడిసా రాష్ట్రం కటక్‌లో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే నేషనల్ తైక్వాండో పోటీలలో పాల్గొనేందుకు ఏపీ తరపున ఎంపికైన హంటర్స్ తైక్వాండో విద్యార్థులు సోమవారం ఎమ్మెల్యే కొండయ్యను కలిశారు. రాష్ట్రస్థాయిలో తాము సాధించిన పతకాలు, సర్టిఫికెట్లను కొండయ్య చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ భవిష్యత్‌లో వారు మరిన్ని విజయాలు సాధించాలని, రాష్ట్ర ప్రతినిధులుగా ఖ్యాతిగడించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శిక్షకుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటేష్ మోకాలికి ముంబైలో శస్త్ర చికిత్స

చీరాల, జూన్ 17 : చీరాల మండలం బోయినవారిపాలెంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ గాయపడిన విషయం విదితమే. అప్పట్లో ముంబైకి చెందిన ఎముకలు, కీళ్ల వైద్యనిపుణులు గాయపడ్డ కాలికి శస్త్రచికిత్స చేశారు. అయితే ఆ తరువాత అదే కాలికి మరో ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఎన్నికలుండడంతో ఆపరేషన్‌ను వాయిదా వేశారు. ప్రస్తుతం వైద్యులను సంప్రదించగా ఆపరేషన్ చేయాలని స్పష్టం చేశారు. దీంతో ముంబైలోని హిందూజా హాస్పటల్‌లో సోమవారం వెంకటేష్ కాలికి మరో శస్త్ర చికిత్స చేశారు. కీహోల్ ద్వారా నిర్వహించిన శస్త్ర చికిత్స విజయవంతమైందని, ఆరు వారాల పాటు విశ్రాంతి అసరమని వైద్యులు సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

చీరాలటౌన్, జూన్ 17 : ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈఘటన సోమవారం మధ్యాహ్నం చీరాల ఆర్వోబీ వంతెనపై చోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. రామాపురానికి చెందిన కట్టా ఆది బేల్దారి మేస్త్రీ. మధ్యాహ్నం చీరాల నుంచి కారంచేడు వెళుతున్న ఆది ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి కిందపడడంతో తలకు, ఎడమ చేయికు తీవ్ర రక్త గాయాలయ్యాయి. 108లో ఏరియా వైద్యశాలకు తరలించగా, ప్రాథమిక చికిత్స అనంతరం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మృతి

మేదరమెట్ల, జూన్17 : విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఈమని రామయ్య (92) మృతి చెందారు. సోమవారం మేదరమెట్లలో ఆయన స్వర్గస్తులయ్యారు. తిమ్మనపాలెం, తెల్లబాడు-దొడ్డవరం, మేదరమెట్ల ఉన్నత ఉన్నత పాఠశాలలో ఆయన సుదీర్ఘకాలం పని చేశారు. మేదరమెట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ఏర్పడినప్పటి నుంచి ప్రధానోపాధ్యాయుగా పని చేస్తు మధ్యలో ఒక సంవత్సరం త్రోవగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేశారు. 1992 మేదరమెట్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆయన ప్రధానోపాధ్యాయులుగా రిటైర్ అయ్యారు. ఆయన వద్ద విద్యాభ్యాసం చేసిన వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థానాలల్లో ఉన్నారు. బుధవారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతిపట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కమార్తెలు ఉన్నారు.

డ్రోన్ ఆపరేటింగ్‌పై ఉచిత శిక్షణ

ఇంకొల్లు, జూన్ 17 : మారుతీ ఐటీఐ కాలేజీలో ప్రధాన మంత్రి కౌశల్ వికాశ్ యోజన పథకంలో భాగంగా ఈ నెల 24వ తేదీ నుంచి ఉచిత వ్యవసాయ డ్రోన్ ఆపరేటింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ కారుమూడి శ్రీనివాసరావు తెలిపారు. వ్యవసాయంలో పురుగుమందులు, ఎరువులు వెదజల్లడం వంటి ఈ శిక్షణకు కనీస విద్యార్హత 10వ తరగతితో పాటు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉన్న వారు అర్హులన్నారు. నెల రోజుల ఈ కోర్సు పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం వారి జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ సర్టిఫికెట్లు పొందవచ్చునని, ఈ సర్టిఫికెట్లతో ప్రభుత్వ సబ్సిడీతో డ్రోన్ కొనుగోలు చేసుకోవచ్చునన్నారు.ఈ శిక్షణ పొందదలచిన వారు రెండు రోజులు ముందుగా తమ 10వ తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫొటోతో మారుతీ ఐటీఐలో సంప్రదించాలని కోరారు.

ద్విచక్రవాహనదారునికి గాయాలు

మార్టూరు, జూన్ 17 : జాతీయ రహదారిపై ఒంగోలు వైపు మండల పరిధి ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయం ఎదురుగా ద్విచక్రవాహనంపై వెళుతున్న షేక్ బాజీ అనే యువకుడు బైక్ అదుపుతప్పి కిందపడి గాయపడ్డాడు. ఈ ఘటన సోమవారం రాత్రి జరిగింది. బల్లికురవ మండలం కొమ్మినేని వారిపాలెంకు చెందిన బాజీ ఇసుకదర్శిలో ఉన్న తల్లి వద్దకు బైక్ పై వస్తుండగా ప్రమాదం జరిగింది. బాజీ మద్యం మత్తులో ఉన్నట్లు హైవే సిబ్బంది చెప్తున్నారు. వెంటనే హైవే అంబులెన్సులో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



తీరంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు (ఇన్‌సెట్‌లో) కార్తీక్ (ఫైల్)

పాండురంగాపురంలో విద్యార్థి మృతదేహం

వాడరేవు(చీరాలటౌన్), జూన్ 17 : బాపట్ల సమీపంలోని పాండురంగాపురం సముద్ర తీరంలో సోమవారం మధ్యాహ్నానికి క్రోసూరి కార్తీక్ (20) మృతదేహం ఒడ్డుకు చేరింది. వివరాల్లోకి వెళితే.. నూజివీడుకు చెందిన క్రోసూరి కార్తీక్ బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. దీంతో మరో పది మంది మిత్రులతో కలిసి గత ఆదివారం వాడరేవు సముద్ర తీరంలో మునిగేందుకు వచ్చాడు. కొద్ది నిముషాల్లోనే అలల తాకిడికి కార్తీక్, మిత్రుడు కేదారేశ్వరరావు గల్లంతయ్యారు. అదృష్టవశాత్తు కేదార్ ఒడ్డుకు చేరగా కార్తీక్ మాత్రం గల్లంతయ్యాడు. ఈక్రమంలో కేసు నమోదుచేసిన ఈపూరుపాలెం ఎస్‌ఐ శివకుమార్ సిబ్బంది, మెరైన్ పోలీసుల సహకారంతో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే అలల తాకిడికి పాండురంగాపురం లోతట్టు సముద్రం కావడంతో మృతదేహం సోమవారం మధ్యాహ్నానికి ఒడ్డుకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు చీరాల ఏరియా వైద్యశాలలో పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆదివారం ఉదయం చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న కేదార్ ఆరోగ్యం నిలకడగా ఉండడంతో డిశ్చార్జ్ అయ్యాడు.

పర్యాటకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

ఈపూరుపాలెం ఎస్‌ఐ శివకుమార్

సముద్ర తీరంలో స్నానాలకు వచ్చే యువత, పర్యాటకులు జాగ్రత్తలు పటించాలని, లేకుంటే చర్యలు తప్పవని ఈపూరుపాలెం ఎస్‌ఐ శివకుమార్ హెచ్చరించారు. గడిచిన వారంలో సముద్ర తీరంలో ముగ్గురు యువకులు కెరటాల తాకిడికి ప్రాణాలు విడిచారు. దీంతో సోమవారం సముద్ర తీరంలో సిబ్బందితో గస్తీ నిర్వహించారు. సిబ్బందికి ప్రమాదాల నియంత్రణపై చేపట్టవలసిన జాగ్రత్తలు సూచించారు. పర్యాటకులతో సమస్యలను వివరించారు. విలాసాలకు పోయి ప్రాణాలు చేజార్చుకోవద్దని వివరించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి



మాట్లాడుతున్న మార్పు సంస్థ నిర్వాహకుడు గ్రెగోరి

చీరాల, జూన్ 17 : విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని మార్పు సంస్థ నిర్వాహకుడు మార్పు గ్రెగోరి అన్నారు. మండల పరిధిలోని వాడరేవు పంచాయతీ సునామీ కాలనీలో సుమారు 100 మంది విద్యార్థులకు మార్పు సంస్థ ద్వారా సోమవారం నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రెగోరి మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఆవశ్యకత, పరిసరాలు. పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సంస్థ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలు వివరించారు. కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ లాజర్, రిటైర్డ్ ప్రిన్సిపల్ మార్పు విన్సెంట్‌పాల్, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు చేగూడి సురేష్, భాస్కర్, ప్రకాష్, జోషి, పి.నాగేశ్వరరావు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాపు, బలిజ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుడిగా పార్థసారథి



చినగంజాం, జూన్ 17 : మండలంలోని సోపిరాల గ్రామానికి చెందిన పర్వతరెడ్డి పార్థసారథి కాపు, బలిజ సంక్షేమ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. పాలకొల్లులో జరిగిన సంఘ ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానం ద్వారా పార్థసారిధిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. బాపట్ల జిల్లా అధ్యక్షుడు తరణి గోపాలకృష్ణ పార్థసారిథికి సోమవారం నియామకపత్రాన్ని అందజేశారు. సంఘం సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాపు, బలిజ సంక్షేమానికి తన శక్తి వంచన మేరకు కృషి చేస్తానని తెలిపారు. కాపు, బలిజ సంక్షేమ సేవ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితులైన పార్థసారథికి టీడీపీ నాయకులు చెరుకూరి రాఘవయ్య, రాయని అత్మారావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, బెల్లంకొండ రమేష్‌బాబు, పల్లపోలు శ్రీనివాసరావు, బడుగు సామ్యేలు, గుండ్రెడ్డి నరసింహారావు, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

- అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం
- అన్నమయ్య జిల్లాలో విద్యుత్ ప్రమాదంపై స్పందన

అద్దంకి, జూన్ 17 : అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం రాఘవరాజపురం వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో మహిళా కూలీ మృతి చెందగా, పలువురు కూలీలు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. లారీ టార్పాలిన్ పట్టకు 33కేవీ లైన్ తగిలి మంటలు చెలరేగి మహిళా కూలీ మృతి చెందగా, పలువురు కూలీలకు గాయాలయ్యాయి. దీనిపై రవికుమార్ స్పందించి శాఖ అధికారులను సంఘటనా స్థలానికి పంపించారు. క్షతగాత్రులైన కూలీలను వెంటనే తిరుపతి రుయా హాస్పటల్‌కు తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. కడప ఎస్‌ఈతో ఫోన్‌లో మాట్లాడి మృతి చెందిన మహిళా కూలీ కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకునేలా చర్యలు చేపట్టాలని రవికుమార్ సూచించారు.

మంత్రి గొట్టిపాటికి ఘనస్వాగతం

అధిక సంఖ్యలో తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి

పంగులూరు, జూన్ 17 : విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మంత్రి పదవిని చేపట్టి తొలిసారిగా ముప్పవరంలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న గొట్టిపాటిని కలిసేందుకు పంగులూరు, కొరిశపాడు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది. వారంతా మంత్రికి పూలమాలలు వేసి బొకేలు అందచేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. తనను కలసి అభినందించిన నేతలతో పాటు కార్యకర్తలను పేరు పేరునా పలుకరించిన రవికుమార్ తన గెలుపునకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పలువురు మహిళలు, యువకులు గొట్టిపాటితో సెల్ఫీ దిగేందుకు పోటీ పడ్డారు. కొందరు నేతలు, కార్యకర్తలు తమ సమస్యలు వివరించారు. కార్యక్రమంలో పంగులూరు, కొరిశపాడు మండల పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్, జయంత్‌బాబు, నాయకులు కేవీ సుబ్బారావు, బాలిన రామసుబ్బారావు, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, గుర్రం ఆదిశేఖర్, చెన్నుపాటి హరిబాబు, కారసాల బాబు, శింగమనేని వాసు, మేదరమెట్ల శ్రీనివాసరావు, బోరెడ్డి ఓబుల్‌రెడ్డి, అల్లంనేని స్వామి, పెంట్యాల రామలింగస్వామి, నార్నె సుబ్బారావు, గరిమిడి జగన్మోహన్, వీరాంజనేయులు, బొప్పుడి నాగేశ్వరరావు, వరపర్ల సుబ్బారావు, ఉన్నం రవి, రాధాకృష్ణ, తాటి సుబ్బారావు, శింగరకొండ, జె.కె.సి., కోమటి ప్రసాద్, నాగిరెడ్డి, ఆదిరెడ్డి. జక్రయ్య, అమృతపూడి ఏసోబు, మేడ సుబ్బారావు, గొట్టిపాటి కాజా, గురుబాబు పాల్గొన్నారు.

చినపోలిరెడ్డి ఎత్తిపోతలను సత్వరమే పూర్తి చేయాలి

మంత్రికి రైతు సంఘాల వినతి

కొరిశపాడు మండలంలో అసంపూర్తిగా ఉన్న ఎర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సత్వరమే పూర్తి చేసి సాగు, తాగు నీటి అవసరాలను తీర్చాలని పలు రైతు సంఘాల ప్రతినిధులు మంత్రి గొట్టిపాటికి విజ్ఞప్తి చేశారు. సోమవారం రైతు సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి వినతిపత్రం అందచేశారు. 2008లో పునాది పడ్డ ఈ ఎత్తిపోతల నేటికీ అసంపూర్తిగా ఉందని తెలిపారు. ఇది పూర్తయితే మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో 20వేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. ఇప్పటికే ఈ పథకంపై 70 శాతం నిధులు వెచ్చించారని, నేటికీ పూర్తికాలేదన్నారు. దీనిపై మంత్రి గొట్టిపాటి స్పందిస్తూ కొరిశపాడు మండలంలో తొలి ప్రాధాన్యతగా గుర్తించి ఎత్తిపోతలను పూర్తి చేయడం జరుగుతుందని రైతు సంఘ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొరిశపాడు మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నాతాని హనుమంతరావు, రైతు సంఘ నాయకులు మోండ్రు ఆంజనేయులు, సుబ్బారావు, రవి, సుధాకర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మార్టూరు రోటరీకి మూడు అవార్డులు



అవార్డులను అందుకుంటున్న రోటరీ సభ్యులు

మార్టూరు, జూన్ 17 : భద్రాచలంలో ఆదివారం జరిగిన రోటరీ కాన్ఫరెన్స్ అండ్ అవార్డు మహోత్సవంలో మార్టూరు రోటరీ క్లబ్‌కు మూడు అవార్డులు లభించాయి. ఆంధ్ర రీజియన్‌లో బెస్ట్ 3 ప్రెసిడెంట్ అవార్డును అధ్యక్షుడు తాళ్లూరి సాంబశివరావుకు బెస్ట్ రోటేరియన్ అవార్డును జాష్టి వెంకట మోహనరావుకు బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్ అవార్డును ఇంటూరి ఆంజనేయులకు అంద చేశారు. ఈ అవార్డులను రోటరీ గ వర్నర్ బూసిరెడ్డి శంకరరెడ్డి కాన్ఫరెన్స్ అండ్ అవార్డు చైర్మన్ కొరె చంద్రమౌళి చేతులమీదగా రోటరీ సభ్యులకు అందచేశారు. 2023-24లో రోటరీ క్లబ్ మార్టూరు వారు అందించిన సేవలకు అవార్డులు లభించినట్లు అధ్యక్షుడు సాంబశివరావు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్

- స్నేహానికి, త్యాగానికి ప్రతీక
- ఎమ్మెల్యే కొండయ్య



బక్రీద్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య

అద్దంకి, జూన్ 17 : బక్రీద్‌ను ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని శింగరకొండ రోడ్డు, ఒంగోలు రోడ్డు, టైలర్స్ కాలనీల వద్ద ఉన్న ఈద్గా ల వద్ద ముస్లింలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని మణికేశ్వరం, ధేనువకొండ తదితర గ్రామాలలో ముస్లింలో బక్రీద్‌ను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


చీరాల : స్నేహానికి, త్యాగానికి ప్ర తీక బక్రీద్ అని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అ న్నారు. నవాబుపేట ఈద్గా మైదానంలో సోమవారం బక్రీద్ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు ఎప్పుడు ఏఅవసరం వచ్చినా తనవంతు బాధ్యతగా ప్రభుత్వ పరంగాను, ఇటు వ్యక్తిగతంగాను స హాయ, సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈద్గా మైదానంలో నీడ కోసం ఏర్పాటు చేసిన టెంట్లకు సంబంధించి ఖర్చులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా రూ.25వేల సాయం అందజేశారు. ప్రాధాన్యత క్రమంలో ఈద్గా మైదానంలో శాశ్వత ప్రాతిపదికన నీడ కోసం అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో తగిన నిర్మాణాలను చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అందరూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నియోజకవర్గంలో అన్ని ఈద్గా మైదానాల్లోను, మసీదులలోను ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి

పంగులూరు : మంత్రి గొట్టిపాటిని అభినందించేందుకు పార్టీ కార్యాలయానికి చేరుకున్న అలవలపాడు గ్రామ ముస్లిం మత పెద్దలు బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి గొట్టిపాటిని ఆశీర్వదించారు.

బల్లికురవ : మండలంలోని పలు గ్రామాలలో సోమవారం బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బల్లికురవ, వైదన, వల్లాపల్లి, కొప్పెరపాడు, చెన్నుపల్లి, ముక్తేశ్వరం, కొణిదెన తదితర గ్రామాలలో ఉన్న ముస్లింలు గ్రామాలలో ఉన్న మసీదులు, ఈద్గాల వద్దకు చేరి ప్రార్థనలు నిర్వహించారు.

మార్టూరు : బక్రీద్ పండుగను సోమవారం మండలంలో ముస్లిం మైనారిటీలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా వద్ద వారు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బంధువులకు స్నేహితులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని నాగరాజుపల్లి, బొబ్బేపల్లి, వలపర్ల, ఇసుకదర్శి తదితర గ్రామాలలో మైనారిటీలు ఘనంగా పం డుగ జరుపుకున్నారు. నాగరాజుపల్లి గ్రామంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు దివ్వె కిషోర్ ముస్లిం మైనారిటీలకు స్వీట్లు పంచిపెట్టారు.



పర్చూరు మార్కెట్ యార్డు ప్రాంగణంలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

పర్చూరు : త్యాగానికి ప్ర తీక అయిన బక్రీద్ పం డుగను ముస్లింలు సో మవారం భక్తి శ్ర ద్ధలతో జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ఈద్గాలు, మసీదులవద్ద వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ప్రధాన మ సీదు నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రార్థనకు చేరుకున్న ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. దువా ఇచ్చి బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు. భక్తినికి అల్లాపై ఉన్న విశ్వాసానికి త్యాగానికి ప్రతీకగా పండుగ జరుపుకుంటారని ఇమామ్ తెలిపారు. అసూయలు, ద్వేషాలు లేకుండా సోదర బావంతో మెలగాలని కోరారు. అనంతరం ముస్లింలు శుభాకాంక్షలు చెప్పారు. ఇందిరాకాలనీ, ఉప్పుటూరు నూతలపాడు, నాగులపాలెం, చెరుకూరు, పోతుకట్ల తదితర గ్రామాల్లోని ప్రార్థనలు నిర్వహించారు.

కారంచేడు : బక్రీద్‌ను కారంచేడు మండలంలో ముస్లింలు సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను జరుపుకుంటారని ఇమాం తెలిపారు. మసీదులు, ప్రార్థనా మందిరాల వద్ద ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించి అల్లాపై భక్తిని చాటుకున్నారు. బక్రీద్ విశిష్టతను మతపెద్ద(ఇమాం) వివరించారు. కార్యక్రమంలో భాగంగా కారంచేడు, కుంకలమర్రు, దగ్గుబాడు, స్వర్ణ, ఆదిపూడి తదితర గ్రామాల్లో పండుగను నిర్వహించారు.

ఇంకొల్లు : బక్రీద్‌ను ముస్లింలు భక్తితో నిర్వహించుకున్నారు. పర్చూరు రోడ్డులోని మార్కెట్ యార్డు వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాంసాహారాలను పేదలకు పంచి దానగుణాన్ని చాటుకున్నారు.

ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

5

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

జిల్లా వార్తలు

మంగళవారం 18 జూన్ 2024



నెల్లూరు : బారా షహీద్ ఈద్గాలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రులు ఆనం, నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, నాయకులు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి తదితరులు





బారా షహీద్ ఈద్గాలో బక్రీద్ సందేశాన్ని ఇస్తున్న ఇమాం అబూబకర్, ప్రార్థనలకు హాజరైన ముస్లింలు



బుచ్చి : పెద్ద మసీదులో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రార్థనలు



ఉదయగిరి ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఆత్మకూరు ఈద్గా మైదానంలో సందేశమిస్తున్న మత గురువు



అల్లూరు జామియా మసీదులో నమాజు చేస్తున్న ముస్లింలు

త్యాగానికి ప్రతీక ఇస్లాం

ఇమాం అబూబకర్ సందేశం

భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

మంత్రులు ఆనం, నారాయణ, ఎంపీ వేమిరెడ్డి హాజరు

నెల్లూరు (సాంస్కృతికం) జూన్ 17: త్యాగానికి ప్రతీక ఇస్లాం అని, ముస్లింలు దైవభక్తితోపాటు దేశభక్తికి కూడా ప్రాముఖ్యతను ఇస్తారని ఇమాం అబూబకర్ అన్నారు సోమవారం నెల్లూరు నగరంలోని బారా షహీద్ ఈద్గా మైదానంలో బక్రీద్ ప్రార్థనల సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖురాన్ పవిత్రతను గురించి వివరించారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ అని తెలిపారు. దైవభక్తులయిన ఇబ్రహీం, ఇస్మాయిల్ త్యాగాలను కీర్తించడమేకాకుండా, ప్రపంచంలో మానవులంతా శాంతి,మతసామరస్యంతో మెలగాలని ముస్లింలు బక్రీద్ ప్రార్థనలు చేస్తారని ఆయన తెలిపారు. ప్రార్థనలు, నమాజుల అనంతరం ప్రత్యేక దువా నిర్వహించారు. తొలుత నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు గిరిధర్‌రెడ్డిలు బారాషహీద్ దర్గాలో జరుగుతున్న ప్రార్థనల్లో పాల్గొని దువా చేశారు. ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణరెడ్డి, ఆనం రామనారాయ ణరెడ్డి, టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు తదితరులు కూడా వచ్చి ప్రార్థనలు చేశారు. వీరికి టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, దర్గా కమిటీ నాయకులు, ముస్లిం పెద్దలు ఘన స్వాగతం పలికారు. అలాగే నగరంలోని దాదాపు 50కిపైగా మసీదులు, ఈద్గాలలో ముస్లింలు బక్రీద్ ప్రార్థనలు చేశారు.

● ఉదయం నుంచే ప్రార్థనలు

జిల్లాలోని ముస్లింలు సంప్రదాయ దుస్తులు ధరించి సోమవారం ఉదయం 6.30 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు మసీదులు, ఈద్గాల్లో సామూహిక ప్రార్థనలు చేశారు. సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని ప్రత్యేక దువా చేశారు. అనంతరం హిందూ, ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు, బుచ్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే జిల్లావ్యాప్తంగా ఉన్న మసీదులు, ఈద్గాలలో ముస్లింలతో కలిసి ప్రజాప్రతినిధులు ప్రార్థనలు నిర్వహించారు.

మగ్గబెట్టారు..!


● గోదాముల్లో నిన్న బియ్యం.. నేడు కందిపప్పు

● విలువ సుమారు రూ.50 లక్షలు

● అధికారుల నిర్లక్ష్యంతో పాడైపోయిన 26.513 ఎంటీల కందిపప్పు

● 8 నెలలుగా అరకొరగా పేదలకు సరఫరా

ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటున్న అధికారులు... అదే ప్రజాధనాన్ని కాపాడడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ క్రమంలో పౌరసరఫరాలశాఖ అధికారుల వ్యవహారశైలి తీవ్ర విమర్శలకు తావిస్తోంది. నిన్న బియ్యం.. నేడు కందిపప్పు.. గోదాముల్లో మగ్గిపోయింది. విలువైన ఈ సరుకులను పేదలకు పంపిణీ చేయకుండా గోదాముల్లో కుళ్లపెట్టారు. కొన్నాళ్లకు ఈ సరుకులు పాడైపోతున్నాయి. జరగాల్సిన నష్టం అంతా జరిగాక అప్పుడు పాడైపోయిన కందిపప్పు, బియ్యం వేలం అంటూ హడావిడి చేస్తున్నారు. ఫలితంగా రూ.లక్షల విలువైన ప్రజాధనం దుర్వినియోగమవుతోంది. తాజాగా జిల్లాలో 26.513 మెట్రిక్ టన్నుల పాడైపోయిన కందిపప్పును వేలం వేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రకటన కూడా జారీ చేశారు.



ప్రజా ధనం వృథా

ఏడు గోదాముల్లో దెబ్బతిన్న కందిపప్పు

ఇందుకూరుపేటలోని ఎంఎల్‌ఎస్ గోదాము

నెల్లూరు, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఏడు గోదాముల్లో పాడైపోయిన కందిపప్పు నిల్వ ఉంది. చాలాకాలం నుంచి ఈ కందిపప్పు ఆ గోదాముల్లో నిల్వ ఉండడంతో పాడైపోయినట్లు తెలిసింది. మరి ఇంతకాలం నుంచి ఇటు పేదలకు పంపిణీ చేయకుండా, అటు ప్రభుత్వానికి తిరిగి పంపకుండా ఎందుకు గోదాముల్లో మగ్గపెట్టారన్నది ప్రశ్నార్థకంగా మారింది. కోవూరులోని ఎంఎల్ఎస్ పాయింట్లో 5.802 మెట్రిక్ టన్నులు (ఎంటీలు), పొదలకూరులో 12.499, ఇందుకూరుపేటలో 4.322, నెల్లూరులో 0.453, బుచ్చిలో 2.775, ఉదయగిరిలో 0.274, వింజమూరులో 0.438 ఎంటీల పాడైపోయిన కందిపప్పు ఉంది. దీని విలువ సుమారు రూ.50 లక్షల వరకు ఉంటుందని అంచనా. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కేజీ కందిపప్పు ధర రూ.170 వరకు పలుకుతోంది. ప్రభుత్వం సబ్సిడీ కింద రూ.67లకే రేషన్ కార్డుదారులకు అందజేస్తోంది. అయితే ఇప్పుడు పాడైపోయిన కందిపప్పును వేలం వేస్తే చాలా తక్కువ ధర పలికే అవకాశముంది. మిగిలినదంతా ఖజానాకు నష్టమే. కాగా ఈ పాడైపోయిన కిందిపప్పును కూడా మరీ తక్కువ ధరకు కొట్టేసేందుకు కొందరు ట్రేడర్లు ప్రయత్నాలు చేస్తున్నారని, వారికి కొంతమంది అధికారులు తెరవెనుక పరోక్షంగా సహకారమందిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. కాగా జిల్లాలో 7,33,520 రేషన్ కార్డులున్నాయి. ఒక్కో కార్డుకు నెలకు కేజీ కందిపప్పు అందించాల్సి ఉంది. ఈ లెక్కన నెలకు 733 మెట్రిక్ టన్నుల కందిపప్పు సరఫరా చేయాల్సి ఉండగా, ప్రభుత్వం గడిచిన ఎనిమిది నెలల్లో 776 మెట్రిక్ టన్నుల కందిపప్పును మాత్రమే కేటాయించింది. అందులో పంపిణీ చేసింది 568.89 మెట్రిక్ టన్నులు మాత్రమే.





● బియ్యందీ అదే పరిస్థితి

కందిపప్పు మాదిరిగానే గతంలో బియ్యాన్ని కూడా గోదాముల్లో ఎక్కువకాలం నిల్వ ఉంచడంతో పాడైపోయాయి. గతేడాది సెప్టెంబరులో సుమారు 500 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు వేలం వేశారు. అందులో సుమారు 200 మెట్రిక్ టన్నుల బియ్యం వరకు పాడైపోయాయి. ప్రభుత్వం కేజీ బియ్యాన్ని సుమారు రూ.35 కొనుగోలు చేసి, పేదలకు రూపాయికే అందజేస్తున్నది.. ఇలా అప్పుడు కూడా రేషన్ బియ్యం పాడైపోవడంతో ప్రజాధనం భారీగా దుర్వినియోగమైంది. కాగా పాడైపోయిన కందిపప్పుపై పౌరసరఫరాల సంస్థ డీఎం లక్ష్మీనారాయణను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు.



గత ఏడాది మర్రిపాడు మండలం చాబోలు, వెంకటాపురం పాయలో కనిపించిన పులి పాదముద్రలు (ఫైల్)



పులి చంపినట్లుగా అటవీశాఖ సిబ్బంది గుర్తించిన ఆవు కళేబరం (ఫైల్)

ఆ పులేనా దాడి చేసింది?

● ఆత్మకూరు అటవీ ప్రాంతంలో గతంలోనే పాదముద్రల గుర్తింపు

● జిల్లాలో ఎన్ని ఉన్నాయన్నదానిపై సందిగ్ధం

● మర్రిపాడు ఘటనతో భయాందోళనలో ప్రజలు



ఆత్మకూరు, జూన్ 17: జిల్లాలోని అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గతంలోనే గుర్తించారు. గత ఏడాది ఏప్రిల్‌లో ఆత్మకూరు అటవీ రేంజ్ పరిధిలోని చాబోలు, వెంకటాపురం పాయలో అటవీ సిబ్బంది పులి పాదముద్రలను గుర్తించడమే కాకుండా, కొంతమంది స్థానికులు ప్రత్యక్షంగా చూసినట్లుగా కూడా చెప్పడం గమనార్హం. ఈ నేపథ్యంలో సోమవారం మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లి అటవీప్రాంతంలో పెద్దపులి కారుపై దాడి చేసినట్లుగా కారు డ్రైవర్ పేర్కొన్నారు. అయితే ఆనాడు సంచరించిన పులేనా నేడు దాడికి పాల్పడిందని అనుమానాలు ఉన్నాయి. కాగా అది పెద్దపులి కాకపోవచ్చని చిరుతపులి అయి ఉండవచ్చని అటవీశాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా అటవీ ప్రాంతంలో ఎన్ని పులులు ఉన్నాయన్నది సందిగ్ధంలో ఉన్నామని వారు పేర్కొన్నారు. జిల్లా అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నది ఒక పులేనా..? లేక రెండు,మూడు ఉన్నాయా.. అన్నది అధికారులు నిర్ధారించాల్సి ఉంది. ఉమ్మడి నెల్లూరు, కడప జిల్లాల పరిధిలోని పెనుశిల నరసింహ అభయారణ్యం, లంకమల్లేశ్వర అభయారణ్యం కలిసి 3.8 లక్షల ఎకరాలకు పైగా విస్తరించి ఉన్నాయి. కడప జిల్లాకు సమీపంలో విస్తరించి ఉన్న అటవీ ప్రాంతంలో 2022 సెప్టెంబరులో క్షేత్ర సిబ్బంది మొదటిసారిగా పులి పాదముద్రలను గుర్తించారు. ఆ తరువాత 2023 జనవరి, ఫిబ్రవరిలో మరికొన్ని ప్రాంతాల్లో పులి పాదముద్రలతో పాటు జంతు కళేబరాలను కూడా గుర్తించారు.ఈ కళేబరాలను బట్టి ఆత్మకూరు అటవీ ప్రాంతంలో సంచరించే పులి మూడు ఆవులను చంపినట్లుగా అటవీశాఖ లోని బేస్ క్యాంపుల్లోని సిబ్బంది గుర్తించారు. కాగా జిల్లా అటవీ ప్రాంతంలో ఎన్ని పులులు ఉన్నాయి.. ఎంత దూరం అవి సంచరించాయి...? అని నిర్ధారించే పనిలో అటవీశాఖ అధికారులు నిగ్నమయ్యారు. పులి సంచారం వార్తల నేపథ్యంలో ఆత్మకూరు అటవీ రేంజ్ పరిధిలోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



2023 జూన్ 15వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం

అద్దాల మండపానికి పూర్వ వైభవం

● దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు (సాంస్కృతికం) జూన్ 17: నెల్లూరులోని తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలోని అద్దాల మండపం నిర్మించి 97 ఏళ్లు అయిందని, దాన్ని పునరుద్ధరించి పూర్వ వైభవం తీసుకువస్తామని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పురపాలకశాఖ మంత్రి పొంగూరి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. బాధ్యతలు స్వీకరించాక వారంతా తొలిసారిగా సోమవారం రంగడి ఆలయాన్ని సందర్శించారు. వారికి ఈవో అరవభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, ఆలయ ఛైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ధర్మకర్తలు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు రంగనాథస్వామి, ఆండాళ్ అమ్మవారు, రంగనాయకమ్మ, ప్రసన్న వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు అద్దాల మండపం, తల్పగిరి రంగనాథ ఘాట్, పడమటి రాజగోపురాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న రంగనాథ్‌ఘాట్ పనులను త్వరలోనే పునఃప్రారం భిస్తామన్నారు. పడమటి రాజగోపురం పునఃనిర్మాణానికి స్థపతులు వేద పండితులు, అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నాయకులు యాలమూరి రంగయ్యనాయుడు, ఆనం రంగమయూర్‌రెడ్డి, ఏజీజే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




నెల్లూరు : రంగనాయకుల స్వామి ఆలయంలోని అద్దాల మండపాన్ని పరిశీలిస్తున్న మంత్రులు ఆనం, నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, తదితరులు

వైభవంగా సంతానలక్ష్మి ఉత్సవాలు



సంగం: శేషవాహనంపై గ్రామోత్సవంలో ఆత్మారామస్వామి



చెర్రీస్ పండ్ల అలంకరణలో మాతాపరమేశ్వరి



పూజల్లో పాల్గొన్న భక్తులు



ఉదయగిరి: ప్రత్యేక అలంకరణలో సంతానలక్ష్మి

ఉదయగిరి రూరల్, జూన్ 17: స్థానిక బీసీ కాలనీ సమీపంలో వెలసిన శ్రీసంతానలక్ష్మి బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు లోకా వెంకటప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, నవగ్రహ హోమాలు, అమ్మవారికి పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు, హారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం మేళతాళాల నడుమ పుట్టమన్ను తీసుకొచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పూజల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా అడవి పేరంటాలమ్మ గ్రామోత్సవం



దువ్వూరులోని కోటేశ్వరస్వామి ఆలయం

గన్నేపల్లి పంచాయతీలో వెలసిన అడవిపేరంటాలమ్మ ఉత్సవాలు రెండో రోజు వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా హక్కుదారుల ఇంటి నుంచి పొలాయిలను అమ్మవారి ఆలయం వద్దకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వాహనంలో ప్రతిష్ఠించి కొట్టాలపల్లి, బీసీ కాలనీ, గన్నేపల్లి, సర్వరాబాదు మీదుగా గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారి వాహనం వెంట మహిళలు కడవతో నీరు పోసి కాయాకర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకొన్నారు. బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన స్థానికులు కుటుంబ సమేతంగా గ్రామాలకు చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ఘనంగా శేష వాహనసేవ

సంగం, జూన్ 17: అన్నారెడ్డిపాళెంలో వెలసిన ఆత్మారామస్వామి ఆది వారం అర్ధరాత్రి శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సీతాదేవి, ఆత్మారామస్వామి ఉత్సవ విగ్రహాలను శేషవాహనంపై ఉంచి గజపూలమాలలతో అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు కర్పూర హారతులతో స్వాగతం పలికి మొక్కులు తీర్చుకున్నారు.

పరమేశ్వరికి చెర్రీస్ పండ్లతో అలంకరణ

స్థానిక తూర్పు దళితవాడలో వెలసిన మాతాపరమేశ్వరిని భక్తులు చెర్రీస్ పండ్లతో అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నేటి నుంచి కోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

దువ్వూరు గంగా పార్వతీ సమేత కోటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. నిర్వాహకులు ఆలయాన్ని రంగులు, విద్యుత్‌దీపాలతో అలంకరించారు. 9రోజులపాటు జరిగే ఉత్సవాల్లో స్వామి, అమ్మవార్లు రోజుకొక వాహనంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. మొదటిరోజు అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 19వ తేదీన ధ్వజారోహణ, చిలుక వాహన, 20న రావణసేవ, 21న నందిసేవ, 22న అంబారి సేవ, 23 కల్యాణోత్సవం, పురుషామృగ సేవ, 24న అశ్వావాహనం, 25న శేషవాహనం, 26న ఏకాంత సేవతో ఉత్సవాలు ముగుస్తాయి.

నేడు అధికారులతో సమీక్ష

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జూన్ 17: నర్రవాడ శ్రీవెంగమాంబ పేరంటాలమ్మ బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు జరుగుతున్న దృష్ట్యా మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు కార్యాలయ ఆవరణలో పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఉషశ్రీ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావలి ఆర్డీవో శీనానాయక్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందన్నారు. ఆయా శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు. బుధవారం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో అమ్మవారి హుండీల లెక్కింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

ఏవీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వాసిపల్లి శంకర్‌రెడ్డి



దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జూన్ 17: మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన వాసిపల్లి శంకర్‌రెడ్డి ఆంధ్ర విద్యార్థి సంఘం(ఏవీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఇటీవల తాడేపల్లి గూడెంలో జరిగిన ఆంధ్ర విద్యార్థి రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన్ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. శంకర్‌రెడ్డి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో క్రియాశీలకంగా పని చేశారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఏవీఎస్ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు శంకర్‌రెడ్డికి అభినందనలు తెలిపి సన్మానించారు.

టీడీపీలోనే బీసీలకు ప్రాధాన్యం

వరికుంటపాడు, జూన్ 17: తెలుగుదేశం తొలినుంచి బీసీ వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి అరవ రవీంద్రయాదవ్ అన్నారు. ఈ విషయంపై సోమవారం ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో బీసీ వర్గాలకు తగిన సీట్లు కేటాయించడంతో పాటు మంత్రివర్గంలోనూ యాదవ సామాజిక వర్గానికి చెందిన ముగ్గురికి అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అలాగే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా యాదవ సామాజిక వర్గానికే చెందిన పల్లా శ్రీనివాసరావు యాదవ్‌ను నూతనంగా నియమించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఆయన ఆధ్వర్యంలో పార్టీ మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

టెన్త్ విద్యార్థినికి రూ.20వేలు అందజేత



విద్యార్థినికి నగదును అందిస్తున్న విశ్వేశ్వరచౌదరి, సర్పంచు పెంచలయ్య, ఉపాధ్యాయులు

కలువాయి, జూన్ 17: ఈ ఏడాది పదో తరగతిలో 572 మార్కులు సాధించి మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది చీపినాపి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్‌కే.తాసిఫా. ఈ విద్యార్థికి సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన మదమంచి విశ్వేశ్వర చౌదరి రూ.20వేలు నగదు అందజేశారు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచు జీ.పెంచలయ్య, హెచ్. జనార్థన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలినడకన పెంచలకోనకు..

కలువాయి, జూన్ 17 : వెంకటగిరి ఎమ్మెల్యేగా కురుగొండ్ల రామకృష్ణ విజయం సాధించడంతో కలువాయికి చెందిన కోట పెంచలయ్య కలువాయి నుంచి పెంచలకోనకు కాలి నడకన వెళ్లి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తలనీలాలు సమర్పించాడు. ఈ సందర్భంగా పెంచలయ్యకు పలువురు టీడీపీ నాయకులు పండ్లు అందజేశారు.

పునాదుల దశదాటని సచివాలయాలు

- అద్దె భవనాల్లోనే కొనసాగుతున్న వైనం
- బాడుగ చెల్లించలేదని వాశిలి సచివాలయానికి తాళం



అద్దె భవనంలో కొనసాగుతున్న సచివాలయం

ఆత్మకూరు, జూన్ 17: వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రతిగ్రామంలో గ్రామ సచివాలయం, విలేజి హెల్త్ క్లీనిక్, వైఎస్సార్ డిజిటల్ లైబ్రెరీ, వైఎస్‌ఆర్ రైతుభరోసా, అంగన్‌వాడీ కేంద్రాలతో ఊర్లు మారాయంటూ పాలకులు ఊదరగొట్టారు. కొన్ని గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. చాలా సచివాలయ కేంద్రాలు పునాదులకే పరిమితమయ్యాయి. దాంతో కొన్ని అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. వాశిలి గ్రామంలో సకాలంలో అద్దె చెల్లించకపోవ డంతో భవన యజమాని సచివాలయానికి తాళం వేశాడు. దాంతో పది రోజులకు పైగా వాశిలి సచివాలయం మూత పడింది.

● వాశిలి గ్రామంలో..

గ్రామంలో 700 కుటుంబాల్లో 2500 మందికి పైబడి జనాభా ఉంది. గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరైనా వాటి నిర్మాణ పనులు పునాదులు దాట లేదు. సచివాలయ కేంద్రం అద్దె భవనంలో కొనసాగుతోంది. నెలకు రూ.3వేలు పంచాయతీ నిధుల నుంచి చెల్లించాల్సి పరిస్థితి నెలకుని ఉంది. అయితే భవన యజమానికి సకాలంలో అద్దె చెల్లించక రూ.85 వేల వరకు బకాయి పేరుకుపోయింది. వైసీపీ ప్రభుత్వం ఓటమి చెందడంతో బకాయి చెల్లించాలని యజమాని కోరారు. అధికారులు స్పందించకపోవడంతో తప్పని పరిస్థితుల్లో అతను సచివాలయానికి తాళం వేశాడు. సచివాలయంలో ఉన్న సామగ్రిని ఆ గ్రామంలోని ప్రభుత్వ భవనంలోకి తరలించేందుకు అధికారులు సన్నద్ధం అయ్యారు. కాని అద్దె చెల్లించేంత వరకు తాళాలు ఇచ్చేందుకు భవయ యజమాని అంగీకరించలేదు. దాంతో పది రోజులకుపైగా సచివాలం మూతపడడంతో కార్యకలాపాలు నిలిచిపోయాయి.

● అభివృద్ధికి ఆమడ దూరం

వాశిలిలో రైతు భరోసా కేంద్రానికి రూ.21.80 లక్షలు మంజూరైనా వాటి నిర్మాణ పనులు సైతం పునాదులు దాట లేదు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నాడు- నేడు కింద అదనపు గదుల నిర్మాణానికి రూ.88.99 లక్షలు మంజూరైనా పనులు ముందుకు సాగడం లేదు. పాఠశాలకు కనీసం రంగులు వేసిన దాఖలాలు కూడా లేవు. బస్టాండ్ సెంటర్ నుంచి గ్రామంలోకి వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు కళ తప్పి విహీనంగా ఉన్నాయి. ప్రహరీ లేక ముళ్ల కంచె ఏర్పాటు చేసుకుని కాలం వెళ్లదీస్తున్నారు.

అద్దె చెలించమని సర్పంచ్‌కు చెప్పాం

- బాలాజీ నాయక్, ఎంపీడీవో, ఆత్మకూరు

అద్దె బకాయి విషయమై సచివాలయ యజమానితో మాట్లాడాం. గ్రామ సర్పంచును అద్దె బకాయి వెంటనే చెల్లించాలని మంగళవారం ఎంపీడీవో కార్యాలయనికి పిలిపించి సమస్యలను పరిష్కరిస్తాం. గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యే దిశగా ప్రత్యేక దృష్టి సారిస్తాం.

మురుగు కాలువలపై అక్రమ కట్టడాలు

- పట్టించుకోని అధికారులు



కాలువలపై అక్రమ కట్టడాలు

వింజమూరు, జూన్ 17: పట్టణంలోని పాతూరు ప్రధాన మురుగుకాలువలపై అక్రమ కట్టడాలు నిర్మించినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యతో వర్షాకాలంలో వర్షపు నీరు పోయే దారి లేక రోడ్డుపైనే నిలిచిపోతుందని మండిపడుతున్నారు. పూడిక తీసే వీలు లేక మురుగు పేరుకుపోతుందని చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి కుంటలను తలపిస్తున్నాయని, వర్షపు నీరు పోయే దారిలేక అలాగే వర్షపు నీరులోనే నడకసాగించాల్సి వస్తుందంటున్నారు. ఈ సమస్యపై స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా వారు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పూర్తికాని అదనపు గదుల నిర్మాణం

వింజమూరు, జూన్ 17: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని అదనపు గదుల నిర్మాణా లు పూర్తికాలేదు. ఈ సమస్యతో విద్యార్థులకు తరగతి గదుల కొరత ఏర్పడింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి పనులు పూర్తికావాల్సి ఉన్నా ఇప్పటికీ నాడు- నేడు కింద నిధులు మంజూరు కాకపోవడంతో ఈ సమస్య నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాల కులు, ఉన్నతాధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి పను లు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

భయంభయంగా విధుల నిర్వహణ

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జూన్ 17: నర్రవాడ పంచాయతీ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. ఈ సమస్యతో సచివాలయ సిబ్బంది ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న సచివాలయ భవన నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ప్రారంభం నుంచి సచివాలయాన్ని పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. అయితే పంచాయతీ కార్యాలయం శ్లాబు మొత్తం దెబ్బతిని ఇనుపసువ్వలు బయట పడడంతో ఎప్పుడు కూలి ఏ ప్రాణ నష్టం జరుగుతుందో అని ఉద్యోగులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



పెచ్చులూడిన పంచాయతీ కార్యాలయం

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

భక్తిశ్రద్ధలతో బక్రీద్



కావలి: ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డిని కలిసిన ముస్లింలు



కందుకూరు: ముస్లింలతో కలిసి బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కావలి టౌన్ : వెంగళరావునగర్ ఈద్గాలో ముస్లింల ప్రార్థనలు

కావలి, జూన్ 17: త్యాగానికి ప్రతీక బక్రీద్ అని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని సోమవారం కావలిలోని పలువురు ముస్లీంలు ఎమ్మెల్యే ఇంటికి వెళ్లగా వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రవక్తల దైవభక్తి, త్యాగనిరతికి బక్రీద్ పండుగ నిదర్శనం అన్నారు. నియోజకవర్గంలోని ముస్లీంలందరికీ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

కిటకిటలాడిన మసీదులు

కావలి టౌన్ : బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముస్లీంలు వెంగళరావు నగర్, వైకుంఠపురం, ఇందిరమ్మ కాలనీ ఈద్గాలు, రైల్వే రోడ్డు లోని జామియా మసీద్, కచ్చేరి మిట్ట, కసాయివీధి, ఇస్లాం పేట, జెండా వీధి, తుఫాన్‌నగర్, ఇందిరానగర్, ముసునూరులోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కావలి రూరల్: కావలి మండలంలోని గ్రామాల్లో సోమవారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సిరిపురం, ఆర్సీపాలెం, సర్వాయపాలెం, గౌరవరం తదితర గ్రామాల్లోని మసీదులు, ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు.

కందుకూరు: బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పట్టణానికి చెందిన ముయిద్ నివాసానికి విందుకు వెళ్లి ముస్లిం సోదరుల సమక్షంలో బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు. ఆయన వెంట పట్టణ టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: నియోజకవర్గంలోని గ్రామాల్లో బక్రీద్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆత్మకూరులోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నమాజు చేయగా, మతగురువులు బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు. ముందుగా చిన్నపీర్లచావిడి వద్ద నుంచి వారు ప్రదర్శనగా ఈద్గా మైదానానికి చేరుకున్నారు. మహిమలూరు, బట్టేపాడు, కరటంపాడు, నాగులపాడు గ్రామాల్లోనూ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుర్బాని కార్యక్రమాన్ని నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉదయగిరి రూరల్: పట్టణంలోని ఈద్గా మైదానం, గండిపాళెం, వెంగళరావునగర్, దాసరిపల్లి, బిజ్జంపల్లి, అయ్యవారిపల్లి, పుల్లాయపల్లి ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈద్గాల వద్ద మతపెద్దలు ఖురాన్ సందేశం ఇచ్చారు. బంధుమిత్రులను విందుకు ఆహ్వానించి సహపంక్తి భోజనాలు చేశారు. పేదలకు దానధర్మాలు చేయడంతో పాటు ఖుర్బానీ అందజేశారు. ఉదయగిరి ఈద్గా మైదానం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ వేల్పుల గిరిబాబు తన సిబ్బందితో చర్యలు చేపట్టారు.

అల్లూరు: బక్రీద్ పండుగను అల్లూరుతోపాటు నార్తుమోపూరు, ఇస్కపల్లి, మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లీంలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

జలదంకి : మండలంలో బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. జలదంకి, జమ్మలపాలెం, చినక్రాక, గట్టుపల్లి, చోడవరం, బి.కె అగ్రహారం, క్రిష్ణాపాడు, సోమవరప్పాడు గ్రామాలలోని మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కలిగిరి : మండలంలోని కలిగిరి, వెలగపాడు, పెద్దపాడు, క్రాకుటూరు, అనంతపురం గ్రామాల్లో మసీదుల్లో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలువురు హిందూ సోదరులకు ముస్లీంలు విందు భోజనాలను ఏర్పాటు చేశారు. ముస్లీం సోదరులకు హిందువులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

బిట్రగుంట: బోగోలు మండలంలో ముస్లీంలు మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులు బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. చెంచులక్ష్మీపురం, ఇబ్రహీం పేట, నాగులవరం తదితర గ్రామ ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు.

లింగసముద్రం: బక్రీద్ పండుగను మండలంలోని ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం లింగసముద్రం పంచాయతీలోని జంగం రెడ్డిపాలెం వద్ద గల ఈద్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. అలాగే మండలం లోని ఆర్‌ఆర్‌పాలెం, పెదపవని, చిన పవని, మొగిలిచెర్ల గ్రామాలలోని ముస్లింలు పండుగను జరుపుకున్నారు.

సంగం: సంగం, తలుపూరుపాడు ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. సిద్దీపురం, దువ్వూరు, జండాదిబ్బ, మర్రిపాడు, కోలగట్ల, తరుణవాయి గ్రామాల్లోని మసీద్‌లలో ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు వస్త్ర, అన్న, నగదు రూపేనా దానధర్మాలు చేశారు.

అనంతసాగరం: సోమశిల, ఉప్పలపాడు, అనంతసాగరం, ముస్తాపురం, పాతాళపల్లి, పాతదేవరాయపల్లి, ఆమనిచిరివెళ్ల, కచ్చేరిదేవరాయపల్లి, గౌరవరం గ్రామాల్లో నమాజు చేసి ప్రాముఖ్యతను ఇమాంలు తెలిపారు.

సీతారామపురం: మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఈద్గాలు, మసీదుల్లో ముస్లిం మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ భక్తి, విశ్వాసం, త్యాగానికి ప్రతీక అని కొనియాడారు. సమాజంలో సాటివాళ్ల పై ప్రేమాభిమానాలు పంచేందుకు ప్రేరణ ఇవ్వాలని సూచించారు.

దుత్తలూరు: మండలకేంద్రంతో పాటు నర్రవాడ, నందిపాడు, లక్ష్మీపురం, తురకపల్లి, ఏరుకొల్లు గ్రామాల్లో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దానధర్మాలు చేయడంతో పాటు ఖుర్బానీ అందజేశారు.

వరికుంటపాడు: తూర్పుబోయమడగల, జడదేవి, వరికుంటపాడు, హుస్సేన్‌నగర్, రామాపురం, తిమ్మారెడ్డిపల్లి, వేంపాడు, విరువూరు, కొత్తపల్లి, బ్రాహ్మణపల్లి, తోలచెరువుపల్లి గ్రామాల్లో ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహిళలు సైతం నివాసాల్లోనే నమాజులు చేశారు. స్థోమతను బట్టి కొంతమంది ఖుర్బానీలు ఇచ్చి భక్తిభావాన్ని చాటుకున్నారు.

ఏఎస్ పేట: మండలకేంద్రంతో పాటు అనుమసముద్రం, రాజవోలు, హసనపురం, గుంపార్లపాడు గ్రామాల్లో ముస్లిలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏఎస్ పేటలోని దర్గా, మసీదును ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు.

వింజమూరు: పట్టణంలోని ముస్లింలు ప్రార్థనా మందిరాల్లో దువాలు జరిపి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బంధుమిత్రులకు వారి ఇంటి దగ్గర విందును ఏర్పాటు చేశారు.



ఏఎస్‌పేట మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



సీతారామపురం: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఘనంగా చెన్నకేశవుడి కల్యాణం



కల్యాణ వేదికపై శ్రీదేవీ, భూదేవి సమేత చెన్నకేశవుడు

బిట్రగుంట, జూన్ 17: బోగోలు మండలం కుమ్మర వీధిలోని చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం సోమవారం రాత్రి వైభవంగా జరిగింది. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవగ్రహ దర్శన, విష్ణు హోమం, శాంతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి ఆనం, సోమిరెడ్డిలను కలిసిన కలిగిరి నేతలు



మంత్రి ఆనంను సత్కరిస్తున్న కలిగిరి నేతలు

కలిగిరి, జూన్ 17 : దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలను కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పలువురు నేతలు వారి స్వగృహాల్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలం అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ కన్వీనర్ చీమల తాతయ్య, టీడీపీ రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి బివి రామారావు, చింతంరెడ్డి సుబ్బారెడ్డి, కొప్పోలు కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పట్ల అవగాహన

బిట్రగుంట, జూన్ 17: మానవ హక్కుల పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఏపీ చీఫ్ గంగన్న అన్నారు. బోగోలు మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలోని నెల్లూరు జిల్లా చీఫ్ దాసరి సునీల్ ఆధ్వర్యంలో కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మానవ హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన హ్యూమన్ రైట్స్ సభ్యులు దాసరి శివసాగర్ కుమార్, షకీలా, మల్లికార్జున, శ్రీనివాసులు, ఫణీరావు, తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో తాగునీటి ఎద్దడి

- ప్రజల అవస్థలు
- పట్టించుకోని అధికారులు



ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న కాలనీవాసులు

కొండాపురం, జూన్ 17: మండలంలోని భీమవరప్పాడు ఎస్సీ కాలనీలో రెండు నెలల నుండి తాగునీటి సమస్యతో అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. పంచాయతీలో ప్రధాన గ్రామంతోపాటు ఎస్సీకాలనీ, మిట్టపాలెం హేబిటేషన్లు ఉన్నాయి. ఇందులో మిట్టపాలెం గ్రామానికి గతం నుండి స్థానిక ఉప్పుటేరు నుండి ప్రత్యేకంగా పైపులైనువేసి నీటి సరఫరా జరుగుతుండేది. ఇటీవల జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రధాన గ్రామంతోపాటు మిట్టపాలెం, ఎస్సీకాలనీ పైపులైన్లు వేసి నీటి సరఫరా చేస్తున్నారు. కాగా, ఒకే బోరు ద్వారా అన్ని కాలనీలకు నీరు సరఫరా జరుగుతుండటంతో ఎత్తున ఉండే వీధులకు నీరు అందడంలేదని ఎస్సీ కాలనీవాసులు వాపోతున్నారు. నీటి సరఫరా జరుగుతున్న సమయంలో నూతనంగా ఇళ్లు నిర్మించుకుంటున్న వారు మోటార్లు పెట్టి నీటిని తోడుకోవడంతో తీవ్ర ఇబ్బంది కలుగుతోందన్నారు. దీనిపై మండలస్థాయి నుండి జిల్లా అధికారులకు ఫిర్యాదుచేసినా రెండు నెలలనుండి తమ సమస్య తీరలేదన్నారు. దీంతో తామే నిధులు చెల్లించి ట్యాంకరు ద్వారా నీటిని తరలించుకుంటున్నామన్నారు. జలజీవన్ మిషన్ అమలులోకి వచ్చినప్పటి నుండి తమకు ఈసమస్య ఎదురైందని, ఉన్నతాధికారులు స్పందించి తమ కాలనీలో నీటి సమస్య తీర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రోడ్ల నిర్వహణ గాలికి !

- రాకపోకలకు తప్పని తిప్పలు



పైపులైన్ల మరమ్మతుల కోసం తవ్వి వదిలేసిన రోడ్డు

కావలి, జూన్ 17: కావలి పట్టణంలో మున్సిపాల్టీ అధికారులు రోడ్ల నిర్వహణను పట్టించుకోకుండా గాలికొదిలేశారు. దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావలి పట్టణం ఉదయగిరి ఆర్వోబీ అప్రోచ్ రోడ్డులో 17 రోజుల కిందట మంచినీటి పైపులైన్ మరమ్మతుల కోసం సీసీ రోడ్డు పగులకొట్టి మరమ్మతులు చేశారు. అయితే ఆ రోడ్డులో ఉన్న గుంటను ఇప్పటికి పూడ్చకపోవడంతో ఇటీవల కురిసిన వర్షానికి ఆ గుంట నిండా నీరు చేరింది. దీనివలన ఆ మర్గాంలో రాకపోకలు పూర్తిగా స్తంభించటమే కాక నీరు చేరి ఉన్న ఆ గుంటతో ప్రమాదం పొంచిఉంది. అలాగే దానికి సమీపంలో చర్చి గేటు వద్ద రోడ్డుపై వర్షపునీరు నిల్వ ఉంది. అక్కడ కూడా రాకపోకలకు ఇబ్బంది కరమైన పరిస్థితి నెలకొంది. ఒక ప్రాంతంలో రెండు చోట్ల రాకపోకలకు ఇబ్బందికరంగా రోడ్డు ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతోన్నారు. అధికారులు స్పందించి వెంటనే ఆ మార్గంలో రాకపోకలకు అనువుగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.